విద్యార్థుల ఆత్మరక్షణకు

క్రీడలు అవసరం

- ఇండోర్ స్టేడియంలో తైక్వాండో పోటీలు
- ప్రారంభించిన కలెక్టర్ డాక్టర్ గౌరవ్ ఉప్పల్

16 లో




తైక్వాండో పోటీలను ప్రారంభిస్తున్న కలెక్టర్ గౌరవ్‌ఉప్పల్

epaper.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



16

నల్లగొండ

సోమవారం 28 ఆగస్టు 2017

భూమ్... మంతర్



డిండిలో భూ దందా

వివరాలు 6లో...

- సర్కారు మిగులు భూములు మింగేశారు
- అక్రమంగా మడిగెల నిర్మాణం, రియల్ వ్యాపారం
- ఇళ్లు లేకున్నా కూడా పాత నంబర్లతో మాయ
- వందలాది ఎకరాలు అన్యాక్రాంతం
- నిబంధనలకు విరుద్ధంగా రిజిస్ట్రేషన్లు
- ఐబీ, రెవెన్యూ శాఖల మధ్య సమన్వయ లోపం

దేవరకొండ నియోజకవర్గంలోని డిండి మండలంలో వందలాది ఎకరాల ప్రభుత్వ భూమి అన్యాక్రాంతమైంది. నీటి పారుదల శాఖ అధీనంలో ఉన్న భూములు అక్రమార్కుల చేతికి చిక్కాయి. దీనికి తోడు స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖలో నిబంధనలకు విరుద్ధంగా అక్రమ డాక్యుమెంట్లకు చట్టబద్ధత కల్పిస్తుండటంతో వారికి వరంగా మారింది. కోట్ల రూపాయల విలువ చేసే భూములను దళారులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు కబ్జా చేస్తున్నా నీటి పారుదల, రెవెన్యూ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ రెండు శాఖల్లో కొంతమంది అధికారులు, ఉద్యోగులకు ముడుపులు అందడం వల్లే పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి.

- ఆంధ్రజ్యోతి ప్రతినిధి - నల్లగొండ



మెప్మాలో రుణాల మాయ

2

మెప్మా ద్వారా పట్టణాల్లో పేదరిక నిర్మూలన కోసం చేపడుతున్న పథకాలు అస్తవ్యస్తంగా మారుతున్నాయి. అధికారుల నిర్లక్ష్యం, ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపంతో పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందడం లేదు. ఒక్కో కుటుంబంలో ఇద్దరు, ముగ్గురికి కూడా రుణాలు మంజూరు చేసిన దాఖలాలు ఉన్నాయి. ప్రధానంగా రాజకీయ నాయకులు, కౌన్సిలర్లకు మెప్మాలో పెద్దపీట వేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. కౌన్సిలర్లకు, వారి భార్యల పేరిట కూడా రుణాలు రెండుసార్లు పొందడం గమనార్హం.



యాదాద్రికి పోటెత్తిన భక్తులు

- కిక్కిరిసిన క్యూలైన్లు
- స్వామివారి దర్శనానికి మూడు గంటల సమయం

16



చరణ్, నాగరాజు (ఫైల్)

బాల్యమిత్రుల

బలవన్మరణం

- మిర్యాలగూడలో ఘటన

త్రిపురారం మండలం బాబుసాయిపేట గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు ఆత్మహత్య చేసుకున్నారు. మిర్యాలగూడ రైల్వేస్టేషన్ సమీపంలో వీరి మృతదేహాలను స్థానికులు గుర్తించారు.

3

విద్యార్థులను వేధిస్తోన్న..

దూర భారం!

- చదువుల పేరుతో కిలోమీటర్ల కొద్దీ ప్రయాణం
- కార్పొరేట్ విద్యకోసం తల్లిదండ్రుల తాపత్రయం
- పట్టణ పిల్లల ఆరోగ్యం
- ఎదుగుదలపై ప్రభావం



వివరాలు స్ప్రెడ్‌లో...

మెప్మాలో రుణాల పందేరం





మితిమీరిన రాజకీయ నేతల జోక్యం

అర్హులకు అందని రుణాలు

ఒక్కో కుటుంబంలో ఇద్దరు, ముగ్గురికి మంజూరు

పైరవీకారులకు, కౌన్సిలర్లకు అధికారుల పెద్దపీట

(నల్లగొండ/రామగిరి) నిరుపేద యువతి, యువకులకు రుణాలు మంజూరు చేసి స్వయం ఉపాధి పథకాల ద్వారా వారిని ఆర్థికాభివృద్ధి సాధించేందుకు కేటాయిస్తున్న రుణాల నిధులు దారి మళ్లుతున్నాయి. ప్రధానంగా మెప్మా ద్వారా పట్టణాల్లో పేదరిక నిర్మూలన కోసం చేపడుతున్న పథకాలు అస్తవ్యస్తంగా మారుతున్నాయి. అధికారుల నిర్లక్ష్యం, ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపంతో పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందడం లేదు. ఒక్కో కుటుంబంలో ఇద్దరు, ముగ్గురికి కూడా రుణాలు మంజూరు చేసిన దాఖలాలు ఉన్నాయి. ప్రధానంగా రాజకీయ నాయకులు, కౌన్సిలర్లకు మెప్మాలో పెద్దపీట వేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. కౌన్సిలర్లకు, వారి భార్యల పేరిట కూడా రుణాలు రెండుసార్లు పొందడం గమనార్హం. ఓ వ్యక్తి ఏకంగా ఇద్దరు భార్యల పేరిట వేర్వేరు రుణాలు తీసుకొని లబ్ధిపొందడం గమనార్హం. అయితే అమాయకులైన వారి నుంచి రుణాల రికవరీకి తీవ్ర ఒత్తిళ్లు చేస్తున్న అధికారులు రాజకీయ నాయకుల నుంచి మాత్రం రికవరీ చేయడానికి వెనుకంజ వేస్తున్నట్లు తెలుస్తోంది. 2015-16లో మంజూరైన రుణాలు పెద్దమొత్తంలో దుర్వినియోగమైనట్లు చర్చ సాగుతోంది. కొందరు ఉద్యోగుల చేతివాటం వల్ల ఈ అక్రమాల తంతు చోటుచేసుకున్నట్లు సంబంధిత శాఖలోనే గుసగుసలు వినిపిస్తున్నాయి.

రూ. కోట్ల సబ్సిడీ దుర్వినియోగం...

తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ కార్పొరేషన్ ద్వారా నిరుపేదలైన నిరుద్యోగ యువకులకు పెద్దమొత్తంలో సబ్సిడీ ఇచ్చి రుణాలు మంజూరు చేస్తోంది. కొన్ని యూనిట్లకు 50శాతం ఉండగా మరికొన్ని యూనిట్లకు 80శాతం రాయితీ ఉండటంతో వాటిపై అక్రమార్కుల కన్నుపడింది. ఉదాహరణకు రూ. 2లక్షల రుణం మంజూరైతే లక్ష రూపాయల వరకు సబ్సిడీ ఇస్తున్నారు. అదేవిధంగా లక్ష రూపాయల రుణానికి రూ.80వేలు, రూ.7లక్షల రుణానికి రూ.4.20లక్షలు, రూ.20లక్షల రుణాలకు రూ.14లక్షలు, రూ.25లక్షల రుణానికి రూ.15 లక్షల సబ్సిడీ ఇస్తుండటంతో అర్హులైన లబ్ధిదారుల కంటే అనర్హులే ఎక్కువగా ప్రయోజనం పొందడానికి మార్గాలు దొరికాయి. రెవెన్యూ కార్యాలయాల నుంచి సర్టిఫికెట్లు పొంది ఎలాంటి ఆస్తులు పాస్తులు లేని విధంగా రిపోర్టులు అందజేసి రుణాలు పొందారు. సంవత్సర ఆదాయం రూ.1.5 నుంచి 2 లక్షలలోపు చూపించి రుణాలు దక్కించుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. పట్టణ ప్రాంతాల్లోని వార్డుల్లో రుణాలను నిరుద్యోగులకు ఇప్పించాల్సిన కౌన్సిలర్లే ఏకంగా బినామీ పేర్లు, భార్య, పిల్లల పేరిట రుణాలు పొందటం గమనార్హం. పట్టణ ప్రాంతాల్లోని చిరునామాలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లోని ఇతర అడ్రస్‌లను వేర్వేరుగా చూపించి రుణాలను పొందినట్లు తెలుస్తోంది. ఇందులో ఏ ఒక్క పార్టీ అని కాకుండా అన్ని రాజకీయ పార్టీల నాయకులు, కౌన్సిలర్లు కూడా ఉన్నట్లు తెలుస్తోంది.

అనర్హులకు రుణాలిచ్చేందుకు రంగం..

ఇకపోతే 2016-17 సంవత్సరంలో అనర్హులకు రుణాలు ఇచ్చేందుకు మెప్మా అధికారులు ప్రొసిడింగ్స్ ఇచ్చారు. ఎస్సీ కార్పొరేషన్, మెప్మా అధికారులు సమన్వయంతో లబ్ధిదారులను ఎంపిక చేయాల్సి ఉంది. కొంతమంది దళారులు బ్యాంక్ కాన్సెంట్‌ను తెప్పించి రుణాలు అందేలా చేసినట్లు సమాచారం. కోట్ల రూపాయల సబ్సిడీ అనర్హులకు ఇచ్చినట్లు సమాచారం. ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కూడా రుణాల మంజూరులో లబ్ధిదారుల ఎంపిక విషయంలో గోల్‌మాల్ జరిగినట్లు తెలుస్తోంది. అసలు యూనిట్లు పెడుతున్నారో లేదో చూడకుండానే అనర్హులకు రుణాలు ఇచ్చేందుకు ఏర్పాట్లు జరిగిపోయాయి. 2015-16లో పెద్దఎత్తున అక్రమాలు చోటు చేసుకోగా 2016-17 సంబంధించి లబ్ధిదారుల జాబితా అంతా అస్తవ్యస్తంగా ఉన్నట్లు తెలుస్తోంది. టెంట్‌హౌజ్‌లతోపాటు వస్త్రదుకాణాలు, సెంట్రిగ్ వస్తువులు, కిరాణం, మెకానిక్ షాపులు, మెడికల్ ల్యాబ్‌లు, ఫొటో స్టూడియోలు, జనరల్స్ స్టోర్స్, టైలరింగ్, లేడీస్ ఎంపోరియం, బ్యూటీపార్లర్, ఇంటర్నెట్ సెంటర్లు, ఫుట్‌వేర్ షాపులకు ఇంకా ఇతర యూనిట్లకు రుణాలు మంజూరు చేసేందుకు నిర్ణయించారు. అయితే ప్రభుత్వం నిర్ణయం మేరకు నిరుపేదలైన నిరుద్యోగ యువతి, యువకులకు మాత్రమే రుణాలు ఇవ్వాలి. కాని కౌన్సిలర్లకు, రాజకీయ నాయకులకు, అనర్హులకు రుణాలివ్వడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ తతంగం గతేడాది చోటు చేసుకున్నా మరోసారి యథేచ్ఛగా అనర్హులను ఎంపిక చేయడంపై నిరుద్యోగ యువతి, యువకులు ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు. అధికారులు రూపొందించిన జాబితాను పరిశీలిస్తే అవినీతి అక్రమాలు వెలుగులోకి వస్తాయని వారు పేర్కొంటున్నారు. అనర్హులను తొలగించి అర్హులైన వారి జాబితాను రూపొందించాలని పలువురు నిరుద్యోగులు డిమాండ్ చేస్తున్నారు. 2015-16లో జరిగిన అక్రమాలను విచారణ చేయడంతో పాటు 2016-17 జాబితాలో లోపాలను పరిశీలించి అనర్హులను తొలగించి అర్హులకు రుణాలు ఇప్పించాలని పలువురు కోరుతున్నారు.

కృష్ణా జలాల కోసం

సీపీఎం పోరుబాట

● నేడు సాగర్‌లో ధర్నా ● హాజరుకానున్న తమ్మినేని

నల్లగొండ: నాగార్జునసాగర్ రిజర్వాయర్ డెడ్‌స్టోరేజీకి చేరుకున్నా ఎగువ ప్రాంతం నుంచి నీటి విడుదల లేక ఇటు సాగు, అటు తాగు నీటికి ఇబ్బందులు ఎదురవుతున్న నేపథ్యంలో సీపీఎం పోరుబాట పట్టింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్రంతో పాటు కృష్ణా ట్రిబ్యునల్ బోర్డుపై ఒత్తిడి తీసుకువచ్చి 20 టీఎంసీల నీటిని విడుదల చేయాలని కోరుతూ సోమవారం నాగార్జునసాగర్‌లో సీపీఎం ధర్నాకు సిద్ధమవుతుంది. ఈ మేరకు ఆయకట్టు రైతులందరినీ సమీకరించే పనిలో నిమగ్నమైంది. ఈ ధర్నాకు సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం హాజరు కానున్నారు. లక్షలాది హెక్టార్ల భూములు ఆయకట్టులో పడావు పడిపోవటంతో రైతులు ఆందోళనకు గురవుతున్న విషయం తెలిసిందే. మెట్ట ప్రాంతాల్లో రైతులు బోర్లు వేసిన మాదిరిగానే సాగర్ ఎడమకాల్వ పరిధిలో పలు ప్రాంతాల్లో బోర్లు వేసుకుని వరి సాగు చేసుకునే పరిస్థితి. కొద్దిరోజుల క్రితం భారీ నీటి పారుదలశాఖ మంత్రి హరీష్‌రావు కర్ణాటక ప్రభుత్వానికి 15 టీఎంసీల నీటిని విడుదల చేయాలని విజ్ఞప్తి చేసిన విషయం తెలిసిందే. ఇప్పటి వరకు ఆ రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన రాలేదు. అదే విధంగా ఇప్పటి వరకు కృష్ణా ట్రిబ్యునల్ బోర్డు కూడా నీటి విడుదలపై స్పందించలేదు. ఇక సాగు నీటి సంగతి అటుంచితే సాగర్‌కు నీటి విడుదల లేకపోవటం వల్ల హైదరాబాద్ జంటనగరాలకు, నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాల్లోని వందలాది గ్రామాలకు తాగునీటి అవసరాలు తీర్చే విషయంపై ఆందోళన కలిగిస్తుంది.

ఉదయసముద్రం రిజర్వాయర్‌లో 15 రోజులకు సరిపడా మాత్రమే నీటి నిల్వలు ఉన్నాయి. ఇక మైల సముద్రం, జి.యడవెల్లి, అయిటిపాముల చెరువుల్లో నీళ్లు లేక కనగల్, చండూరు, అనుముల మండలాలతో పాటు నకిరేకల్ నియోజకవర్గంలోని కేతేపల్లి, నకిరేకల్, కట్టంగూర్ మండలాల్లోని పలు గ్రామాలకు కృష్ణాజలాలు అందటం లేదు. ఈ పరిస్థితుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు కృష్ణా ట్రిబ్యునల్ బోర్డుపై ఒత్తిడి తీసుకువచ్చి 20 టీఎంసీల నీటిని సాధించేందుకు సీపీఎం ఆందోళనకు సన్నద్ధమైంది. ఈ ధర్నాకు ఆయకట్టు రైతులతో పాటు సీపీఎం నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని ఆ పార్టీ నాయకులు పిలుపునిచ్చారు.

కనిష్ఠస్థాయి దిగువకు సాగర్ నీటిమట్టం

● ఆందోళనలో

ఆయకట్టు రైతులు



సాగర్ జలాశయం

నాగార్జునసాగర్: నాగార్జునసాగర్ ప్రాజెక్టు నీటి మట్టం కనిష్ఠస్థాయికి చేరింది. రెండు తెలుగు రాష్ట్రాల అన్నపూర్ణగా విరాజిల్లుతున్న ప్రాజెక్టు పరిధిలో పరిస్థితి గతమెంతో ఘనకీర్తి.... అన్న చందంగా తయారైంది. మూడేళ్లుగా ప్రాజెక్టులోకి సరిపడా నీరు రాక రెండు రాష్ట్రాల్లోని ఐదు జిల్లాల్లో 22లక్షల ఎకరాల సాగునీటికి, లక్షలాది మంది తాగునీటికి కటకటలాడుతున్నారు. రెండు రాష్ట్రాల్లో ఏర్పడిన తీవ్ర వర్షాభావ పరిస్థితులే దీనికి కారణం అని నిపుణులు పేర్కొంటున్నారు. సాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు (312 టీఎంసీలు)కాగా ప్రస్తుతం 500.10 అడుగులుగా ఉంది. ఇది 115.4683 టీఎంసీలకు సమానం. జంటనగరాల తాగునీటి అవసరాలకు ఎస్ఎల్‌బీసీ ద్వారా 675 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ఆవిరి రూపంలో 147 క్యూసెక్కుల నీటిని లాసెస్ కింద తీసివేయగా ప్రాజెక్టు నుంచి 746 క్యూసెక్కుల నీరు అవుట్ ఫ్లోగా విడుదల చేస్తున్నారు. అంతే మొత్తంలో ఎగువ నుంచి నీరు వచ్చిచేరుతోంది. శ్రీశైలం ప్రాజెక్టు నీటిమట్టం 783.30 అడుగులు ఉంది. ఇదిలా ఉండగా సాగర్ ప్రాజెక్టు నీటి మట్టం గతేడాది ఇదే రోజున 514.20 అడుగులుగా ఉంది. ఎగువనుంచి 3419 క్యూసెక్కుల నీరు వచ్చి చేరింది.

మరో అడుగు పెరిగిన మూసీ నీటిమట్టం

కేతేపల్లి: మూసీ నీటిమట్టం మరో అడుగు పెరిగింది. ఎగువ మూసీ పరివాహక ప్రాంతా ల్లో కురిసిన వర్షాలకు శనివారం అర్ధరాత్రి నుంచి ప్రాజెక్టులోకి ఇన్‌ఫ్లో పెరిగింది. శనివారం సా యంత్రం 540 క్యూసెక్కులుగా ఉన్న ఇన్‌ఫ్లో వెయ్యికి చేరింది. ఆదివారం ఉదయానికి మరింత పెరుగుతూ 3400 క్యూసెక్కులకు చేరింది. దీంతో శనివారం సాయంత్రం 639 అడుగులుగా ఉ న్న ప్రాజెక్టు నీటిమట్టం ఆదివారం సాయంత్రానికి 640 అడుగులుగా నమోదైంది.

● యాదాద్రి సమాచారం



ఉదయం : 4.00 గంటలకు సుప్రభాతం, 4.30: బిందెతీర్థం, ఆరాధన, 5.00 బాలభోగం, 5.30: సర్వ దర్శనాలు ప్రారంభం, 7.30: నిజాభిషేకం, 8.15: సహస్ర నామార్చన, 8.45 సర్వ దర్శనాలు, సుదర్శన నారసింహ యాగం 10.30 నిత్య కల్యాణోత్సవం, **మధ్యాహ్నం :** 12.00 స్వామివారి మహా నివేదన, 1:00 దర్శనాలు తిరిగి ప్రారంభం, **సాయంత్రం :** 4.00 ప్రత్యేక దర్శనాలు, 5:00 ఉభయ దర్శనాలు, 6.00 : అలంకార తిరువీధి సేవ, **రాత్రి :** 7.00 మూలవరులకు ఆరాధన, 7.30: సహస్రనామార్చన, 8.15: దర్శనాలు తిరిగి ప్రారంభం, 9.00: నివేదన, 9.30: శయనోత్సవ దర్శనం, 9.45: ద్వార బంధనం.


● సాగర్ సమాచారం



నాగార్జునసాగర్ :
నిల్వ సామర్థ్యం : 590.00 (అడుగులు)
ప్రస్తుతం : 500.10 (అడుగులు)
(115.4683 టీఎంసీలు)


నీటి విడుదల
ఎడమ కాల్వ : నిల్
కుడి కాల్వ : నిల్
జలవిద్యుత్ కేంద్రం : నిల్
ఎస్ఎల్‌బీసీ : 675 క్యూసెక్కులు
అవుట్ ఫ్లో : 746 క్యూసెక్కులు
ఇన్‌ఫ్లో : 746 క్యూసెక్కులు
శ్రీశైలం నీటిమట్టం : 783.30 అడుగులు

● మూసీ సమాచారం




నిల్వ సామర్థ్యం : 645 అడుగులు
ప్రస్తుతం : 640 అడుగులు
ఇన్‌ఫ్లో : 3400 క్యూసెక్కులు
అవుట్‌ఫ్లో : 300 క్యూసెక్కులు

● పులిచింతల సమాచారం



పూర్తిస్థాయి నీటి నిల్వ: 45 టీఎంసీలు
ప్రస్తుత నీటి నిల్వ : 3.71 టీఎంసీలు
ఇన్‌ఫ్లో : నిల్
అవుట్ ఫ్లో : నిల్

● శాలిగౌరారం ప్రాజెక్టు



శాలిగౌరారం ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటి మట్టం 21 అడుగులు కాగా, 20 అడుగులుగా నమోదైంది.

బాల్యమిత్రుల బలవన్మరణం

● మిర్యాలగూడ టీక్యా తండా వద్ద రైలు పట్టాలపై మృతదేహాల గుర్తింపు ● మిస్టరీగా యువకుల ఆత్మహత్య ● కాల్‌డేటా ఆధారంగానైనా క్లూ దొరికేనా? ● అనుమానాస్పద మృతిగా కేసు నమోదు





ఇంటిముందు ఉంచిన మృతదేహం, ఇన్‌సెట్లో నాగరాజు,చరణ్ మృతదేహాలు

త్రిపురారం/మిర్యాలగూడ అర్బన్: ఇద్దరూ బాల్య స్నేహితులు. ఒకరిని వదిలి మరొకరు ఉండలేరు.. ఏమి జరిగిందో తెలియదు.. ఏ కష్టమెచ్చిందో తెలియదు. ఇద్దరూ కలిసి బలవర్మణం పొందారు. త్రిపురారం మండలం బాబుసాయిపేట గ్రామానికి చెందిన అంజయ్య, అరుణ దంపతుల కుమారుడు బురుగు నాగరాజు(20) అదే గ్రామానికి బచ్చు చరణ్(19)లు మిర్యాలగూడలోని టీక్యాతండా వద్ద రైలు పట్టాలపై శనివారం రాత్రి ఆత్మహత్య చేసుకున్నారు. చరణ్ తండ్రి లేక పోవడంతో తల్లి రేణుకతో కలిసి ఉంటున్నాడు. మధ్యతరగతి వర్గానికి చెందిన ఇరువురు కుటుంబ ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో స్వయం ఉపాధి రంగాలను ఎంచుకున్నారు.

డిగ్రీ పూర్తిచేసిన నాగరాజు త్రిపురారంలో సెల్‌పాయింట్ నడుపుతుండగా, ఏడో తరగతితో చదువు ఆపేసిన చరణ్ మిర్యాలగూడలో బైక్‌మెకానిక్‌గా పని చేస్తున్నాడు. గ్రామంలో గణేష్ ఉత్సవాల్లో ఇద్దరూ పాల్గొన్నారు.

మిర్యాలగూడకు వెళ్లి..

శనివారం నాగరాజు బైక్‌పై మిర్యాలగూడకు వచ్చి తమ స్నేహితులను కలుసుకున్నారు. అదేరోజు సాయంత్రం ఇంటికి వెళ్తున్నామని చెప్పి బైక్‌పై పట్టణం నుంచి బయలుదేరారు. తర్వాత ఏంజరిగిందో.. వారికి ఏ కష్టమెచ్చిందో తెలియదుగాని రైల్వేస్టేషన్ వరకు బైక్‌పై వచ్చారు. రైలు పట్టాలపై పడుకొని బలవన్మరణం చెందారు. గుర్తుతెలియని రైలు ఢీ కొట్టడంతో మృత్యువాతపడ్డారు. చరణ్ మెడపై నుంచి రైలు వెళ్లడంతో తల,మొండెం వేరుకాగా, నాగరాజు తీవ్రంగా గాయపడి మృతి చెందారు. రైలుపట్టాలను పరిశీలిస్తున్న గ్యాంగ్‌మెన్లు ఆదివారం తెల్లవారు జామున ఇరువురి మృతదేహాలను గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న నల్లగొండ రైల్వేపోలీసులు ఘటనా స్థలానికి వచ్చి శవపంచనామా నిర్వహించారు. అనంతరం అనుమానస్పద మృతిగా కేసునమోదు చేసుకొని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం మిర్యాలగూడ ఏరియా ఆస్పత్రికి తరలించారు. ఆదివారం తెల్లవారు జామున గుర్తుతెలియని రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నట్లుగా రైల్వే ఎస్ఐటి. అచ్యుతం తెలిపారు. కాగా యువకుల ఆత్మహత్యసంఘటన తెలుసుకున్న పట్టణ ప్రజలు, మృతుల వద్దకు రైల్వేస్టేషన్ వద్దకు భారీగా తరలివచ్చారు. బాధిత కుటుంబసభ్యులు రోదించిన తీరు పలువురిని కంటతడి పెట్టించింది.

మిస్సింగ్ కేసుగా దర్యాప్తు...

ఇద్దరూ కలిసి మిర్యాలగూడ పట్టణానికి వెళ్లి తిరిగి రాక పోవడంతో ఇరువురు బంధువులు రాత్రి పూట గాలించినా ఆచూకీ తెలియలేదు. ఇద్దరి ఫోన్లు పనిచేయక పోవడంతో కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. ఆదివారం తెల్లవారు జామున రైల్వే . పట్టాల వద్ద యువకుల మృతదేహాల ప్రాంతాల్లో లభించిన విజిటింగ్ కార్డులు, సెల్‌ఫోన్ల ఆ ధారంగా ఇద్దరూ తిపురారం మండలం బాబుసాయిపేట గ్రామానికి చెందిన యువకులుగా గుర్తించిన రైల్వేపోలీసులు బాధిత కుటుంబసభ్యులకు సమాచారం అందించారు. .పోలీసుల నుంచి సమాచారం అందుకున్నా మృతుల కుటుంబ సభ్యులు తల్లిడిల్లిపోయారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాలను గ్రామంలోని తీసుకురావడంతో విషాధచాయలు అలముకున్నాయి. ఒక్కరోజు ముందు వరకు కళ్లముందు తిరుగాడిన ఇద్దరు యువకులూ ఆనవాళ్లు లేకుండా ఛిద్రం కావడంతో కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు కన్నీటి పర్యంతం అయ్యారు.

యువకుల అంతిమ యాత్రతో గ్రామం కిక్కిరిసి పోయింది. బాధతప్త హృదయాలతో స్నేహితులు ఆ యువకుల మృతదేహాలకు నివాళులర్పించారు. ఇద్దరి మృతికి బలమైన కారణం ఉండవచ్చని స్థానికులు అనుమానం వ్యక్తం చేశారు. ఈ ఆత్మహత్యల మిస్టరీని ఛేదించేందుకు పోలీసులు వివిధ కోణాల్లో దర్యాప్తు ప్రారంభించారు. యువకుల సెల్‌ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకుకి కాల్‌డాటా ఆధారంగా కేసు దర్యాప్తు చేస్తున్నారు. దర్యాప్తు పూర్తయితే ఆత్మహత్యల మిస్టరీ వీడే అవకాశం ఉంది.

ఇద్దరు వైద్యాధికారులు, సూపర్‌వైజర్ సస్పెన్షన్

మఠ్రిగూడ: కలెక్టర్ ఆదేశాల మేరకు మఠ్రిగూడ ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారి డాక్టర్ రఘునాథ్‌ను సస్పెండ్ చేస్తూ జిల్లా వైద్యాధికారి భాను ప్రసాద్ ఆదివారం ఉత్తర్వులు జారీచేశారు. వైద్యాధికారి విధులకు రాకుండా రిజిస్టార్‌లో సంతకాలు చేయడం, ఆసుపత్రికి అభివృద్ధి కోసం మంజూరైన నిధులను దుర్వినియోగం విషయాల్లో జిల్లా ప్రత్యేక అధికారి, మండల ప్రత్యేక అధికారి విచారణ చేసి కలెక్టర్‌కు నివేదిక ఇచ్చినందున ఆరు నెలలపాటు సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

చిట్యాల: చిట్యాల ప్రాథమిక ఆసుపత్రి వైద్యాధికారి ఎం.విజయ్ కుమార్, సూపర్‌వైజర్ పద్మలను సస్పెండ్ చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. విధుల పట్ల సూపర్‌వైజర్ పద్మ అలసత్వం ప్రదర్శిస్తుందని వైద్యాధికారి ఆమెను సరెండర్ చేయించారు. సూపర్‌వైజర్ పద్మ కూడా వైద్యాధికారిపై వ్యక్తిగత ఆరోపణలు చేస్తూ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో విచారణ జరిపి కలెక్టర్ ఇద్దరిని సస్పెండ్ చేశారు.

ఎల్లారెడ్డిగూడెంలో ఇంట్లో రూ.3.30 లక్షలు చోరీ

ఎల్లారెడ్డిగూడెం (నార్కట్‌పల్లి:) నార్కట్‌పల్లి-అద్దంకి రహదారిపై మండలంలోని ఎల్లారెడ్డిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని దాసరిగూడెం వెళ్లే దారిలో ఉన్న పోలగోని సైదులు ఇంట్లో శనివారం రాత్రి చోరీ జరిగింది. కిటికీ ద్వారా ఇంట్లోకి ప్రవేశించిన ఆగంతకుడు కప్‌బోర్డులో దాచిన నగదు రూ.3.30లక్షలను అపహరించాడు. పోలగోని సైదులు ఇటీవల తన ట్రాక్టర్‌ను ఎల్లారెడ్డిగూడెంనకు చెందిన పొడిచేడు బిక్షంకు అమ్మగా వచ్చిన రూ.3.30లక్షలను టిఫిన్ బాక్స్‌లో పెట్టి ఇంట్లోని కప్‌బోర్డులో దాచాడు. ఆదివారం తెల్లవారుజామున సైదులు కుమార్తె కాలకృత్యాలు తీర్చుకునేందుకు లేచి కప్‌బోర్డు తలుపులు తెరిచే ఉండటాన్ని చూసి తండ్రిని లేపి విషయం చెప్పింది. సైదులు నిద్రలేచి కిటికీలోనుంచి దొంగ లోపలికి ప్రవేశించి నగదును అపహరించినట్లుగా, పక్కను ఉన్న బంగారు ఆభరణాల జోలికి వెళ్లనట్లుగా గుర్తించాడు. చోరీ విషయాన్ని సైదులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో నార్కట్‌పల్లి ఎస్ఐ కే.గోవర్ధన్ తన సిబ్బందితో వెళ్లి నల్లగొండ నుంచి క్లూస్ టీంను రప్పించి ఆధారాలు సేకరించారు.

పోలీసుల అదుపులో అనుమానితుడు?...

కాగా చోరికి పాల్పడిన అనుమానితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. చోరీకి పాల్పడిన సమయంలో సైదులుకు చెందిన మొబైల్ ఫోన్‌ను కూడా ఆ ఆగంతకుడు దొంగిలించాడు. దీంతో పోలీసులు ఈ సెల్ నంబరుకు ఫోన్ చేశారు. ఓ యువకుడు ఆ సెల్‌ఫోన్ నుంచి మాట్లాడుతూ ఈ ఫోన్‌ను ఉన్న ఓ గుర్తుతెలియని యువకుడు స్పృహలేకుండా అన్నెపర్తి (సీతారాంపురం) వద్ద పడిఉన్నాడని తెలిపాడు. పోలసులు వెంటను అక్కడికి వెళ్లి ఆ అనుమానితుడిని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.

ఏడేళ్లుగా వృథాగా పవర్ జనరేటర్లు

నార్కట్‌పల్లి: రెవెన్యూ కార్యాలయాల్లో అప్పటి ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన పవర్ జనరేటర్‌లు నేటికీ వృథాగా పడిఉన్నాయి. నిర్వహణ భారమో.. లేక నిర్లక్షమో... కానీ ఏళ్ల తరబడి ఈ జనరేటర్లు మూలనపడిన్నా వాటిని వినియోగంలోకి తేవాలని ఎవరూ ప్రయత్నించడం లేదు..



నార్కట్‌పల్లి తహసీల్దార్ కార్యాలయం వెనుక ఉన్న పవర్ జనరేటర్

ఏపీ స్వాన్ కింద ఏర్పాటు..

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ హయాంలో సీఎంగా కిరణ్‌కుమార్‌రెడ్డి ఉన్న సమయంలో (ఆంధ్రప్రదేశ్ స్టేట్ వైడ్ ఏరియా నెట్ వర్క్) ఏపీ స్వాన్ అనే ఆన్‌లైన్ వ్యవస్థను 2010లో అందుబాటులోకి తీసుకువచ్చారు. ఐటీ, కమ్యూనికేషన్ రంగంలో అప్పటికే ఎంతో పేరున్న టీసీఎస్ (టాటా కన్సల్టెంట్ సర్వీస్) తో ఒప్పందం కుదుర్చుకున్న రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని 1088 (మండల రెవెన్యూ) తహసీల్దార్ కార్యాలయాల్లో ఈ వ్యవస్థను ఏర్పాటు చేసింది.

ఈ ఒప్పందం ప్రకారం వీడియో కాన్ఫరెన్స్ (వీసీ) మొదలు కంప్యూటర్‌ల ఆన్‌లైన్ లింకింగ్, నిర్వహణ విషయంలో నిరంతరాయంగా సేవలందించాల్సిన బాధ్యత టీసీఎస్ సంస్థదే. దీంతో టీసీఎస్ సంస్థ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ప్రతీ జిల్లాకు సుమారు 15 మంది చొప్పున నెట్ వర్క్ ఇంజనీర్లను నియమించుకుంది. 'పవర్' సమస్య తలెత్తకుండా ప్రతీ కార్యాలయంలో 5 కేవీఏ సామర్థ్యం గల పవర్ జనరేటర్‌లను కూడా సమకూర్చింది.

బ్యాటరీ (యూపీఎస్)ల ఏర్పాటు..

జనరేటర్‌లతో పాటు యూపీఎస్ (బ్యాటరీ)లను కూడా ఏర్పాటు చేయడంతో పవర్ జనరేటర్ల వినియోగించాల్సిన అవసరం లేకుండా పోయింది.ఇటీవలే నల్లగొండ జిల్లాలో హై కెపాసిటీ గల బ్యాటరీలను 58 మండలాల్లో అమర్చినట్టు సమాచారం. దీంతో జనరేటర్లను వాడాల్సిన అవసరం కూడా లేకుండా పోయింది. ఆన్‌లైన్ నెట్‌వర్క్ కు సంబంధించి సేవలందించేందుకు అప్పటి ఏపీ ప్రభుత్వంతో టీసీఎస్ చేసుకున్న ఒప్పందం 2014 నవంబర్ 25తో ముగిసింది. అనంతరం ఈ కాంట్రాక్ట్‌ను అక్షర ఎంటర్ ప్రైజెస్ అనే సంస్థ తీసుకున్నప్పటికినీ నిరంతరాయ సేవలపై కాకుండా కేవలం సాంకేతిక లోపాలు ఏర్పడితే సరిదిద్దే మెయింటెన్స్ మాత్రమే నిర్వహించే ఒప్పందం మాత్రమే చేసుకున్నట్లు సమాచారం. వీటిపై వెచ్చించిన సొమ్మును టీసీఎస్ సంస్థ ప్రభుత్వం నుంచి సొమ్ము చేసుకున్నట్లు సమాచారం. పలుగ్రామ పంచాయతీల్లో సరైన విద్యుత్ వ్యవస్థ లేదు. అలాగే ఆరోగ్య కేంద్రాల్లో కూడా కొన్ని చోట్ల జనరేటర్లు లేవు. లక్షల రూపాయల ప్రజాధనం వెచ్చించి ఏర్పాటు చేసిన జనరేటర్లను వృథాగా ఉంచడం సరైంది కాదనే అభిప్రాయాన్ని పలువురు వ్యక్తం చేస్తున్నారు.

తక్కువ వేతనంతో నెట్‌వర్క్ ఇంజనీర్ల అసంతృప్తి..

ఇదిలా ఉంటే శ్రమకు , అర్హతకు తగ్గ వేతనం లభించడం లేదంటూ స్వాన్‌లో పనిచేస్తున్న సిబ్బంది తీవ్ర అసంతృప్తికి గురవుతున్నారు. నాలుగేళ్లకు పైగా పని చేస్తున్నప్పటికీ రూ.8 వేలకు మించి వేతనం ఇవ్వడం లేదని సమాచారం. పైగా మండల కార్యాలయాల్లో ఉన్న నెట్‌వర్క్ కోసం నియమించుకుని ఇతర సంస్థల్లో పనికూడా చేయించుకుంటున్నారన్న ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఆంధ్రజ్యోతి

andhrajyothisnpur
@gmail.com

మండలంగా ప్రకటింపచేసే బాధ్యత ప్రజాప్రతినిధులదే

చండూరు: గట్టుప్పలను మండలంగా చేసే బాధ్యత స్థానిక ప్రజాప్రతినిధులదేనని విద్యా కమిటీ ఛైర్మన్ నల్లవెల్లి రమేష్ అన్నారు. ఆదివారం నిర్వహించిన 321 వ రోజు నిరసన దీక్షకు ఆయన సంఘీభావం తెలిపి మాట్లాడారు. మండల సాధన కమిటీ సభ్యుడు చెరుపల్లి జనార్ధన్ అనారోగ్యంతో మృతి చెందగా ఆయన మృతికి సమావేశంలో సంతాపం ప్రకటించారు. కార్యక్రమంలో మండల సాధన కమిటీ కన్వీనర్ ఇడెం కైలాసం, మోదుగు బాల్‌రెడ్డి, మల్లేశం, బీపీఎల్ గౌడ్, మల్లయ్య, రాములు, హన్మంతు, పరందాములు, అయోధ్య, యాదయ్య, శంకరయ్య, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



వైద్య పరీక్షలు చేస్తున్న దృశ్యం

మర్రిగూడ: ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి గంగిడి మనోహర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని సరంపేట గ్రామంలో హైదరాబాద్ లయన్స్‌క్లబ్ సహకారంతో, గ్రామ భారతి ఆధ్వర్యంలో బీజేపీ ప్రధానకార్యదర్శి జిల్లాకుల సైదులు, సంకబుడ్డి జానీ నిర్వహణలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫ్లోరైడ్ ప్రభావిత ప్రాంతాల్లో ఉచిత ఆరోగ్య వైద్య శిబిరాలను నిర్వహించడం ప్రజలకు వరంలాంటిదని అన్నారు. 300ల మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్యులు, గ్రామస్థులు, నాయకులు పాల్గొన్నారు.

సోషల్ మీడియాను ఉపయోగించుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న మనోహర్‌రెడ్డి

మర్రిగూడ: సోషల్ మీడియా వల్ల ప్రజలకు అన్ని సమాచారాలు అందుతున్నాయని దీనిని యువత ఉపయోగించుకోవాలని బీజేపీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి గంగిడి మనోహర్‌రెడ్డి అన్నారు. బీజేవైయం ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలోని గుమ్మకొండ కొండల్‌రెడ్డి ఫంక్షన్‌హాల్‌లో కేంద్ర బృందమైన ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఆధ్వర్యంలో సోషల్ మీడియాపై నియోజకవర్గ స్థాయిలో సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ బృందం వారు మాట్లాడుతూ సోషల్ మీడియా ద్వారా సమాజంలో జరు గుతున్న అన్ని విషయాలు తెలుసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో బీ జేపీ జిల్లా ప్రధానకార్యదర్శి యాస అమరేందర్‌రెడ్డి, మండలపార్టీ అధ్యక్షుడు పిట్టల శ్రీనివాస్, గ్యార గోపాల్, సుభాష్‌రెడ్డి, మునగాల వెంకట్‌రెడ్డి, నర్ర పరమేష్, నగేష్, యాదగిరి, సైదులు పాల్గొన్నారు.

గురునాథ్‌రెడ్డి ఆశయాలను సాధించాలి

మునుగోడు రూరల్: మాజీ ఎమ్మెల్యే, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు కొండవీటి గురునాథ్‌రెడ్డి ఆశయాలను సాధించాలని చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కొండ లక్ష్మారెడ్డి, స్వాతంత్ర్య సమరయోధుడు కొండవీటి జగన్మోహన్‌రెడ్డిలు అన్నారు. గురునాథ్‌రెడ్డి 3వ వర్ధంతిని పురస్కరించుకొని పలివెలల్లోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కొండవీటి రవీందర్‌రెడ్డి, సురేందర్ రెడ్డి, శేఖర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, సునీల్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, నారాయణరెడ్డి, రాంరెడ్డి, వెంకట్‌రెడ్డి, కొండవీటి స్వరాజ్యం, సుజాత, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న జగన్మోహ‌న్ రెడ్డి, కుటుంబ సభ్యులు

అస్తవ్యస్తంగా మిషన్ భగీరథ పనులు

- ప్రమాద భరితంగా గుంతలు
- భయాందోళనలో గ్రామస్థులు
- పట్టించుకోని అధికారులు

చండూరు: మండలంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మిషన్ భగీరథ పథకం పనులు అస్తవ్యస్తంగా తయారయ్యాయి. భగీరథ పనుల్లో భాగంగా తీసిన పైపులు వేసేందుకు గుంతలు తీశారు. గుంతలు తీసి మూడు నెలలు కావస్తున్నా ఇంత వరకు పనులు పూర్తి కాలేదు. గ్రామంలో ట్యాంకుల నిర్మాణం కోసం 12 ఫీట్ల లోతున ఏడున్నర, ఎనమిది ఫీట్ల పొడవు, వెడల్పుతో పెద్ద గుంతలను తీశారు. నేటికి పనులు మొదలు పెట్టక పోవడంతో చుట్టూ కంపచెట్లు పెరిగి ప్రమాద భరితంగా తయారయ్యాయి. చండూరు జడ్పీహెచ్ఎస్, ఆసుపత్రి ఆవరణలోను, ఇళ్ల మధ్య తీసిన గుంతలు ప్రమాద భరితంగా ఉన్నాయి. ప్రాథమిక పాఠశాలకు చెందిన విద్యార్థులు కేవలం 10 సంవత్సరాల లోపు వయస్సు ఉన్నారు. ఆ గుంతలలో విద్యార్థులు పడితే ఏప్రమాదం సంభవిస్తుందోనని భయదోళనకు గురవుతున్నారు. ఇటీవల గుంతల్లో మేకలు పడి గాయాలపాయ్యాయని గ్రామస్థులు తెలిపారు. గట్టుప్పలలో వాయిళ్ళపల్లి రోడ్డు ప్రక్కన తీసిన గుంత చుట్టూ చెట్లు పెరిగి గుంత కనబడకుండా పోతుంది. దీని వలన ఏప్రమాదం సంభవిస్తుందోనని పేర్కొంటున్నారు. అధికారులకు, ప్రజాప్రతి నిధులకు చెప్పినా పట్టించుకోవడం లేదని పేర్కొంటున్నారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణం గానే పనులు సాగడం లేదని ఆరోపిస్తున్నారు. అధికారులు స్పందించి పనులు పూర్తి అయ్యేలా చూడాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



హైస్కూల్‌లో ట్యాంకు కోసం తీసిన గుంతలో పెరిగిన పిచ్చి మొక్కలు

పనులను పూర్తి చేయాలి..



గట్టుప్పల గ్రామంలో మిషన్ భగీరథలో భాగంగా నాలుగు ట్యాంకులు మంజూరయ్యాయి. రెండింటికి గుంతలను తీశారు. గుంతల వల్ల ఏ ప్రమాదం సంభవిస్తుందోనని భయమేస్తుంది. అధికారులు స్పందించి పనులను చేపట్టాలి.

-నామని జగన్నాథం, గట్టుప్పల సర్పంచ్

కాంట్రాక్టర్ బాధ్యత వహించాలి..



ట్యాంకుల కోసం తీసిన గుంతల వలన ఎవరికి ఎటువంటి ప్రమాదం జరిగినా సంబంధిత కాంట్రాక్టర్లే బాధ్యత వహించాలి. మూడు నెలల క్రితం గుంతలను తీసి నేటికీ పూర్తి చేయలేదు. అధికారులు వెంటనే పనులను చేపట్టేలా చర్యలు తీసుకోవాలి

-నలపరాజు సతీష్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు

దళితుల సమస్యలను పరిష్కరించాలి: వెంకటేశ్వర్లు

చండూరు: దళితుల సమస్యలను పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు పెరిక వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం చండూరులో విలేకరులతో మాట్లాడుతూ దళితులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా ప్రభుత్వం అమలు పరచలేదన్నారు. ఎన్నికల ముందు టీఆర్ఎస్ అధికారంలోకి వస్తే దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తానని నమ్మ బలికి దళితుల ఓట్లను కాజేశాడని ఆయన ఆరోపించారు. దళితులకు ఇస్తానన్న మూడు ఎకరాల భూమిని ఇస్తానని నమ్మ బలికి మోసం చేశాడన్నారు. దళితులకు భూములు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 12న నియోజకవర్గ స్థాయి సమావేశాన్ని నిర్వహిస్తున్న ట్లు పేర్కొన్నారు. ఈ సమావేశానికి కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు కురుపాటి గణేష్, అధికార ప్రతినిధి చింతపల్లి బాలకృష్ణ, జిల్లా శివాజీ, పి. జీవన్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పెరిక వెంకటేశ్వర్లు

ప్రజా సమస్యలను పరిష్కరించాలి

చండూరు: ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బండా శ్రీశైలం అన్నారు. ఆదివారం గట్టుప్పలలో జరిగిన గ్రామశాఖ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎన్నికల ముందు ముఖ్యమంత్రి కేసీఆర్ మాయమాటలు చెప్పి ఓట్లేయించు కున్నాడని విమర్శించారు. ఎన్నికల హామీలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమావేశంలో పోరెడ్డి సత్తిరెడ్డి, డివిజన్ నాయకులు కర్నాటి మల్లేశం, మండల కార్యదర్శి బొట్ట. శివకుమార్, ఎండి. రబ్బానీ తదితరులు పాల్గొన్నారు. అనంతరం గ్రామ శాఖ నూతన కమిటీని ఎన్నుకున్నారు. కార్యదర్శులుగా కర్నాటి సుధాకర్, ఖమ్మం రాములు, సహాయ కార్యదర్శులుగా కె.నగేష్, పి.చెన్నయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

స్పష్టమైన హామీ ఇచ్చే వరకు దీక్షలు కొనసాగిస్తాం



నిరాహారదీక్ష చేస్తున్న బాధిత రైతులు

మర్రిగూడ: డిండి ఎత్తిపోతల పథకంలో భాగంగా చర్లగూడ రిజర్వాయర్‌లో ముంపుకు గురవుతున్న భూనిర్వాసితులకు ఇచ్చే నష్టపరిహారంపై స్పష్టమైన హామీ ఇచ్చేంతవరకు నిరాహార దీక్షలు చేపడుతామని బాధిత రైతులు తెలిపారు. ఆదివారం చర్లగూడ రిజర్వాయర్ వద్ద చేపట్టిన దీక్షలు నాల్గవ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించకుండానే బలవంతంగా పనులు చేపడుతున్నారని వాపోయారు. నష్టపరిహారం అందించిన తరువాతే పనులు నిర్వహించాలని లేకుంటే పనులు జరుగనివ్వమని వారు హెచ్చరించారు. ఎకరానికి రూ. 15 లక్షల నష్టపరిహారం, పునరావాసం, ఇంటికో ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వడ్డె లింగయ్య, శేఖర్‌రెడ్డి, జితేందర్‌రెడ్డి, వెంకటయ్య, రామలింగం, చంద్రయ్య, రవీందర్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, కొమరయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

అధికారికంగా నిర్వహించాలి

మునుగోడు: ప్రభుత్వం సెప్టెంబర్ 17న జరిగే తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వేదాంతం గోపినాధ్ డిమాండ్ చేశారు. ఆదివారం మునుగోడులో విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ సెంటిమెంట్‌తో అధికారంలోకి వచ్చిన టీఆర్ఎస్ సర్కార్ ప్రజల ఆకాంక్షను అమలు చేయక పోవడం దురదృష్టకరమన్నారు. ఇప్పటికైనా ప్రజల ఆకాంక్ష మేరకు తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలను అధికారికంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అందుకోసం తమ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమం నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు.

మౌలిక సౌకర్యాలను కల్పించాలి

మునుగోడు: గ్రామాల్లో మౌలిక సౌకర్యాలను కల్పించాలని సీపీఐ మండల కార్యదర్శి సుర్గి చలపతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గ్రామాల్లో కనీస సమస్యలు రోజు రోజుకు పెరుగుతుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

కూరగాయలు

కిలోకు

మునుగోడు : దోస రూ.30, బెండ 20, కాకర 50, బీర 36, ఆలుగడ్డ 15, దొండ 20, వంకాయ 40, గోకరకాయ 30, చిక్కుడు 30, టమాట 50, పచ్చిమిర్చి 45, క్యాబేజీ 10, క్యారెట్ 20, సోరకాయ 20, బీన్స్ 40, కీరా 30, మునగ 15

గ్యాస్ సమాచారం

(మునుగోడు)

విజయలక్ష్మి భారత్ గ్యాస్ ఏజెన్సీలో బుక్ చేసుకున్న మూడు రోజుల్లో గ్యాస్ వస్తుంది. ఆన్‌లైన్ ఫోన్ నెంబర్. 08681 237858, 94401 56789

ఆంధ్రజ్యోతి *
jyothimiryalguda
@gmail.com
4 నాగార్జునసాగర్
నల్లగొండ ●సోమవారం 28 ఆగస్టు 2017
తిరుమలగిరి | హాలియా | నిడమనూరు | త్రిపురారం | పెద్దవూర | గుర్రంపోడు | నాగార్జునసాగర్

బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడిగా అశోక్


అశోక్

తిరుమలగిరి(సాగర్): మండల కేంద్రానికి చెందిన వల్లవాయి అశోక్‌ను జిల్లా బీజేపీ కార్యవర్గ సభ్యుడిగా నియమిస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు నూకల నర్సింహారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా వల్లవాయి అశోక్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన జిల్లా నాయకులకు, రాష్ట్ర కార్యదర్శి కంకణాల శ్రీధర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పోతేపాక సాంబయ్య, చెన్ను వెంకట్‌నారాయణరెడ్డి, వాసుదేవుల జితేందర్‌రెడ్డి, కొమ్మనబోయిన చంద్రశేఖర్, మిట్టపల్లి శ్రీనివాస్, మెండె అనిల్‌కుమార్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

ఇంత నిర్లక్ష్యమా..

● విలువైన మోటార్లు దొంగల పాలు ● పట్టించుకోని అధికారులు ● ఇదీ ఎల్-7 ఎత్తిపోతల పథకం దుస్థితి

త్రిపురారం: మండలంలోని ఎల్-7 ఎత్తిపోతల పథకం రెండో దశలో షెడ్‌లో ఉన్న మోటార్లకు భద్రత కరువైంది. షెడ్‌కు తలుపులు లేక పోవడంతో విలువైన సామగ్రి దొంగల పాలైంది. మొదటి దశ నుంచి నేరుగా పైప్ లైన్లు వేయడంతో రెండో దశ నిరుపయోగంగా మారింది. ఎన్‌ఎస్‌పీ అధికారులు పంపింగ్ సామగ్రి తరలించాల్సి ఉండగా, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే మోటార్లకు వాక్యూమ్ నింపే చక్రాలు, పైపులను గుర్తు తెలియని వ్యక్తులు అపహరించుకుపోయారు. మోటార్లు బయట పడేశారు. ఎత్తిపోతల పథకం షెడ్‌లో గొర్రెలను ఉంచుతున్నారని రైతులు వాపోతున్నారు. కాల్వ స్థలం, షెడ్ సమీపంలో కొందరు గడ్డి వాములు వేసుకుని కబ్జా చేశారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లక్షల రూపాయలు విలువైన సామగ్రిని వదిలేయడంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్థలం కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.


ఎత్తిపోతల పథకంలో విలువైన సామగ్రి


ఎల్-7 ఎత్తిపోతల పథకం రెండో దశ షెడ్

అధికారులు పట్టించుకోవడం లేదు



రెండేళ్లుగా ఎత్తిపోతల షెడ్ వృథాగా ఉన్నా పట్టించుకునే వారు కరువయ్యారు. ఇప్పటికే సామగ్రి చాలా వరకు దొంగిలించుకుపోయారు. షెడ్‌లో ఉన్న మోటార్లు అధికారులు స్వాధీనం చేసుకోవాలి. కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలి.

- సైదులు, రైతు

మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకులకు కనీస వేతనాలు అమలు చేయాలి


సదస్సులో మాట్లాడుతున్న అవుతా సైదయ్య

హాలియా: మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకులకు కనీస వేతనం అమలు చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు అవుతా సైదయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం హాలియాలో నిర్వహించిన మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకుల సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని కోరారు. కార్యక్రమంలో పొదిల వెంకన్న, పానగంటి లక్ష్మమ్మ, శోభారాణి, రామలింగమ్మ, కౌంసల్య, వీరమ్మ, నవీన, పాపమ్మ, గౌస్య, షబీనా, పూలమ్మ, అంతమ్మ, మట్టమ్మ, వెంకటమ్మ, పిచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలు స్నేహ భావాన్ని పెంపొందిస్తాయి



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఐ

హాలియా: క్రీడలు విద్యార్థుల్లో స్నేహ భావాన్ని పెంపొందిస్తాయని ఎస్ఐ సతీష్‌కుమార్ అన్నారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా హాలియాలోని నిర్మల ఉన్నత పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో డివిజన్ స్థాయి కబడ్డీ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కుకట్ల రాములు ప్రధానోపాధ్యాయులు గుండా కృష్ణమూర్తి, థామస్, తాసీ, వహీద్, రజిత, క్రీడాకారులు కర్ణ నర్సిరెడ్డి, చంద్రమౌళి, శ్రీను, అంజయ్య, పీడీ రవి, నర్సింహారావు, రాంబాబు, సుధాకర్, రమేష్, పరమేష్, రాము, రాజేష్, నరేష్, సాయిరాం, మంగ్యా తదితరులు పాల్గొన్నారు.

యువత సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలి


రక్తదానం చేస్తున్న ఎస్ఐ

హాలియా: యువత సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని ఎస్ఐ సతీష్‌కుమార్ అన్నారు. మండలంలోని అల్వాలలో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో రెడ్‌క్రాస్ సొసైటీ సహకారంతో ఆదివారం నిర్వహించిన రక్తదాన శిబిరంలో రక్తదానం చేశారు. కార్యక్రమంలో కొత్తపల్లి సర్పంచ్ ఉడుతూరి వెంకట్‌రెడ్డి, ఎంపీటీసీ బొడ్డుపల్లి పద్మావెంకటయ్య, రంగుండ్ల సర్పంచ్ ఆంగోతు భగవాన్‌నాయక్, దత్తునాయక్, రవినాయక్, శంకర్, మోతీలాల్, సాయికుమార్, రంగానాయక్, వలవాయి వెంకటయ్య, బద్దునాయక్, అంజినాయక్, శ్రీనునాయక్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలి

● కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించిన డీఈవో

తిరుమలగిరి(సాగర్): మండల కేంద్రంలో ఇటీవల నూతనంగా ప్రారంభించిన కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని జిల్లా విద్యాధికారి చంద్రమౌళి ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఈ విద్యాసంవత్సరంలో ప్రారంభించిన ఆరు, ఏడో తరగతుల్లో చేరిన విద్యార్థుల సంఖ్యను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం బియ్యం, ఇతర సామగ్రిని, సరుకుల నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులకు భోజనాన్ని మెనూ ప్రకారం అందించాలన్నారు. హాస్టల్‌లో మంచినీటి సమస్యను పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆయన వెంట ఏడీ శాస్త్రీ, అకాడమిక్ మానిటరింగ్ అధికారి శ్రీనివాస్‌గౌడ్, పాఠశాల సిబ్బంది తదితరులు ఉన్నారు.


వంట సామగ్రిని పరిశీలిస్తున్న డీఈవో

అధ్యయన కేంద్రం కౌన్సిలర్లకు అవగాహన

హాలియా: స్థానిక రామకృష్ణ డిగ్రీ కళాశాలలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అధ్యయన కేంద్రంలో యూనివర్సిటీ నల్లగొండ రీజనల్ కోఆర్డినేటర్ డాక్టర్ బీ.ధర్మానాయక్, కళాశాల ప్రిన్సిపాల్ తాటి శ్రీనివాస్‌రెడ్డి ఆదివారం అకాడమిక్ కౌన్సిలర్ల కు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దూరవిద్యలో మొదటగా సెమిస్టర్ విధానం ప్రవేశపెట్టామన్నారు. ప్రథమ సంవత్సరంలో మొదటి సెమిస్టర్‌లో 7, రెండవ సెమిస్టర్‌లో 7 సబ్జెక్టులు ఉంటాయన్నారు. ఇప్పటి వరకు ఉమ్మడి జిల్లాలోని 13 అధ్యాయన కేంద్రాల్లో 4,850 మంది ప్రథమ సంవత్సరంలో చేరారని, అడ్మిషన్ గడువు సెప్టెంబర్ 7వ తేదీ వరకు పొడిగించామని తెలిపారు. ఇంటర్, ఓపెన్ ఇంటర్, ఐటీఐ, పాలిటెక్నిక్, ఒకేషనల్ కోర్సులు పూర్తి చేసిన వారు, 2014 తర్వాత యూనివర్సిటీ నిర్వహించిన అర్హత పరీక్ష పాసైన వారు డిగ్రీలో చేరడానికి అర్హులని తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు సైదిరెడ్డి, నాగయ్య, సత్యనారాయణ, కొండల్ గిరి, వెంకన్న, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న ధర్మానాయక్

రెవెన్యూ రికార్డుల ప్రక్షాళనకు చర్యలు: నర్సింహయ్య

నిడమనూరు: రెవెన్యూ రికార్డులు ప్రక్షాళన చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని నాగార్జున సాగర్ నియోజకవర్గ టీఆర్ఎస్ ఇన్‌చార్జి నోముల నర్సింహయ్య అన్నారు. ఆదివారం స్థానిక మార్కెట్ యార్డులో జరిగిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. భూ రికార్డులు సక్రమంగా లేని కారణంగా గ్రామాల్లో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు ప్రభుత్వం గుర్తించిందని తెలిపారు. రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలు పరిష్కరించేందుకు ప్రత్యేక సదస్సులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. భూ రికార్డుల ప్యూరిఫికేషన్ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు కూడా పాల్గొని రైతుల సమస్యల పరిష్కారానికి దోహదం చేయాలన్నారు. సమావేశంలో ఆపార్టీ నాయకులు పగిళ్ల సైదులు, కేవీ రామారావు, నూకల వెంకట్‌రెడ్డి, రాం అంజయ్యయాదవ్, అంకతి కృష్ణయ్య, మన్నెం రంజిత్, బొల్లం శ్రీనివాస్, బొల్లం రవి, బైరెడ్డి సత్యనారాయణరెడ్డి, కేశబోయిన జానయ్య, జాలా పాపయ్య, మేడిశెట్టి శ్రీను తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న నర్సింహయ్య

గ్యాస్ సమాచారం

టమాట: 40, వంకాయ: 30, పచ్చిమిచ్చి 60, బెండకాయ 25, దొండకాయ, 30, దోసకాయ 15, గోకర 35 అలుగడ్డ 25, చామగడ్డ 30 ఉల్లిగడ్డ 25, కీరా 40, క్యారెట్ 60, బీట్‌రూట్ 50.

-హాలియా

గ్యాస్ సమాచారం

వివేకానంద గ్యాస్‌ఏజెన్సీ (హాలియా)
ఫోన్ నెంబర్: 08680 278999

ఆగస్టు 17 వరకు బుక్ చేసుకున్న వారికి సరఫరా చేస్తారు.

సినిమాలు

అచ్చిరెడ్డి: లై

ఖానాపూర్‌లో వైద్యశిబిరం నేడు

డిండి : విషజ్వరాలు, చికెన్‌గున్యా వ్యాధితో బాధపడుతున్న ఖానాపూర్ గ్రామస్తులకు వైద్యసేవలు అందించేందుకు సోమవారం గ్రామంలో ప్రత్యేక వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ప్రాథమిక వైద్యశాల వైద్యాధికారి డాక్టర్ రఘురాంనాయక్ తెలిపారు. ఆదివారం ఆంధ్రజ్యోతిలో వెలువడిన మంచంపట్టిన ఖానాపూర్ అనే వార్త కథనానికి స్పందించిన అధికారులు ఆదివారం గ్రామంలో సర్వే నిర్వహించి వ్యాధి సోకినవారిని గుర్తించినట్లు ఆయన తెలిపారు. సోమవారం జరిగే వైద్య శిభిరంలో జ్వరాలు, కీళ్ళనొప్పులతో బాధపడుతున్న వారి రక్తనమునాలు సేకరించి పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. వ్యాధి నిర్ధారణ అయితే కావాలసిన వైద్యాన్ని అందించనున్నట్లు ఆయన చెప్పారు.

ఇంటర్వ్యూ



రేషన్‌డీలర్లు సమయపాలన పాటించాలి

శంకర్, తహసీల్దార్

ఆంధ్రజ్యోతి : రేషన్ సరుకులు సక్రమంగా పంపిణీ చేయడంలేదన్న ఫిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

తహసీల్దార్ : రేషన్ డీలర్లు సమయపాలన పాటించి సరుకులు సక్రమంగా పంపిణీ చేసేలా చూస్తున్నాం. సరుకుల పంపిణీపై పిర్యాదులు వస్తే విచారణ జరిపి చర్యలు తీసుకుంటున్నాం.

ఆంధ్రజ్యోతి : తహసీల్దార్ కార్యాలయంలో సిబ్బంది సరిపడా ఉన్నారా?

తహసీల్దార్ : నూతనంగా నేరెడుగొమ్ము మండలంగా ఏర్పాటు కావడంతో సిబ్బంది కొరత ఉంది. రెవెన్యూ ఇన్స్‌పెక్టర్‌తో పాటు, సీనియర్ అసిస్టెంట్, ఇతర సిబ్బంది కొరత ఉంది. సమస్య పరిష్కారం అవుతుంది.

ఆంధ్రజ్యోతి: విద్యార్థులకు కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు అందచేస్తున్నారా?

తహసీల్దార్ : విద్యార్థులకు సకాలంలో కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు అందచేస్తున్నాం. ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడుతున్నాం.

- నేరేడుగొమ్ము

విద్యావలంటీర్ల మండల కమిటీ ఎన్నిక

డిండి : విద్యా వలెంటీర్ల మండల కమిటీ ఎన్నిక ఆదివారం జరిగిన సమావేశంలో ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా బాలకృష్ణ, అధ్యక్షుడిగా రజనీకాంత్, ఉపాధ్యక్షులుగా గోపాల్, కౌసల్య, ప్రధానకార్యదర్శిగా అనిత, కార్యదర్శులుగా మంజూల, జానకి, బాలకృష్ణ, శ్రీను, విద్యాసాగర్, కోశాధికారిగా రామకృష్ణ, పి.రామకృష్ణ ఎన్నికయ్యారు.

కూరగాయల ధరలు

టమాట కిలో రూ.60, ఆలుగడ్డ40, పచ్చిమిర్చి70, బెండకాయ40, కాకరకాయ40, దొండకాయ40, క్యాబేజీ 45, దోసకాయ40, క్యారెట్30, బీరకాయ40, చిక్కుడు60, చామగడ్డ25, వంకాయ30, పాలకూరకట్ట10, కొత్తిమీర5, పుదీన5.

సినిమాలు

దేవరకొండ

మనోజ్ - అర్జున్‌రెడ్డి

శ్రీవెంకటేశ్వర - జయ జానకి నాయక

గ్యాస్ సమాచారం

ఈనెల 21 వరకు బుక్ చేసుకున్న హెచ్‌పీగ్యాస్ వినియోగదారులకు దేవరకొండ పట్టణంలో సోమవారం గ్యాస్ సిలిండర్లు సరఫరా చేస్తారు.

10 తరగతులు - ఆరు గదులు

- సమస్యల వలయంలో నేరెడుగొమ్ము ప్రభుత్వ పాఠశాల
- ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు

నేరెడుగొమ్ము : మండల కేంద్రంలోని పెద్దమునిగల్, నేరెడుగొమ్ము జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో మౌలిక సదుపాయాలులేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. పెద్దమునిగల్ పాఠశాలలో ఆరో తరగతి నుంచి పదో తరగతి వరకుగాను 340మంది విద్యార్థులు, నేరెడుగొమ్ము జిల్లాపరిషత్ పాఠశాలలో ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు 289 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. నేరెడుగొమ్ము ప్రాథమిక ఉన్నత పాఠశాలను ఈ సంవత్సరం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలగా మార్చారు. పాఠశాలలో తరగతి గదులు, మరుగుదొడ్లు లేక విద్యార్థులు ఎండకు, వానకు ఇబ్బందులు పడుతున్నారు. పాఠశాలలో ఆటస్థలం లేక క్రీడలకు దూరమవుతున్నారు. పాఠశాలలో పది తరగతి గదులకుగాను ఆరు తరగతి గదులే ఉండడంతో విద్యార్థులు ఆరుబయట విద్యను అభ్యసించే దుస్థితి నెలకొంది. బాలికలకు మరుగుదొడ్లు అరకొరగా ఉన్నప్పటికీ, బాలురుకు మరుగుదొడ్లులేక ఆరు బయటకు వెళుతున్నారు. పెద్దమునిగల్ జిల్లా పరిషత్ పాఠశాలలో పది తరగది గదులు ఉండాల్సి ఉండగా ఎనిమిది మాత్రమే ఉండడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉండడంతో విద్యా వలంటీర్లతో విద్యాబోధన చేయిస్తున్నారు. పాఠశాలలో మంచినీటి ట్యాంక్ ఉన్నప్పటికీ కృష్ణానీరులేక నిరుపయోగంగా మారింది. విద్యార్థులు మధ్యాహ్న భోజన సమయంలో ఇంటి నుంచే తాగు నీరు తెచ్చుకుంటున్నారు. విద్యా సంవత్సరం మొదలై నాలుగు నెలలు అవుతున్నా సమస్యలపై అధికారులు పట్టించుకోవడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికయిన అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి పాఠశాలలో తరగతి గదుల కొరతను తీర్చాలని, తాగునీటి అందించాలని, కనీస సదుపాయాలు కల్పించాలని, మౌలిక సమస్యలు పరిష్కరించాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.



నేరెడుగొమ్ము జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల



నిరుపయోగంగా ఉన్న మంచినీటి ట్యాంక్

మరుగుదొడ్లు నిర్మించాలి



నేరెడుగొమ్ము పాఠశాలలో మరుగుదొడ్లు లేక ఆరుబయటకు వెలుతున్నాం. సరిపడు తరగతి గదులు లేక ఆరుబయటే పాఠాలు నేర్చుకుంటున్నాం. ట్యాంకు ఉన్నా తాగు నీటి వసతి లేదు. క్రీడాస్థలంలేక క్రీడలకు దూరమవుతున్నాం. అధికారులు స్పందించి పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి.

సిద్ధు, 10వ తరగతి విద్యార్థి

మార్కెట్‌యార్డు అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే

చింతపల్లి : చింతపల్లి మండలంలోని వీటీనగర్ మార్కెట్‌యార్డు అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే రవీంద్రకుమార్ అన్నారు. ఆదివారం వీటీనగర్ మార్కెట్‌యార్డును ఎమ్మెల్యే సందర్శించారు. ఈ సందర్భంగా మార్కెట్‌యార్డు నెలకొన్న సమస్యలను కూరగాయల వ్యాపారులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మార్కెట్‌యార్డులో కూరగాయలు, ఇతర వ్యాపారాలు చేసుకునేవారికి షెడ్ల నిర్మాణం చేయిస్తానని, అంతర్గత సీసీ రోడ్లకు నిధులు కెటాయిస్తానని హమీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సీహెచ్ జగదాంబ బ్రహ్మాచారి, టీఆర్ఎస్ జిల్లా నాయకులు నట్వ గిరిధర్, విద్యాసాగర్‌రావు, మాస భాస్కర్, అంగిరేకుల గోవర్ధన్, రామిని నగేష్, పులిరాజ్‌గౌడ్, గ్యార పోశయ్య, శ్రీనివాసచారి, ఎండీ ఖాలేద్, టి.నరేష్, ఆసీఫ్ తదితరులు పాల్గొన్నారు.



మార్కెట్‌ను సందర్శిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్

గీత కార్మికుల సంక్షేమానికి నిధులు కెటాయించాలి



సమావేశంలో మాట్లాడుతున్న వీరస్వామి

దేవరకొండ : గీత కార్మికుల సంక్షేమానికి బడ్జెట్‌లో వెయ్యి కోట్లు కెటాయించాలని గీత పనివారల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పబ్బు వీరస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో జరిగిన గీత కార్మికుల సంఘం నియోజకవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. తాటిచెట్టుపైనుంచి పడి గాయపడిన కార్మికులకు లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందించాలన్నారు. గీత కార్మికుల సమస్యల పరిష్కారానికి ఆగస్టు 30న నల్లగొండ ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ కార్యాలయం ఎదుట జరుగనున్న ధర్నాను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో కుంభం జయరాములు, వెంకటయ్య, సత్తయ్య గౌడ్, లక్ష్మయ్యగౌడ్, వీరయ్య, నారయ్య పాల్గొన్నారు.

ఘనంగా లింగమయ్య బోనాలు

డిండి : లింగమయ్య బోనాలను డిండి మండల కేంద్రంలో యాదవులు ఘనంగా నిర్వహించారు. మహిళలు అలంకరించిన బోనాలతో ఊరేగింపుగా వెళ్ళి లింగమయ్యకు నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో తిరుపతయ్య, మల్లయ్య, నర్సింహా, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



బోనాలతో ఊరేగింపుగా వెళుతున్న మహిళలు

ఎస్సీ నిరుద్యోగ యువతకు కార్పొరేషన్ రుణాల ఇంటర్వ్యూలు

చింతపల్లి : ఎస్సీ కార్పోరేషన్ ద్వారా రుణాలకు దరఖాస్తు చేసుకున్న ఎస్సీ నిరుద్యోగ యువతకు ఈనెల 30 నుంచి ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ ఆర్.మమతబాయి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 30న పీకేమల్లేపల్లి, ఎం. మల్లేపల్లి, కుర్మపల్లి, గొల్లపల్లి, కుర్మేడు, 31న మధనాపురం, పోలేపల్లి రాంనగర్, చాకలిశేరిపల్లి, గడియాగౌరారం, సెప్టెంబర్ 1న గొడుకొండ్ల, తక్కెళ్ళపల్లి, వర్కాల, వింజమూరు, 4న తీధేడు, నెల్వలపల్లి, నసర్లపల్లి, హోమంతాలపల్లి, మల్లారెడ్డిపల్లి, 5న కిష్టరాయన్‌పల్లి, చింతపల్లి గ్రామపంచాయతీలలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. రుణాల కోసం దరఖాస్తులు చేసుకున్న ఎస్సీ నిరుద్యోగ యువత తప్పనిసరిగా ఇంటర్వ్యూలకు హాజరుకావాలని కోరారు.

పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడిగా యూనస్ నియామకం



దేవరకొండ : దేవరకొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎండీ యూనస్‌ను నియామకం చేస్తు ఉత్తర్వులు జారీ చేసినట్లు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు బూడిద బిక్షమయ్యగౌడ్ ఆదివారం ఉత్తర్వులు జారీచేశారు. ఈ సందర్భంగా యూనుస్ మాట్లాడుతూ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు బూడిద బిక్షమయ్యగౌడ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

రాష్ట్రస్థాయి ఒలంపిక్స్‌లో గుడిపల్లి విద్యార్థికి ప్రథమస్థానం

పెద్దఅడిశర్లపల్లి : నల్లగొండలో జరుగుతున్న రూరల్ ఒలంపిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డాన్‌బోస్కో అకాడమిలో జరుగుతున్న రాష్ట్రస్థాయి ఒలంపిక్స్‌లో గుడిపల్లి విద్యార్థి కొమ్మిర శ్రీకాంత్ ప్రథమస్థానంలో నిలిచాడు. గుడిపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న శ్రీకాంత్ ప్రథమస్థానంలో నిలవడం పట్ల ప్రధానోపాధ్యాయుడు ఆర్. సాగర్, గుడిపల్లి సర్పంచ్ శీలం శేఖర్‌రెడ్డిలు ఆదివారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. శ్రీకాంత్‌కు ప్రోత్సహం అందిస్తామని తెలిపారు.

ఆలయాలు..
ప్రశాంతతకు నిలయాలు

కనగల్: ఆలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలని సూర్యాపేట, నల్లగొండ జిల్లాల స్త్రీ శిశు సంక్షే మ శాఖ ఆర్గనైజర్ మాలె శరణ్యారెడ్డి అన్నారు. ఆదివారం దర్వేశిపురం శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయంలో అమ్మవారిని ఆమె దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో సిబ్బంది, పాలకమండలి సభ్యులు ఆమెకు శాలువా కప్పి అమ్మవారి ప్రతిమను అందజేసి సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీలు కొప్పుల కృష్ణయ్య, ధైద రజిత, ఆలయ చైర్మన్ పాలకూరి గణేష్, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కరీంపాషా, మహిళా అధ్యక్షురాలు సుమతి, ఎంపీటీసీ యాదయ్య, టీఆర్ఎస్ నాయకులు మేక ఉమారెడ్డి, బుక్క అంజయ్య, మర్రి రేణుక, ఉపసర్పంచ్ సునితఅంజయ్య, వార్డు సభ్యులు నగేష్ పాల్గొన్నారు.

బెల్ట్ షాపుల నిర్వాహకుల బైండోవర్

తిప్పర్తి: గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గ్రామాల్లో మద్యాన్ని అమ్ముతున్న బెల్ట్ షాపుల నిర్వాహకులను ఎస్ఐ శివకుమార్ ఆదివారం తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గ్రామాల్లో మద్యం తాగిన గొడవలు జరగకుండా బెల్ట్ షాపులు బంద్ చేయిస్తున్నామన్నారు. మండల వ్యాప్తంగా 33 మందిని బైండోవర్ చేశామని, ఆదేశాలు ధిక్కరించి మద్యాన్ని అమ్మినట్లైతే వారిపై కేసు నమోదు చేయడంతోపాటు భారీగా జరిమానా విధిస్తామన్నారు.

ఏకలవ్య ఆశ్రమ పాఠశాలను ఏర్పాటు చేయాలి

పానగల్: రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఎరుకల విద్యార్థుల కోసం ఏకలవ్య ఆశ్రమ పాఠశాలలను ఏర్పాటు చేయాలని తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షుడు కోనేటి నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక ఏకలవ్య హాస్టల్‌లో జరిగిన విద్యార్థి సంఘం సమావేశంలో మాట్లాడారు. అనంతరం పట్టణ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నల్లగొండ శేఖర్, ఉపాధ్యక్షుడిగా మేడం సాయి, ప్రధాన కార్యదర్శిగా కూరాకుల అశోక్, కార్యదర్శిగా నిమ్మజెట్టి ప్రదీప్, కోశాధికారిగా ఉల్లంకొండ నర్సింహతో పాటు మిగతా సభ్యులతో కమిటీని నియమించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రుద్రాక్షి నర్సింహ, శ్రీను పాల్గొన్నారు.

సాంకేతిక పరిజ్ఞానంతో ముందుకు సాగాలి

నల్లగొండ విద్య: విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానంతో ముందుకు సాగాలని ట్రాఫిక్ సీఐ ఆదిరెడ్డి, విద్యార్థి జేఏసీ రాష్ట్ర చైర్మన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని బాలికల హాస్టల్‌లో ఎస్సీ, ఎస్టీ విద్యార్థి సంఘం, సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఆదివారం విద్యార్థులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు వారు ముఖ్య అతిథులుగా మాట్లాడారు. మూఢనమ్మకాలు, భ్రూణహత్యలను నివారించాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు కట్టెల శివకుమార్, బొమ్మరబోయిన నాగార్జున పాల్గొన్నారు.

ఎల్లమ్మ ఆలయానికి భక్తుల రద్దీ

కనగల్: మండలంలోని దర్వేశిపురం శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయానికి ఆదివారం భక్తుల రద్దీ కొనసాగింది. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు ఆలయానికి తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. కుంకుమార్చన అభిషేక పూజలను నిర్వహించారు. పుట్టలో పాలు పోసి నాగ పడిగలకు మొక్కుకుని ముడుపులు కట్టారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, అర్చకులు తదితరులున్నారు.

ఎల్లమ్మా మన్నించు!

- పరిసరాల్లో అపరిశుభ్రత
- చికెన్ సెంటర్ల వ్యర్థాలు, చెత్త
- నిలిచిన మురుగు నీరు
- పట్టించుకోని ఆలయ కమిటీ సభ్యులు, అధికారులు
- మౌలిక వసతులపై అశ్రద్ధ





రేణుకా ఎల్లమ్మ ఆలయానికి అత్యంత సమీపంలో ఇలా..

కనగల్: మండలంలోని దర్వేశిపురం స్టేజీ వద్ద గల శ్రీ రేణుకా ఎల్లమ్మ ఎల్లమ్మ ఆలయం దినదినాభివృద్ధి చెందుతూ అనతి కాలంలోనే జిల్లాలోని ప్రధాన ఆలయాల్లో ఒకటిగా కొనసాగుతోంది. భక్తుల కోరిన కోర్కెలు తీర్చుతూ దర్వేశిపురం ఎల్లమ్మగా ఆమ్మవారు పూజలందుకుటుంది. జిల్లా నుంచే కాకుండా రాష్ట్రం నలుమూలల నుంచి అమ్మవారి దర్శనం కోసం భక్తులు నిత్యం వందల వేల సంఖ్యలో ఆలయానికి వస్తుంటారు. నల్లగొండ - మహబూబ్‌నగర్ ప్రధాన రహదారి నల్లగొండకు అతి చేరువలో ఉండి భక్తుల రాకపోకలకు అనుకూలంగా ఉండటంతో ఇక్కడికి రావడానికి భక్తులు అదికంగా మొగ్గు చూపుతారు. భక్తులు సమర్పించుకునే కానుకల ద్వారా ఎండోమెంట్ శాఖకు ఏడాదికి రూ కోటికి పైనే ఆలయానికి ఆదాయం సమకూరుతోంది.

చెత్త డంపులు

స్థానిక చికెన్ సెంటర్ల ద్వారా వెలువడే వ్యర్థాలను, ఇతర చెత్తచెదారాన్ని పరిసరాల్లో డంపులు డంపులుగా పోస్తున్నారు. డంపు చేస్తున్న చెత్తను ఎప్పటికప్పుడు తొలగించకపోవడంతో పరిసరాలు దుర్గంధం వెదజల్లుతున్నాయి. ఇక భక్తుల కోసం నిర్మించిన మరుగు దొడ్లు, స్నానం గదులు అపరిశుభ్రతకు అడ్రస్‌లుగా మారాయి. ఆలయానికి వచ్చే సందర్శకులతో పాటు, ఆలయ పరిసర ఇళ్లలో నివాసం ఉండే ప్రజలకు సైతం అపరిశుభ్రమైన పరిసరాలతో ఇబ్బందులు పడుతున్నారు. పేరుకపోయిన వ్యర్థాలు చెత్తా చెదారం మురుగు నీటిలో దోమలు వృద్ధి చెందుతున్నాయి. ఆలయ పరిసరాల్లో ఉండే ఇళ్లలో నివాసం ఉండే వారు తరుచూ అనారోగ్యం పాలవుతున్నారు.

పుట్టలో పాలు వెళ్లే దారేది?

ఇక భక్తులు ఎంతో భక్తి శ్రద్దలతో పూజలు చేసే పుట్ట వద్ద అపరిశుభ్ర వాతావారణం ఉంది. పుట్ట వద్ద పోసే పాలను ఎప్పటికప్పుడు తొలగించి పరిశుభ్రంగా ఉంచాల్సిన సిబ్బంది పట్టించుకోవటం లేదు. ఇక్కడ పనిచేసిన రెగ్యూలర్ ఈఓ ఏసీగా ప్రమోషన్ మీద వెళ్లగా ప్రభుత్వం ఇన్‌చార్జ్ ఈఓను ఇక్కడ నియమించింది. అయితే ఇంచార్జ్ ఈఓ మొక్కుబడిగా విధులు నిర్వహిస్తూ ఆలయ అభివృద్ధిని పట్టించకోవటం లేదన్న ఆరోపణలు వస్తున్నాయి. ఎప్పటి మాదిరిగానే రెగ్యులర్ ఈఓను నియమించి ఆలయ అభివృద్ధికి సహకరించాలని ఇటీవల ఎన్నికైన పాలక మండలి సభ్యులు డిమాండ్ చేస్తున్నారు.

కోట్ల ఆదాయం ఉన్నా...?

కోట్ల ఆదాయం ఉన్నా భక్తులకు సరైన వసతులు ఆలయం వద్ద కరువయ్యాయి. కనీస వసతులను కల్పించడంలో ఎండోమెం ట్, ఆలయ అధికారులు పూర్తిగా విఫలమయ్యారన్న ఆరోపణలు ఉన్నాయి. తాగునీటి సరఫరా, భక్తుల స్నానాలకు వసతులు, డ్రెయినేజీలు సరిగా లేవు. ఆలయ పరిసరాల్లో పెద్ద ఎత్తున మురుగు నీరు నిలిచి ఉంటోంది.



వాడుకలో లేని మరుగుదొడ్లు, ఆలయం సమీపంలో చెత్త కుప్ప

రోగాల పాలవుతున్నాం



ఆలయ పరిసరాల్లో మురుగు నీరు చేరి దుర్వాసన వెదజల్లుతోంది. అపరిశుభ్ర వాతావరణంలో రోగాల బారిన పడుతున్నాము. ము రుగు నీటి తరలింపునకు అవసరమైన డ్రెయి నేజీ కాల్వలను నిర్మించాలి. భక్తులతో పాటు స్థానికులకుపారిశుధ్యం కొరవడి ఇబ్బందులు పడుతున్నాం.

-మొండికత్తి రామచంద్రం, స్థానికుడు

డ్రెయినేజీలను నిర్మించాలి



ఎల్లమ్మ ఆలయం వద్ద డ్రెయినేజీ కాల్వలను నిర్మించాలి. చికెన్ సెంటర్ల వ్యర్థాలు, చె త్త డంపులను ఆలయ పరిసరాలకు దూ రం గా ఉండేలా చర్యలు తీసకోవాలి. అమ్మవారి దర్శనానికి నిత్యం వచ్చే భక్తులకు కనీస వసతులను ఏర్పాటు చేయాలి. ఆలయ పరిసరా ల్లో పారిశుధ్యానికి తగు చర్యలు తీసుకోవాలి.

- జినుకుంట్ల శ్రీశైలం, స్థానికుడు

విమోచనా దినాన్ని అధికారికంగా నిర్వహించాలి

కనగల్: సెప్టెంబర్ 17 విమోచన దినాన్ని అధికారికంగా నిర్వహించాలని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు చెదురుపల్లి సైదులు గౌడ్ డిమాండ్ చేశారు. ఆదివారం కనగల్‌లో నిర్వహించిన బీజేవైఎం మండల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. సెప్టెంబర్ 10 నుంచి 17 వరకు చేపట్టే వివిధ పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. 11న కలెక్టరేట్ ముట్టడి, 10 నుంచి 12వరకు విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, 17న ప్రతి పోలింగ్ బూత్‌లో జాతీయ జెండా ఆవిష్కరణలు, హైదరాబాద్‌లో బహిరంగ సభలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు తిరందాసు కనకయ్య, బీజేవైఎం నాయకులు వట్టికోటి శంకర్, కట్ట కిరణ్, బీజేపీ మండల ఉపాధ్యక్షుడు జెర్రిపోతుల యాదయ్య, నాయకులు తలారి స్వామి, గోపి, హరిబాబు తదితరులున్నారు.

ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలి

కనగల్: ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని ఎస్ఐ నర్సింహులు అన్నారు. మండలంలోని బాబాసా యిగూడెం గ్రామంలో నవరాత్రి ఉత్సవాల్లో బాగంగా శ్రీకృష్ణ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద ఆదివారం ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండపం వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో శ్రీకృష్ణ యువజన కమిటీ అధ్యక్షుడు చిన్నాల రమేష్, నిర్వహణ కమిటీ సభ్యులు పరమేష్, శంకర్, రాంబాబు, రాజు పాల్గొన్నారు.

మోదీ నాయకత్వాన్ని బలపరుస్తున్న యువత

- బీజేపీ జిల్లా అధ్యక్షుడు నూకల నర్సింహారెడ్డి



యువకులను పార్టీలోకి ఆహ్వానిస్తున్న నర్సింహారెడ్డి

నల్లగొండ టౌన్: ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వాన్ని దేశంలోని అత్యధిక శాతం యువత బలపరుస్తోందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నూకల నర్సింహారెడ్డి అన్నారు. నార్కట్‌పల్లి మండలం చెర్వుగట్టు గ్రామానికి చెందిన వివి ధ పార్టీల యువకులు ఆదివారం బీజేపీలో చేరారు. బీజేపీ జిల్లా కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోదీ చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై యువత పెద్ద ఎత్తున బీజేపీ వైపు మొగ్గు చూపుతున్నారన్నారు. 2019 నాటికి దేశంలోనే అత్యధిక యువ సభ్యత్వం కలిగిన పార్టీగా బీజేపీ అవతరించబోతుందన్నారు. రాష్ట్రంలో అధికార టీఆర్ఎస్ పార్టీకి ప్రత్యామ్నా య పార్టీ ఒక్క బీజేపీనే అని అన్నారు. ఇప్పటికే జిల్లాలో 80 శాతానికి పైగా బూత్ కమిటీలను ఏర్పాటు చేసి పటిష్టమైన సంస్థాగత నిర్మాణాన్ని చేసిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు బాకి పాపయ్య, మండల వెంకన్న, పోతులపాటి అరుణ, ఈదుల మల్లికార్జున్, ముంత నరసింహ, రాగపాటి వినోద, వంగవీటి సరిత పాల్గొన్నారు.

తిప్పర్తి: రాష్ట్రంలోని టీఆర్ఎస్ పాలనలో విసుగు చెందిన యువత, ప్రజల చూపు భారతీయ జనతా పార్టీ వైపు మళ్లిందని, పార్టీలో చేరికలు పెరిగాయని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు నూకల నర్సింహారెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం జరిగిన మండల కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో బీజేపీ మైనారిటీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ బాబా, జిల్లా అధ్యక్షుడు షేక్ పాషా, మండల అధ్యక్షుడు పల్లె ప్రకాష్, నాయకులు వెంకటాచలం, సునీల్ అరవింద్, పల్లె కృష్ణ, పల్లె జానయ్య, ఎ.కిరణ్, బి.రవి, సందీప్, మహేష్, కోటేష్, సతీష్, సైదులు పాల్గొన్నారు.

'సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి'

మిర్యాలగూడ టౌన్: ప్రభుత్వం సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ ఐఎన్‌టీయూసీ అనుబంధ సంఘ నాయకులు పరికె వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక ఎన్ఎస్‌పీ క్యాంపులో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కరువు బత్యాన్ని వెంటనే విడుదల చేయాలన్నారు. ఎన్ఎస్‌పీ క్యాంపులో దీర్ఘకాలికంగా పని చేస్తున్న ఎన్ఎంఆర్‌లను సుప్రీంకోర్టు సూచించిన విధంగా ప్రభుత్వ ఉద్యోగు లుగా గుర్తించాలన్నారు. సమావేశంలో నాగన్న, అంజయ్య, చదంబరరావు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ



పోలీస్ నిఘాలో పట్టణం

వెంకటేశ్వర్‌రెడ్డి, సీఐ, వన్‌టౌన్

ఆంధ్రజ్యోతి : వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఎన్ని విగ్రహాలు ఏర్పాటు చేశారు..?

సీఐ : వన్‌పోలీస్ స్టేషన్ పరిధిలో 182గణేష్ విగ్రహాలను ఉత్సవకమిటీలు ఏర్పాటు చేశాయి. రిజిస్ట్రేషన్ నెంబర్లు కేటా యించడం జరిగింది. ఉత్సవ కమిటీల నుంచి నిమజ్జన తేదీలను తీసుకున్నాం.

ఆంధ్రజ్యోతి : పోలీసు బందోబస్తు ఎలా ఉంది?

సీఐ : గణేష్ ఉత్సవాల సందర్భంగా ఏడు పెట్రోలింగ్ పాయింట్లు, మరో ఏడు చోట్ల పికెటింగ్ ఏర్పాటు చేసి నిరంత నిఘా కొనసాగిస్తున్నాం. ఉదయం, మధ్యాహ్నం, రాత్రివేళల్లో గస్తీ కొనసాగుతోంది.

ఆంధ్రజ్యోతి : ఎక్కడెక్కడ నిమజ్జన ప్రాంతాలు గుర్తించారు..?

సీఐ : పట్టణంలో ఏర్పాటు చేసిన గణ పతి విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు వెంకటాద్రిపాలెం, వేములపల్లి మండలం శెట్టిపాలెం, దామరచర్ల మండలం వాడపల్లి ప్రాంతాల్లో నిమజ్జన పాయింట్లను ఏర్పాటు చేశాం. పోలీసులు గుర్తించిన ప్రాంతాల్లో నిమజ్జన కార్యక్రమాలు చేపట్టాలని సూచి స్తున్నాం. డీజేలు, ఫ్లెక్సీలను నిషేధించాం.

● మిర్యాలగూడ అర్బన్

శిథిలావస్థలో భూసార పరీక్షా కేంద్రం

● గోడలకు పగుళ్లు.. పెచ్చులూడుతున్న పైకప్పు ● ప్రమాదకరంగా భూసారపరీక్షా కేంద్రం



శిథిలావస్థకు చేరిన భూసారపరీక్షా కేంద్ర భవనం

మిర్యాలగూడ అర్బన్ : ఆరు దశాబ్దాల క్రితం వ్యవ సాయ క్షేత్రాల్లోని భూసారాన్ని లెక్కించేదుకు పట్టణంలోని ఎన్నెస్పీ క్యాంపులో భూసార పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణ సమయంలో మిర్యాలగూడ ఓఅండ్ఎం సర్కిల్ పరిధిలో నిర్మించిన ఎన్నెస్పీ క్వార్టర్లలో సీ టైపు క్వార్టర్‌ను భూసార పరీక్ష కేంద్రానికి కేటాయించారు. ప్రస్తుతం ఇది శిథిలావస్థకు చేరింది. ప్రమాదకరమైన ఇదే భవ నంలో అధికారులు భయం..భయంగా తమ విధులను చక్కబె



నాచుపట్టిన కార్యాలయం గోడలు

ట్టాల్సిన పరిస్థితి. కార్యాలయం గోడలకు పగుళ్లు పడటంతో వర్షాలు కురిసినపుడు పగుళ్ల నుంచి నీరు గదుల్లోకి వచ్చి చేరుతోంది. భవనం పైకప్పు పూర్తిగా శిథిలమై పెచ్చులూడి పడుతుండగా, గోడలు నాచుపట్టిపోతున్నాయి. కార్యాలయ ఆవ రణలో ఎటుచూసినా పిచ్చిమొక్కలు, ముళ్లపొదళ్లు దర్శనమిస్తు న్నాయి. దీంతో దోమల వ్యాప్తి అధికమై ఆఫీసులో కూర్చోలేని పరిస్థితి ఉందని, తరచూ అనారోగ్యాల పాలవుతున్నామని సిబ్బంది వాపోతున్నారు. నల్లగొండ, సూర్యాపేట జిల్లాలకు ఉమ్మడి కేంద్రంగా పనిచేస్తున్న కార్యాలయానికి సరిపడ గదులు లేకపోవడంతో మట్టినమూనాలను భద్రపర్చడం ఇబ్బందిగా మారింది. రసాయన పరికరాలు, యంత్రాలను సమకూర్చే దుకు స్థలభావం అధికంగా ఉంది. శిథిలావస్థకు భూసారపరీక్ష కేంద్రం స్థానంలో నూతన భవనం నిర్మించేందుకు జిల్లాస్థాయి అధికారులు రెండేళ్ల క్రితం ప్రభుత్వానికి నివేదిక పంపించారు. కాని నేటికీ నిధుల విడుదల జరగకపోవడంతో నూతన భవన నిర్మాణ పనులు ప్రారంభానికి నోచుకోవడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అన్ని పరికరాలను భద్రపరిచే విధంగా ఉండే భవనాన్ని నిర్మించాలని సిబ్బంది కోరుతున్నారు.

భయపడుతూ విధులు నిర్వహిస్తున్నాం



శిథిలావస్థకు చేరిన భవనంలో విధులు నిర్వహించడం కష్టంగా ఉంది. గోడలకు పగుళ్లు ఏర్పడి వర్షం కురిసిన రోజుల్లో గదుల్లోకి నీరుచేరుతోంది. గదులు సరిపడా లేకపోవడంతో మట్టి నమూనాలను, ల్యాబ్ పరికరాలను భద్రప ర్చడం కష్టంగా ఉంది. పైకప్పు పెచ్చులు ఊడి కిందపడుతు న్నాయి. భయపడుతూ విధులు నిర్వహించాల్సిన పరిస్థితి.

- వి. శాంతినిర్మల, ఏడీఏ

డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలి



వినాయక విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

మిర్యాలగూడ టౌన్ : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగ అభ్యర్థులు ఆశగా ఎదురుచూస్తున్న డీఎస్సీ పరీక్ష నిర్వహణకు నోటిఫికేషన్ విడుదల చేయాలని కోరుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం వినాయకుడి విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో మాదిగ విద్యార్థి సంఘం జిల్లా కమిటీ సభ్యుడు పరంగి సురేష్, బీసీ విద్యార్థి సంఘం నియోజక వర్గ ఇన్‌చార్జి బంటు వెంకటేశ్వర్లు, ఇస్లావత్ సైదానాయక్, దైద రవి, కొండలు, నాగునాయక్ పాల్గొన్నారు.

బీసీ విద్యార్థి సంఘం మండల అధ్యక్షుడిగా అజయ్



నియామకపత్రాన్ని అందజేస్తున్న దృశ్యం

అడవిదేవులపల్లి(దామరచర్ల) : బీసీ విద్యార్థి సంఘం మండల అధ్యక్షుడిగా పసుపులేటి అజయ్‌ని నియమిస్తూ ఆది వారం ఆసంఘం జిల్లా అధ్యక్షుడు అయితగాని జనార్దన్‌గౌడ్ నియామకపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో కంచుకొమ్ముల శ్రీనివాస్, సిద్దు పాల్గొన్నారు.

అప్రమత్తతతో ఆన్‌లైన్ మోసాలకు చెక్

మిర్యాలగూడ : ఆధునిక సాంకేతికతను ఉపయోగిం చుకోవాటంలో అప్రమత్తంగా వ్యవహరించకపోతే ఇబ్బం దులకు గురికావాల్సి వస్తుందని ప్రముఖ వక్త హరి వాలు గొండ అన్నారు. మన మిర్యాలగూడ సామాజిక సంస్థ ఆధ్వర్యంలో పట్టణంలోని మేరెడ్డి రాంచంద్రారెడ్డి గ్రంథాల యంలో ఆదివారం ఆన్‌లైన్ భద్రతావిషయాలపై నెటిజ న్లకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పలు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ సెక్యూరిటీ లింక్స్ ఓపెన్ చేయవద్దని, తరచూ వచ్చే లింక్‌ల జోలికి అస్సలు వెళ్లొద్దని నెటిజన్లకు సూచిం చారు. తమకు అవసరమైన యాప్స్‌ను ప్లేస్టోర్ నుంచే డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. ఆఫర్లంటూ ఊదరగొట్టే ప్రచారాలను నమ్మవద్దని, ఆన్‌లైన్ మార్కెటింగ్‌పై పూర్తి స్థాయి పరిజ్ఞానం లేనిదే కార్డ్‌లను వినియోగించి కొను గోలు చేయొద్దన్నారు. చిన్నపిల్లలకు, విద్యార్థులకు స్మార్ట్ ఫోన్లు అందుబాటులో ఉంచితే చదువుపై శ్రద్ధ తగ్గే అవ కాశముందన్నారు. అనంతరం పలు అంశాలపై పవర్



పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌తో అవగాహన కల్పిస్తున్న హరి

పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సామాజికమాధ్యమ విని యోగదారులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంఎం సభ్యుడు హెన్రీమోసెస్, రాము లమువరపు, చెల మల్ల సందీపారెడ్డి, మల్లంపాటి శోభ, రమేష్, రవి తదిత రులు పాల్గొన్నారు.

విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వం



సమావేశంలో మాట్లాడుతున్న కృష్ణ

మిర్యాలగూడ టౌన్ : రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తోందని తెలంగాణ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్య క్షుడు కృష్ణ మాదిగ అన్నారు. ఆదివారం స్థానిక ఆర్అండ్‌బీ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 4632 పాఠశాలలను మూసివేయడానికి ప్రభుత్వం కుట్రపన్నుతుందన్నారు.

టీఎస్‌యూ ఆధ్వర్యంలో నియోజకవర్గ కమిటీ ఎన్నిక

టీఎస్‌యూ నియోజకవర్గ కమిటీని ఆదివారం ఎన్నుకు న్నట్లు కృష్ణమాదిగ తెలిపారు. నియోజకవర్గ అధ్యక్షుడిగా చిత్రం సన్ని, పట్టణ కార్యదర్శు లుగా మస్తాన్, మహేష్ పగిల్లాలను ఎన్నుకు న్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కోఆర్డినేటర్ రామ చంద్రు, జిల్లా అధ్యక్షుడు లింగంపల్లి నవీన్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొండేటి మురళి పాల్గొన్నారు.

కూరగాయల ధరలు

కిలోకు : టమాట రూ.70, వంకాయ 30, పచ్చిమిర్చి 70, బెండ 40, దొండ 20, దోసకాయ20, బీర 40, చిక్కుడు40, గోకర 30,ఆలుగడ్డ20, చామగడ్డ 40, ఉల్లిగడ్డ14, కీర40, క్యారెట్80, బీట్‌రూట్ 60.

మాంసం ధరలు (కిలోకు)

మటన్ కేజీ ధర - రూ.460
చికెన్ కేజీ ధర - రూ.140

గ్యాస్ సమాచారం

ఇండేన్: ఆన్‌లైన్‌లో బుకింగ్ చేసు కున్న వెంటనే గ్యాస్ సరఫరా చేస్తారు.
ఫోన్ నెం : 9848824365

హెచ్‌పీ: ఆన్‌లైన్‌లో బుకింగ్ చేసు కున్న వెంటనే గ్యాస్ సరఫరా చేస్తారు.
ఫోన్ నెం : 9666023456

సినిమాలు

రాఘవ	జయ జానకి నాయక
శ్రీనివాస	ఫిదా
వెంకటేశ్వర	నేనే రాజు నేనేమంత్రి

● మిర్యాలగూడ టౌన్

భూ దందా..



- డిండిలో సర్కారు మిగులు భూముల హాం ఫట్
- అక్రమంగా మడిగెల నిర్మాణం
- ఇళ్లు లేకున్నా పాత నంబర్లతో మాయ
- ందలాది ఎకరాలు అన్యాక్రాంతం
- నిబంధనలకు విరుద్ధంగా రిజిస్ట్రేషన్లు
- ఐబీ, రెవెన్యూ శాఖల మధ్య సమన్వయ లోపం

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి - నల్లగొండ)

దేవరకొండ నియోజకవర్గంలోని డిండి మండలంలో వందలాది ఎకరాల ప్రభుత్వ భూమి అన్యాక్రాంతమైంది. నీటి పారుదల శాఖ ఆధీనంలో ఉన్న భూములు అక్రమార్కుల చేతిలో చిక్కాయి. దీనికి తోడు స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖలో నిబంధనలకు విరుద్ధంగా అక్రమ డాక్యుమెంట్లకు చట్టబద్ధత కల్పిస్తుండటంతో అక్రమార్కులకు వరంగా మారింది. కోట్ల రూపాయల విలువ చేసే భూములను మధ్య దళారులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు కబ్జా చేస్తున్నప్పటికీ నీటి పారుదల అధికారులతో పాటు రెవెన్యూ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ రెండు శాఖల్లో కొంతమంది అధికారులు, ఉద్యోగులకు ముడుపులు ముట్టటం వల్లనే ప్రభుత్వ భూములు పరాయి వ్యక్తుల పాలవుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.

ఇళ్లు లేకున్నా హౌస్ నంబర్లు..

ప్రభుత్వ భూములను కబ్జా చేసిన భూ అక్రమ దారులు ఆ భూముల్లో గతంలో ఇళ్లు ఉన్నట్లుగా హౌస్ నంబర్లు సృష్టించడం గమనార్హం. హౌస్ నంబర్లు డిండిలో ఉన్న పలు ఇళ్లకు చెందిన పాత నంబర్లనే చూపించటం చూస్తుంటే అక్రమార్కులు ఏ విధంగా భూ కబ్జాలకు పాల్పడుతున్నారనేది తెలుస్తోంది. అసలు ఆ స్థలాల్లో ఇళ్ల ఉన్న దాఖలాలే లేకపోవడం గమనార్హం. అయితే పాత నంబర్ల ద్వారా ఆ స్థలాల్లో ఇళ్లు కట్టుకోవటానికి దళారులు పన్నాగాలు పన్నుతున్నారు. నీటి పారుదల, ఐబీ శాఖల మధ్య సమన్వయ లోపం వల్ల ప్రభుత్వ భూములు అన్యాక్రాంతమవుతున్నాయి. సర్వే నంబర్లను మార్చి రిజిస్ట్రేషన్ చేసుకుంటున్నప్పటికీ సదరు శాఖ అధికారుల పరిశీలించకుండానే అక్రమార్కులకు సహకరించటం ఆందోళన కలిగిస్తుంది. పెద్ద ఎత్తున ముడుపులు ముడుతున్నందునే ఈ భూ దందా యధేచ్ఛగా సాగుతున్నట్లు స్పష్టమవుతుంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని అక్రమార్కుల చేతుల్లో ఉన్న కోట్లాది రూపాయల భూములను స్వాధీనం చేసుకోవాల్సిన అవసరమెంతైనా ఉంది. ఈ భూ ఆక్రమణలపై స్థానికులు కొందరు ముఖ్యమంత్రి కేసీఆర్, భారీ నీటి పారుదల శాఖ మంత్రి హరీష్ రావు దృష్టికి తీసుకోవాలని యోచిస్తున్నట్లు సమాచారం. నీటిపారుదల, రెవెన్యూ అధికారులపై కూడా ఫిర్యాదు చేయనున్నట్లు తెలిసింది.

మిగులు భూముల్లో కబ్జా..

1942సంవత్సరంలో అప్పటి నిజాం ప్రభుత్వం డిండి ప్రాజెక్టు నిర్మాణం కోసం 3 వేల 944 ఎకరాల భూమిని రైతుల నుంచి సేకరించింది. ప్రాజెక్టు నిర్మాణం కోసం భూమిని వినియోగించుకోగా మరికొంత భూమి మిగిలి పోయింది. నిజాం కాలంలో రైతులకు భూ పరిహారాన్ని కూడా ఇచ్చినప్పటికీ ఆ రైతుల పేర్లను పూర్తిగా రికార్డుల నుంచి తొలగించలేదు. కొంతమంది పేర్లు తప్పించినప్పటికీ చాలా మంది పేర్లు రికార్డుల్లో ఉన్నాయి. అయితే ఆ తర్వాత రాను రాను కొంతమంది రెవెన్యూ అధికారులు, ఐబీ శాఖ అధికారుల సహకారంతో చాలామంది తిరిగి పాస్ పుస్తకాలు పొందారు. క్రమ క్రమంగా ప్రభుత్వ భూములన్నీ ఒకరిపై ఒకరు మార్చుకోవడం, అక్రమంగా విక్రయం చేయడం చేశారు. ఇక ఉమ్మడి జిల్లాకు రిజ్వీ కలెక్టర్‌గా పని చేసిన సమయంలో ఈ భూ భాగోతం తెర పైకి వచ్చింది. అప్పటి కలెక్టర్ ఆదేశం మేరకు రెవెన్యూ అధికారులు సర్వే చేసి ఆన్‌లైన్‌లో నీటి పారుదల శాఖ పేరు మీద మార్చారు. అయినా ఈ భూముల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారం ఆగలేదు.

అక్రమంగా మడిగెల నిర్మాణం..

డిండిలోని శ్రీశైలం-హైదరాబాద్ రహదారిపై నీటి పారుదల శాఖకు చెందిన ప్రభుత్వ భూముల్లో పెద్ద ఎత్తున మడిగెల నిర్మాణం జరిగింది. ఈ భూములను గతంలో డిండి గ్రామ పంచాయతీకి పాలక వర్గంగా పని చేస్తున్న ప్రజా ప్రతినిధులు గ్రామ కంఠం భూముల పేరిట తీర్మానాలు చేసి అక్రమార్కులకు విక్రయించారు. అప్పట్లో డీపీఓ, డీఎల్‌పీలో అనుమతులతో పాటు ఎటువంటి పత్రికా ప్రకటనలు కూడా జారీ చేయకుండా నిబంధనలకు విరుద్ధంగా విక్రయించారు. ప్రస్తుతం ఒక్కో మడిగ ధర రూ.18లక్షల నుంచి రూ.20 లక్షల వరకు పలకడం విశేషం.ఈ మడిగెలను 119, 212 సర్వే నంబర్లలో ఉన్నట్లుగా చూపించి దేవరకొండ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో నిబంధనలకు విరుద్ధంగా రిజిస్ట్రేషనన్లు చేయించుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. దీనికి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలోని కొందరు డాక్యుమెంట్ రైటర్లు, దళారులు, ఉద్యోగులు సహకరించినట్లు ఆరోపణలున్నాయి.

ప్రభుత్వానికి సద్బుద్ధి ప్రసాదించాలి

వినాయకుడి విగ్రహానికి వినతి



గణేశుడి విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న నిరుద్యోగులు

నల్లగొండ విద్య: ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేసే విధంగా ప్రభుత్వానికి సద్బుద్ధిని ప్రసాదించాలని నిరుద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలోని రామగిరి సెంటర్‌లో ఉన్న వినాయకుడి విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నిరుద్యోగ జేఏసీ చైర్మన్ పాల్వాయి రవి, జిల్లా అధ్యక్షుడు నీలకంఠం రవి మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో జరిగిన అన్యాయాలపై ఎంతో మంది విద్యార్థులు, నిరుద్యోగులు ప్రత్యేక రాష్ట్రం కోసం బలిదానం చేసుకుంటే, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన ప్రభుత్వం విద్యార్థులను, నిరుద్యోగులను పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు. టీఎస్‌పీఎస్సీ ద్వారానే ఉద్యోగాల భర్తీని చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు వరప్రసాద్, బొడ్డు శివ, శ్యాంసుందర్, శంకర్, శ్రీకాంత్, మధు, శ్రీను, సతీష్, రాంబాబు పాల్గొన్నారు.

గొర్రెల యూనిట్లు అమ్మితే కఠిన చర్యలు

నల్లగొండ టౌన్: ప్రభుత్వం పంపిణీ చేసిన గొర్రెల యూనిట్లను ఎవరైనా అమ్మినట్లైతే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ సిహెచ్.రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న గొర్రెల పంపిణీ కార్యక్రమం జిల్లాలో పురోగతిలో ఉందని, ఇప్పటి వరకు 116 గ్రామాల్లో 3,200 గొర్రెలను పంపిణీ చేయటం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం పంపిణీ చేసిన గొర్రెలకు నట్టల మందులు, టీకాలు వేస్తామనితెలిపారు. ప్రభుత్వం పంపిణీ చేసిన గొర్రెలను అమ్మకుండా ఉండేందుకు కలెక్టర్ ఆదేశాల మేరకు పలు చర్యలు తీసుకున్నామని, ఇందుకోసం నిఘా కమిటీలను కూడా ఏర్పాటు చేశామని తెలిపారు. ఎక్కడైనా ఎవరైనా ప్రభుత్వ గొర్రెలను విక్రయించినట్లు తెలిస్తే కమిటీ దృష్టికి తీసుకు రావాలని కోరారు.

సంఘమే శక్తి, అంతా ఐక్యంగా ఉండాలి

- తెలంగాణ టెక్స్‌టైల్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రకాష్



ప్రమాణస్వీకారం చేస్తున్న కార్యవర్గం

నల్లగొండ టౌన్: సంఘమే శక్తి, సంఘమే యుక్తి, సంఘమే భుక్తిగా భావిస్తూ అంతా ఐక్యంగా ఉండి సభ్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలంగాణ, ఆంధ్ర ఫెడరేషన్ ఆఫ్ టెక్స్‌టైల్స్ రాష్ట్ర అధ్యక్షుడు అమ్మనబోలు ప్రకాష్, బి.మల్లికార్జున్ రెడ్డి కోరారు. ది నల్లగొండ జిల్లా క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని ఆదివారం స్థానిక స్టే ఇన్ హోటల్‌లో నిర్వహించారు. కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వస్త్రాల వ్యాపారంపై జీఎస్‌టీ సడలింపుపై ప్రభుత్వంతో చర్చించామని, ఈ విషయంలో ప్రభుత్వం వెసులుబాటు కల్పించేంత వరకు కృషి చేస్తామన్నారు. తమ పోరాటాల ఫలితంగానే గతంలో ప్రభుత్వం వ్యాట్‌ను వస్త్ర వ్యాపారులపై ఎత్తి వేశారని పేర్కొన్నారు. జిల్లా నూతన అధ్యక్షుడు గట్టు శ్యాంసుందర్ మాట్లాడుతూ వస్త్ర వ్యాపారుల మధ్య సుహృద్భావ పరిస్థితులు ఏర్పరచటానికి, ఆరోగ్యకరమైన వాతావరణం నెలకొల్పటానికి శక్తి మేరకు కృషి చేస్తానన్నారు. వ్యాపారులందరినీ ఐక్యంగా ఉంచుతూ సమస్యల పట్ల ఎప్పటికప్పుడు స్పందిస్తామన్నారు. జీఎస్‌టీ విషయంలో వ్యాపారులకేమైనా సందేహాలున్నట్లేతై వాటిని తీర్చేందుకు తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ ఉమ్మడి జిల్లాల కన్వీనర్ గండూరి శంకర్, సూర్యాపేట అధ్యక్షుడు కర్నాటి సురేందర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంతోష్ చోకాని, బీజేపీ శ్రీనివాస్, కార్యదర్శి ఎన్.సంగమేశ్వర్, కోశాధికారి ఈశ్వరప్ప, బెల్లంపల్లి రామచంద్రరావు, జిల్లా నూతన కార్యదర్శి జెల్లా గణేష్,, కోశాధికారి చెరుపల్లి నవీన్,, ఉపాధ్యక్షుడు నీలా మోహన్‌రావు, నాళ్ళ వెంకటేశ్వర్లు, రాపోలు నాగభూషణం, కైరంకొండ కిషన్, కాచం వెంకటేశ్వర్లు, వనం శ్రీనివాసులు, మిర్యాల పర్వతాలు, సహాయ కార్యదర్శులు పెండెం అంజనేయులు, నీలా చంద్రశేఖర్, శివకోటి యాదయ్య, పెండెం వీరాంజనేయులు, కర్నాటి శివనారాయణ, వనం సుదర్శన్, తిరందాసు ఆంజనేయులు, సభ్యులు చీదళ్ళ మాణిక్యం, గుడిపాటి కృష్ణ, చిట్టిపోలు వెంకటేశ్వర్లు, రావిరాల వెంకటేశ్వర్లు, గార్లపాటి శ్రీనివాస్, ఆదిమూలం సూర్యం, కర్నాటి శ్రీరంగం, గుర్రం శ్రీరాములు పాల్గొన్నారు.

సీపీఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలి



ర్యాలీలో పాల్గొన్న ఉపాధ్యాయులు

నల్లగొండ విద్య: కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని ప్రభుత్వం వెంటనే రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ఉపాధ్యాయ సంఘాల సంయుక్త కార్యాచరణ సమితి(జాక్టో) రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు మారెడ్డి అంజిరెడ్డి డిమాండ్ చేశారు. జాక్టో ఆధ్వర్యంలో ఆదివారం సీపీఎస్ విదానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ బైక్ ర్యాలీ నిర్వహించారు. డీఈఓ కార్యాలయం నుంచి ర్యాలీ నిర్వహించారు. అనంతరం జయశంకర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో నాయకులు వంటెద్దు భిక్షం రెడ్డి, వీరరాఘవులు, బుచ్చిరాములు, ప్రభాకర్, చంద్రశేకర్ రావు, శంకర్, కంకణాల లింగారెడ్డి, ఘనపురం భీమయ్య, యూసుఫొద్దీన్, ఉపేందర్, మల్లికార్జున్, నరెందర్‌రెడ్డి, యాదగిరి, మంజులాదేవి, లత పాల్గొన్నారు.

మినీ లోకం



మంచి మాట

నీ వెనుక
ఏముంది..
ముందేముంది..
అనేది నీకనవసరం
నీలో ఏముంది
అనేది ముఖ్యం.



● స్వామి వివేకానంద

సమాచారం

నేడు టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో

కలెక్టరేట్ ఎదుట ధర్నా

నల్లగొండ విద్య: కేజీబీవీల్లోని ఉద్యోగుల సమస్యల పరిష్కరించాలని సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్నట్లు టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాజశేకర్‌రెడ్డి, ఎడ్ల సైదులు, కోశాధికారి పెరుమాళ్ల వెంకటేశం, సీహెచ్.రవీందర్ ఓ సంయుక్త ప్రకటనలో తెలిపారు. పదో పీఆర్‌సీ ఆధారంగా జీతాలు చెల్లించాలని, ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు వర్తించే సెలవులను వర్తింప జేయాలని అన్నారు. ఈ ధర్నాకు ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ముగిసిన రాష్ట్ర స్థాయి రూరల్ ఒలింపిక్ క్రీడలు

నల్లగొండ స్పోర్ట్స్: జిల్లా కేంద్రంలోని డాన్ బాస్కో అకాడమిలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి రూరల్ ఒలింపిక్ క్రీడలు ఆదివారం రాత్రి ముగిశాయి. ఈ టోర్నమెంటులో కబడ్డీ, వాలీబాల్, క్రికెట్, ఖోఖో, అథ్లెటిక్స్ వంటి విభాగాల్లో విద్యార్థినీ విద్యార్థులు పోటీ పడ్డారు. ప్రతిభ కనబర్చి గెలుపొందిన క్రీడాకారులకు మెడల్స్, సర్టిఫికెట్లు అందజేశారు. ముగింపు కార్యక్రమానికి బీజేపీ జిల్లా అధ్యక్షుడు నూకల నరసింహారెడ్డి, అల్లం ప్రభాకర్, ఫాదర్ బాలశౌరి రెడ్డి, తరుణ్ రెడ్డి పాల్గొని క్రీడాకారులకు బహుమతులు అందజేశారు.

29, 30 తేదీల్లో..

మునిసిపల్ కార్మికుల సమ్మె

పానగల్: జీహెచ్‌ఎంసీ కార్మికులతో సమానంగా మున్సిపల్ కార్మికులకు వేతనాలు ఇవ్వాలని ఈనెల 29,30 తేదీల్లో మునిసిపల్ కార్మికులు సమ్మె నిర్వహించనున్నట్లు సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎండీ సలీం, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి గండమళ్ల శ్రీనివాస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్మికుల అధిక సంఖ్యలో హాజరై సమ్మెను విజయవంతం చేయాలని కోరారు.



లక్ష్మణ్ ఎ/సి - వరంగల్	జయశ్రీ - నర్సంపేట్	వెంకటేశ్వర- జోగిపేట్
నర్తకి ఎ/సి - ఖమ్మం	సుజన ఎ/సి - చిట్యాల	సాయిరాం - రామయంపేట్
కళాంజలి - ఇల్లందు	శ్రీనివాస - పెద్దపల్లి	శ్రీనివాస - హుజూర్‌నగర్
మమత - కరీంనగర్	అంజిరెడ్డి - చౌటుప్పల్	వెంకట్రామ - నేరేడుచర్ల
బాలాజీ - మహబూబ్‌నగర్	లక్ష్మి ఎ/సి - మెట్‌పల్లి	శ్రీనివాస - కడ్తాల్
వెంకటేశ్వర - కోదాడ	లక్ష్మి ఎ/సి - కోరుట్ల	కమల ఎ/సి - భైంసా
SVC దేవి - జనగాం	అచ్చిరెడ్డి - హాలియా	బాలాజీ ఎ/సి - చేర్యాల



సుదర్శన 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.15,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

PRASADS 11.30,5.00,8.15	TIVOLI 11.00,10.00PM	ASIAN - అత్తాపూర్ 1.30PM
PVR - మాదాపూర్ 1.00,7.25	- కొంపల్లి 1.50,7.40PM	ASIAN - కాప్రా 1.40,7.30
PVR - బంజారాహిల్స్ 4.00PM	మీరజ్ - దిల్‌సుఖ్‌నగర్ 4.40PM	ASIAN - దిల్‌సుఖ్‌నగర్ 2.00,6.00
PVR - పంజాగుట్ట 11.00AM, 7.15PM	ASIAN - ఉప్పల్ 1.45,7.45	- ఎల్‌బినగర్ 2.00,7.30
PVR - కూకట్‌పల్లి 11.00,7.45,10.30	ఇసిఐఎల్ - 2.15,9.15	- మియాపూర్ 2.30PM
ఎ/సి - అమీర్‌పేట్ 7.30PM	INOX - బంజారహిల్స్ 2.25,7.25	ASIAN - హన్మకొండ - 4.50PM
Cinépolis ఎ/సి - కూకట్‌పల్లి 4.50PM	INOX ఎంపి - కాచిగూడ 4.20PM	GEETHA ASIAN నిజామాబాద్ - 4.40PM
Cinépolis - మల్కాజ్‌గిరి 4.40PM	ASIAN - కూకట్‌పల్లి 7.30PM	ఎస్2 సినిమాస్ - 2.05,7.35

లక్ష్మీకళా సినీప్రైడ్ - మూసాపేట్ 11.30,2.30,6.15	జ్యోతి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
విశ్వనాథ్ - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45	శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15	సుష్మ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00	మహేశ్వరి- మహేశ్వరం 11.00,2.00,6.00,9.00

SVC ప్రతిమ 70 ఎ/సి - కరీంనగర్ | SVC రామకృష్ణ - షాద్‌నగర్

వరంగల్
రామ్ ఎ/సి - వరంగల్
అమృత - హన్మకొండ
జయశ్రీ ఎ/సి - నర్సంపేట్

ఖమ్మం
వినోద ఎ/సి - ఖమ్మం
దుర్గా ఎ/సి - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
బాలాజీ ఎ/సి - సత్తుపల్లి
సీతారామా - మణుగూరు

కరీంనగర్
తిరందాజ్ - కరీంనగర్
న్యూఅశోక - గోదావరిఖని
బాలాజీ ఎ/సి - జగిత్యాల

నిజామాబాద్
విజయ ఎ/సి - నిజామాబాద్
ప్రియా ఎ/సి - కామారెడ్డి
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
వెంకటేశ్వర - బోధన్

మహబూబ్‌నగర్
తిరుమల కాంప్లెక్స్ - మహబూబ్‌నగర్
శ్రీనివాస ఎ/సి - వనపర్తి
వెంకటేశ్వర - గద్వాల్
బాబా - నారాయణ్‌పేట్
శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల
పరమేశ్వరి - కొత్తకోట

నల్గొండ
తిరుమల ఎ/సి- నల్గొండ
శ్రీనివాస - మిర్యాలగూడ
తిరుమల - సూర్యాపేట్
వసుంధర - భువనగిరి


రంగ ఎ/సి - కోదాడ

ఆదిలాబాద్
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ ఎ/సి - నిర్మల్

మెదక్
సీతారామ ఎ/సి- సిద్దిపేట
రుక్మిణి ఎ/సి - సంగారెడ్డి
మోహన్ -జహీరాబాద్

రంగారెడ్డి
లక్ష్మి ఎ/సి - తాండూర్
భవాని ఎ/సి - పరిగి

RAGHUVARAN IS BACK
నేడే చూడండి




సప్తగిరి 70 ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

రాఘవేంద్ర 35 ఎ/సి - మల్కాజ్‌గిరి 11.15,2.15
కుమార్ - కాచిగూడ 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.15,2.15,6.15,9.00
సంతోష్ - అబిడ్స్ 11.30,2.30,6.15,9.15
అంబ - మెహిదీపట్నం 11.30,2.30,6.30,9.30
విజేత - బోరబండ 11.00,2.00,6.00,9.00
SVC మహాలక్ష్మి - కొత్తపేట్ 11.00,2.00,6.00,9.00
శారద 70 ఎంఎం ఎ/సి - కాప్రా 6.00,9.00
SV సినీస్క్వేర్ - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
సెన్సేషన్ సన్‌షైన్ ఎ/సి - ఖైరతాబాద్ 6.00PM
సెన్సేషన్ ఇస్నోమ్నియ ఎ/సి - ఖైరతాబాద్ 2.15 PM
నర్తకి 70 ఎ/సి - అల్వాల్ 11.15,2.15,6.15,9.15
ఆరాధన 70 ఎంఎం ఎ/సి - తార్నాక 6.00,9.00

మూసాపేట్ 11.00,2.30,9.30	ఎ/సి - శామీర్‌పేట్ 11.00,7.20
ASIAN ఉప్పల్ 10.30,7.30,10.30	Cinépolis ఎ/సి - కూకట్‌పల్లి 12.00,5.00
ASIAN కూకట్‌పల్లి 10.00,7.40PM	Cinépolis - మల్కాజ్‌గిరి 11.00,5.05PM
ASIAN ఎ/సి - అత్తాపూర్ 10.30,7.40	Cinépolis అత్తాపూర్ 11.00,5.05PM
ASIAN రాధిక ఎ/సి - కాప్రా 7.35PM	TIVOLI ఎ/సి - సికింద్రాబాద్ 2.00PM
ASIAN ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 6.00PM	Cine Planet కొంపల్లి 10.30,7.30,10.40
ASIAN ఎ/సి - చింతల్ 2.30 PM	ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.30,7.35 PM
PRASADS ఎన్.టి.ఆర్ గార్డెన్ 12.30,8.15	కాటేదాన్11.00,2.00,6.00,9.00
PVR ఎ/సి - మాదాపూర్ 11.00,7.45	ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 2.15 PM
PVR ఎ/సి - బంజారాహిల్స్ 1.00,11.00	ఎ/సి - మియాపూర్ 2.30,6.00
PVR ఎ/సి - పంజాగుట్ట 12.00,7.45PM	ఎ/సి - ఎల్.బి.నగర్ 1.30,10.30
PVR కూకట్‌పల్లి 10.45,3.50,10.40	ASIAN హన్మకొండ 10.25,7.40PM
INOX బంజారాహిల్స్ 11.00,7.40PM	GEETHA ASIAN నిజామాబాద్ 1030,7.35,10.40
INOX ఎ/సి - కాచిగూడ 11.20,7.15PM	ప్రతీమ ఎ/సి - కరీంనగర్
ఎ/సి - అమీర్‌పేట్11.00,7.30	ఎస్2 సినిమాస్ - వరంగల్

తిరుమల - కరీంనగర్	సాగర్ డీలక్స్ - మెదక్	సాయిరాం - పోచంపల్లి
ప్రతిమ - కరీంనగర్	సంతోష్ - రామాయంపేట	వెంకటలక్ష్మి ఎ/సి - చర్ల
దుర్గ ఎ/సి - జగిత్యాల	అశోక ఎ/సి - కల్వకుర్తి	వెంకటేశ్వర - తిరుమలగిరి
శ్రీనివాస - గోదావరిఖని	అలంకార్ - సూర్యాపేట్	వెంకటేశ్వర - మరిపెడ
ఆదిత్య ఎ/సి - ఖమ్మం	వెంకట్రామ - వరంగల్	GLOBAL CINEMAS
పరమేశ్వరి - కొత్తగూడెం	సాంబవి ఎ/సి - కాజీపేట్	
వేణుగోపాల్ - పాల్వంచ	సంతోష్ - రామాయంపేట్	

సెప్టెంబర్ 1న బ్రహ్మాండమైన విడుదల



PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్	మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్	లక్ష్మీకళ - మూసాపేట్
PVR సెంట్రల్ మాల్ ఎ/సి - పంజాగుట్ట	ASIAN జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
PVR ఫోరం మాల్ ఎ/సి - కూకట్‌పల్లి	ASIAN ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
Cinépolis మంజీరా మాల్ ఎ/సి - కూకట్‌పల్లి	ASIAN రాధిక ఎ/సి - కాప్రా
Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి	ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్	Cinetown సినీటౌన్ - మియాపూర్
INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
INOX ఎం.పి మాల్ ఎ/సి - కాచిగూడ	ASIAN షా షహెన్‌షా - చింతల్
బిగ్‌సినిమాస్ ఎ/సి - అమీర్‌పేట్	ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
లియోనియో ఎ/సి - శామీర్‌పేట్	GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
TIVOLI కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్	INDRA స్వప్నమాల్ ఎ/సి - బీదర్
Cine Planet మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి	

మరియు మీ అభిమాన థియేటర్లలో | **INDRA FILMS RELEASE**

కన్నడ కంఠీరవ డా॥ రాజ్‌కుమార్ మేనల్లుడు నటించిన భారీ చిత్రం

సెప్టెంబర్ 1న బ్రహ్మాండమైన విడుదల



అంజలి 70 ఎంఎం ఎ/సి - సికింద్రాబాద్

PRASADS - ఎన్.టి.ఆర్ గార్డెన్	Cinépolis CCPL - మల్కాజ్‌గిరి	ASIAN రాధిక ఎ/సి - కాప్రా
PVR ఎ/సి - మాదాపూర్	Cinépolis ఎ/సి - అత్తాపూర్	ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
PVR ఎ/సి - బంజారాహిల్స్	TIVOLI - సికింద్రాబాద్	సినీటౌన్ - మియాపూర్
PVR ఎ/సి - పంజాగుట్ట	Cine Planet ఎ/సి - కొంపల్లి	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
PVR ఎ/సి - కూకట్‌పల్లి	మీరజ్ - దిల్‌సుఖ్‌నగర్	షా షహెన్‌షా - చింతల్
INOX - బంజారాహిల్స్	ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్	శ్రీదేవిమాల్ - హన్మకొండ
INOX ఎ/సి - కాచిగూడ	ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్	GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
ఎ/సి - అమీర్‌పేట్	లక్ష్మీకళ - మూసాపేట్	ప్రతీమ - కరీంనగర్
ఎ/సి - శామీర్‌పేట్	ASIAN జిపిఆర్ - కూకట్‌పల్లి	ఎస్2 ఎ/సి - వరంగల్
Cinépolis ఎ/సి - కూకట్‌పల్లి	ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్	

మరియు మీ అభిమాన థియేటర్లలో | శ్రీ రాజేశ్వరి ఫిలిమ్స్ - 9030161717, 9912233279

పరిహారంపై.. మల్లగుల్లాలు

చౌటుప్పల్ రెవెన్యూ డివిజన్‌లో కాళేశ్వరం ప్రాజెక్టు సాగునీటి ప్రాజెక్టు భూసేకరణకు పరిహారం ఖరారు చేయడంలో అధికారయంత్రాంగం నిమగ్నమైంది. రెవెన్యూ, నీటి పారుదల శాఖాధికారులు ఉమ్మడిగా గ్రామ సభలు నిర్వహిస్తూ రైతులను ఒప్పించే పనిలో పడ్డారు. మార్కెట్ ధరకు ప్రభుత్వం చెల్లించే నష్టపరిహారానికి వ్యత్యాసం ఎక్కువగా ఉండడంతో కొన్ని గ్రామాల రైతులు భూములను ఇచ్చేందుకు విముఖత చూపిస్తున్నారు. అధికారులు రైతుల అభ్యంతరాలను సైతం పరిగణనలోకి తీసుకుంటూ గోదావరి జలాల ప్రాముఖ్యం, కాళేశ్వరం ప్రాజెక్టుతో సాగునీటి వనరుల పెంపు వంటి విషయాలను వారికి వివరించి ఒప్పించే ప్రయత్నం చేస్తున్నారు.

- చౌటుప్పల్ టౌన్



రెవెన్యూడివిజన్ పరిధిలో 12రెవెన్యూ గ్రామాల నుంచి ప్రాజెక్టుకు 875.33ఎకరాల భూమిని 123జీవో క్రింద భూసేకరణ చేయాల్సి ఉంది. అందులో రెండుగ్రామాల్లోని 111.19ఎకరాల భూమికి రైతుల నుంచి ఒప్పందం తీసుకున్నారు. మిగిలిన 10 గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి రైతుల భూములకు ధరలు ఖరారు చేయనున్నారు.

పరిహారం ఖరారులో అధికారులు..

కాళేశ్వరం ప్రాజెక్టుకు అవసరమైన 875.33ఎకరాల భూమిని సర్వే చేసిన అధికారులు పరిహారం ఖరారు రైతులతో గ్రామ సభలు నిర్వహిస్తున్నారు. చౌటుప్పల్ ఆర్డీవో ఎస్.సూరజ్‌కుమార్, ప్రాజెక్ట్ ప్రత్యేక అధికారులు హైదరాబాద్ (నీటి పారుదల శాఖ ఈఈ), శారద(నీటి పారుదల శాఖ డీఈ) భూసేకరణ, రైతులకు చెల్లించే నష్టపరిహారం ఖరారు చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. వలిగొండ మండలం పహిల్వాన్‌పురంలో ఎకరాకు 6.10 లక్షలు ఖరారు చేశారు. అదే విధంగా చౌటుప్పల్ మండలం నేలపట్ల గ్రామంలో ఎకరాకు రూ.6.75లక్షలు నిర్ణయించారు. ఈ మేరకు ఆయా గ్రామాల రైతులతో ఒప్పందాలు కుదుర్చుకున్నారు. వలిగొండ మండలం సంగెం, వర్కట్‌పల్లి, చౌటుప్పల్ మండలం జైకేసారం, భూదాన్ పోచంపల్లి మండలం దర్మారెడ్డిపల్లి గ్రామాల్లో ఒకటి, రెండు పర్యాయాలు గ్రామసభలు నిర్వహించారు. కానీ నష్టపరిహారం చెల్లింపులో తేడా ఎక్కువగా ఉండడంతో రైతులు అంగీకరించలేదు. రామన్నపేట, వెల్లంకి, సిరిపురం, లింగోజీగూడ, పంతంగి గ్రామాల్లో గ్రామ సభల నిర్వహణకు అధికార యంత్రాంగం సన్నాహాలు చేస్తోంది. వలిగొండ మండలం టేకుల సోమారం గ్రామంలో ఒక గోదాం యజమాని హైకోర్టుకు వెళ్లడంతో అక్కడ భూసేకరణకు కొంత అంతరాయం ఏర్పడింది. మూసీ నదిపై గోదావరి జలాల ప్రవహం కోసం గొల్లెపల్లి- దర్మారెడ్డి గ్రామాల మధ్య ఓవర్‌హెడ్ సొరంగ మార్గాన్ని నిర్మించారు. ఈ సొరంగ మార్గం వరకు గ్రావెల్ కాల్వను ఆదేశాయిలో నిర్మించారు. ఈ పనులన్ని గత ప్రభుత్వ హయాంలో జరిగాయి.

వ్యతిరేకిస్తున్న సంగెం రైతులు...

ఎంతో విలువైన పంట భూములను ఇచ్చేందుకు సంగెం రైతులు వ్యతిరేకిస్తున్నారు. పైపులైన్లు వేసుకొని అభివృద్ధి పరుచుకున్న పంట పొలాలను తీసుకోవడంపై రైతుల్లో ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఎకరం 15 నుంచి రూ.20లక్షల విలువైన తరిపొలాలను కేవలం రూ.6లక్షలకే ఇవ్వాలని ప్రభుత్వం అడగడం అన్యాయమని వాపోతున్నారు. కాగా, ఒకటి, రెండు రోజులలో సంగెం రైతులతో అధికారులు సమావేశమై భూములకు చెల్లించే నష్టపరిహారాన్ని నిర్ణయించనున్నారు.

కాళేశ్వరం ప్రాజెక్టుకు సేకరించనున్న భూముల వివరాలు

మండలం	గ్రామం	విస్తీర్ణం (ఎకరాల్లో)
వలిగొండ	పహిల్వాన్‌పురం	82-32
	టేకులసోమారం	6-06
	సంగెం	74-04
	వర్కట్‌పల్లి	49-20
భూదాన్‌పోచంపల్లి	దర్మారెడ్డిపల్లి	13-12
చౌటుప్పల్	నేలపట్ల	105-14
	జైకేసారం	90-22
	పంతంగి	101-36
	లింగోజిగూడ	41-13
రామన్నపేట	వెల్లంకి	157-10
	సిరిపురం	73-06
	రామన్నపేట	80-21

మార్కెట్ ధర ప్రకారం నష్టపరిహారం చెల్లించాలి...



సంగెం గ్రామంలోని రైతుల నుంచి ప్రాజెక్టుకు సేకరించనున్న వ్యవసాయ భూములకు ప్రస్తుత మార్కెట్ ధర ప్రకారం నష్టపరిహారం చెలించాలి. ప్రస్తుతం సంగెం ప్రాంతంలో ఎకరాకు 15నుంచి రూ.20లక్షల ధర పలుకుతోంది. మార్కెట్ ధర చెలించకుంటే కాల్వ నిర్మాణాన్ని అడ్డుకుంటాం. ప్రభుత్వం ఎకరాకు రూ.6లక్షలు చెల్లిస్తామనడం సరికాదు. ఇంతే పరిహారం ఇస్తే రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఏర్పడుతుంది.ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తే రైతులు ఉద్యమాలకు దిగాల్సి వస్తుంది.

- వెంకట్‌రెడ్డి సింగిల్ విండో చైర్మన్, రైతు సంఘం ఉపాధ్యక్షుడు

వచ్చే నెల 10లోపు పూర్తి చేస్తాం...



చౌటుప్పల్ రెవెన్యూ డివిజన్‌లో వచ్చే నెల 10వ తేదీ లోగా కాళేశ్వరం ప్రాజెక్ట్ భూసేకరణ పూర్తి చేస్తాం. చౌటుప్పల్, వలిగొండ, రామన్నపేట, భూదాన్‌పోచంపల్లి మండలాల్లోని 12 గ్రామాల్లో 875.33ఎకరాల భూమిని రైతుల నుంచి సేకరించే పనిలో నిమగ్నమయ్యాం. కాళేశ్వరం ప్రాజెక్ట్ కాల్వతో వచ్చే గోదావరి జలాలతో ఈ ప్రాంతమంతా సశ్యాశ్యామలం అయ్యే అవకాశం ఉంది. ప్రాజెక్ట్ భూసేకరణకు రైతులు సహకరించాలి

- ఎస్.సూరజ్‌కుమార్, ఆర్డీవో, చౌటుప్పల్

బాల్యంపై దూరాభారం

"అక్షయ్ కుమార్.. స్కూల్ బస్సు ఉదయం ఏడు గంటలకు రోడ్డు మీదకు వస్తుంది. అంటే అతను ఐదున్నరకు లేచి కాలకృత్యాలు తీర్చుకొని, స్నానం చేసి అంతో ఇంతో.. రాత్రి మిగిలిన హోంవర్కు చేసుకునేలోపు ఆరున్నర అవుతుంది. ఈలోపు అమ్మ టిఫిన్‌చేస్తే బలవంతం కొద్ది రెండు ఇడ్లీలు తిని రోడ్డు మీదికి బయలుదేరుతాడు. నాలుగో తరగతి చదువుతున్న తను పుస్తకాల బ్యాగు (సుమారు 25 కిలోలు) భుజానికి వేసుకొని, చేతిలో టిఫిన్ బాక్స్ పట్టుకొని పాదయాత్ర కొనసాగిస్తాడు. ఈలోపు బస్సు రానే వస్తుంది. ఆబస్సు ఆ ఊరు.. ఈ ఊరు.. ఆ గల్లీ.. ఈ గిల్లీ.. తిరిగి.. గుంతల రోడ్లలో పరుగులు పెడుతూ.. సుమారు 20 కిలోమీటర్లు ప్రయాణం చేసి.. 8.30 గంటలకు పాఠశాలకు చేరుతుంది. ఈ లోపు చిన్నారి అక్షయ్‌కుమార్ ఒళ్లు హూనమవుతుంది. పాఠశాలలో తరగతులు ముగించుకొని మళ్లీ నాలుగున్నరకు బస్సెక్కి కూర్చుంటాడు. మళ్లీ యథా ప్రయాణం ఒళ్లు హూనం. ఇంటికి వెళ్లేసరికి రాత్రి ఏడు గంటలవుతుంది. ఈ విధంగా సంవత్సరం పొడవునా ప్రయాణం చేస్తున్నాడు. ఇలా ఏడాది, రెండేళ్లు గడిచే సరికి వెన్ను నొప్పి, తలాభారం అంటూ ఆస్పత్రుల చుట్టూ తిరుగుతున్నాడు."

(ఈ విధంగా చేయడం సబబేనా ఓ తల్లిదండ్రులారా..! ఓసారి ఆలోచించండి)

- (నల్లగొండ విద్య, మఠంపల్లి రూరల్)



- చదువుల పేరుతో కిలో మీటర్ల కొద్దీ ప్రయాణం
- కార్పొరేట్ విద్య కోసం తల్లిదండ్రుల పరుగులు
- పట్టని పిల్లల ఆరోగ్యం
- ఎదుగుదలపై ప్రమాదం



నకిరేకల్ నియోజకవర్గంలోని తాటికల్‌కు చెందిన కొంతమంది విద్యార్థులు జిల్లా కేంద్రంలోని కేంద్రీయ విద్యాలయంతోపాటు వివిధ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమం చదువుతున్నారు. తాటికల్ నుంచి నల్లగొండకు రావాలంటే సుమారు 21 కిలోమీటర్ల దూరం ప్రయాణించాలి. అది కూడా ఆటోలో. మరమ్మతుల పేరుతో ఏడాది క్రితం తాటికల్-నల్లగొండ రోడ్డు పనులు చేపట్టగా అది నేటికీ పూర్తికాలేదు. దీంతో ఆ రోడ్డు గుండా ప్రయాణం చేయాలంటే ఒళ్లు హూనమవుతోంది. ఇక ఉదయం 7 గంటలకు ఇంటి నుంచి బయలుదేరుతున్న విద్యార్థులు రాత్రి 7 గంటలకుగానీ తిరిగి ఇంటికి చేరడం లేదు. రాగానే 2 గంటల పాటు హోంవర్క్. దీంతో విద్యార్థులు శారీరకంగా, మానసికంగా ఒత్తిడికి గురవుతున్నారు. ఆడుతూ పాడుతూ ఓనమాలు నేర్చుకోవాల్సిన విద్యార్థులు ఇలాంటి ఒత్తిడికి గురవుతుండడం ఎదుగుదలపై తీవ్ర ప్రభావం చూపే అవకాశాలున్నాయని వైద్యులు పేర్కొంటున్నారు. దీనికి తోడు నిత్యం ప్రయాణంతో కాలుష్యం బారిన పడి అనారోగ్యాలు తప్పవంటున్నారు. ఈ పరిస్థితి ఉమ్మడి జిల్లా అంతటా ఉంది. చదువుల పేరుతో నిత్యం కిలోమీటర్ల కొద్దీ ప్రయాణం విద్యార్థులను తీవ్ర ఒత్తిడికి, అనారోగ్యానికి గురిచేస్తోంది.

ఏడాదిలో వేల కిలోమీటర్లు..

విద్యా సంవత్సరం ప్రారంభం నుంచి ముగింపు వరకు ఏడాది కాలంలో విద్యార్థులు వేలకిలోమీటర్లు ప్రయాణం చేస్తున్నారు. జూన్ 12 నుంచి ఏప్రిల్ చివరి నాటికి తరగతులు జరుగుతున్నాయి. ప్రభుత్వ పాఠశాలలు సుమారు 200 పైచిలుకు రోజులు పనిచేస్తున్నాయి. ప్రైవేట్ పాఠశాలలు అంతకు మించి నడుస్తున్నాయి. అంతేగాక అదనపు తరగతులు నిర్వహిస్తున్నాయి. పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. వారికి సెలవులు సైతం ఇవ్వడం లేదు. ఏడాదికి సగటున 220 రోజులకు సగటున 25 కి.మీ. ప్రయాణించాల్సి వస్తే ప్రతి విద్యార్థి విద్యా సంవత్సరంలో సుమారు 5 వేల కి.మీ.లకు పైగా ప్రయాణం చేయాల్సిన పరిస్థితి. దీంతో దూర ప్రాంత విద్యార్థులు ఇబ్బందులెదుర్కొంటున్నారు.

ఉమ్మడి జిల్లాలో 3,144 పాఠశాలలు...

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మొత్తం 3,144 ప్రభుత్వ పాఠశాలలున్నాయి. అందులో 2,292 ప్రాథమిక పాఠశాలలు, 278 ప్రాథమికోన్నత పాఠశాలలు, 574 ఉన్నత పాఠశాలలున్నాయి. ఆయా పాఠశాలల్లో సుమారు 2లక్షల మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. 1710 ప్రైవేట్ పాఠశాలలు ఉండగా, 3 లక్షల పైచిలుకు విద్యార్థులు చదువుతున్నారు. అందులో సింహభాగం నిత్యం ఇతర ప్రాంతాల నుంచి రాకపోకలు సాగిస్తున్నారు.



కొఠారి కమిషన్ ఏం చెబుతోందంటే...

కేంద్ర ప్రభుత్వం విద్యారంగ సంస్కరణలపై కొఠారి కమిషన్‌ను నియమించింది. ఆ కమిషన్ చిన్నారుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని కొన్ని సూచనలు చేసింది. విద్యార్థుల ఆవాస ప్రాంతాలకు కిలో మీటర్ దూరంలో ప్రాథమిక పాఠశాలలు, 3 కి.మీ. దూరంలో ప్రాథమికోన్నత పాఠశాలలు, 5 కి.మీ. దూరంలో ఉన్నత పాఠశాలలు ఉండాలని సూచించింది. అందుకనుగుణంగానే ప్రభుత్వ పాఠశాలలు ఏర్పాటు చేసి సౌకర్యాలు కల్పించాలని పేర్కొంది.

అయితే ప్రభుత్వ పాఠశాలల్లో ప్రస్తుతం మెరుగైన సౌకర్యాలే కల్పిస్తున్నా విద్యార్థుల తల్లిదండ్రులు మాత్రం పోటీ ప్రపంచాన్ని దృష్టిలో ఉంచుకుని ఆంగ్లమాధ్యమం కోసం ప్రైవేట్ పాఠశాలలకు పంపుతున్నారు. దీంతో వారికి దూర భారం తప్పడం లేదు. నిత్యం 10 కి.మీ. నుంచి 20 కి.మీ. దూరం ప్రయాణించాల్సి వస్తోంది.

సూర్యాపేట జిల్లాలో..

సూర్యాపేట జిల్లాలో నూ తమ పిల్లలను పట్టణాల్లోని పాఠశాలలకు పంపుతూ ఇబ్బందులు పెడుతున్నరు. మట్టపల్లి నుంచి హుజూర్‌నగర్ 25 కిలోమీటర్లు, కోదాడ 40కిలో మీటర్లు, మంచ్యాతండా నుంచి మఠంపల్లి 16కిలో మీటర్లు, యాతవాకిళ్లనుంచి హుజూర్‌నగర్ 22కిలోమీటర్లు దూరం ఉంటుంది.

అంటే నిత్యం 20కిలోమీటర్లు వెళ్తూ ఒకరోజుల్లో 40 కిలోమీటర్ల ప్రయాణం చేస్తున్నారు. ఒక విద్యా సంవత్సరంలో 220నుంచి 250 వరకు ప్రైవేట్ పాఠశాలల పనిదినాలుంటాయి. అంటే సుమారుగా విద్యార్థి 220 పనిదినాలతో చూస్తే ఏడాధికి 8,800 కిలో మీటర్లు ప్రయాణం చేస్తున్నాడు. అదే విధంగా పదోతరగతి విద్యార్థులు ఆదివారాలు, సెలవుదినాల్లో అత్యధికంగా ప్రయాణాలు చేస్తుంటారు.

ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం....



చిన్నారులు నిత్యం పదుల కిలోమీటర్ల దూరం ప్రయాణం చేయడంతో ఆరోగ్యంపై ప్రభావం పడుతోంది. అదే విధంగా చిన్నారులకు కొత్తకొత్త రోగాలు వచ్చే దుస్థితి. దీనికితోడు ఉదయం వేళలో ఆహారం తీసుకోకపోవడంతో పోషక విలువలు తగ్గుతాయి. నిత్యం ప్రయాణంలో దుమ్ము, దూళి, చేరి శ్వాససంబంధ సమస్యలు తలెత్తుతాయి. 5వ తరగతి వరకు సమీప పాఠశాలల్లో చిన్నారులను చేర్పించడం మంచిది.

- ఫిరోజ్, వైద్యాధికారి, (మఠంపల్లి)

పిల్లలపై భారం....



చదువుల కోసం తల్లిదండ్రులు పిల్లలను దూర ప్రాంతాలకు పంపుతుండటంతో అదనపు భారం పడుతోంది. నిత్యం ప్రయాణం చేస్తున్న పిల్లల ఆరోగ్య విషయంలో సరైన జాగ్రత్తలు తీసుకోవాలి. లేదంటే వారి ఎదుగుదలపై తీవ్ర ప్రభావం పడే అవకాశముంది. పిల్లలకు సరైన పౌష్టికాహారం అందించాలి. ఇంటివద్ద హోం వర్క్ పూర్తి కాగానే వారు నిద్రించేలా చూసుకోవాలి. పాఠశాలల నుంచి రాగానే కొద్దిసేపు విశ్రాంతినిచ్చి వారికి నచ్చిన పనులు చేసుకోనివ్వాలి. విద్యార్థులు రోజుకు కనీసం 9 గంటలు పడుకోవాలి. దూర ప్రయాణంతో మానసికంగా, శారీరకంగా అలసిపోకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.

- డాక్టర్ మాతృ, వైద్యుడు

ఆరోగ్యానికి హానికరం...



దూర ప్రయాణం విద్యార్థుల ఆరోగ్యానికి హానికరం. ఆంగ్ల మాధ్యమం పేరుతో విద్యార్థులను దూర ప్రాంతాలకు పంపడం సరి కాదు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యనందించేందుకు శిక్షణ పొందిన ఉపాధ్యాయులు నిరంతరం కష్టపడుతున్నారు. అయినా తల్లిదండ్రులు దూరంగా ఉన్నప్రైవేటు పాఠశాలలకు పంపుతూ ఒత్తిడికి గురిచేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో కూడా మెరుగైన, నాణ్యమైన విద్య అందుతున్నందున విద్యార్థుల తల్లిదండ్రులు ఆలోచించాలి.

- అలుగుపల్లి పాపిరెడ్డి, టీపీయూఎస్ అధ్యక్షుడు



తెలంగాణ లాంచీల్లో విద్యార్థులకు రాయితీ

సమావేశాలకు అనువుగా తెలంగాణ లాంచీలు

నాగార్జునసాగర్: తెలంగాణ పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నాగార్జునసాగర్ నుంచి నాగార్జున కొండకు రెండు ఏసీ లాంచీలను గత ఏడాది ఆగస్టు నుంచి నడుపుతున్నారు. పర్యాటకుల సౌకర్యార్థం రూ.3.50 కోట్ల వ్యయంతో తయారు చేయించిన ఈ లాంచీలను తాత్కాలిక లాంచీ స్టేషన్ డౌన్ పార్కు నుంచి కొండకు నడుపుతున్నారు. ప్రతిరోజు ఉదయం 10 గంటలకు, మధ్యాహ్నం 1 గంటకు, పర్యాటకుల రాకను బట్టి రెండు ట్రిప్పులు అదనంగా నడుపుతున్నారు. లాంచీ టికెట్టు ధర జీఎస్టీ అమలులోకి రాక ముందు 5 నుంచి 12 సంవత్సరాల పిల్లలకు రూ.100, పెద్దలకు రూ.120లు ఉండేది. జీఎస్టీ అమలులోకి వచ్చిన తర్వాత 18 శాతం జీఎస్టీతో కలిపి పిల్లలకు రూ.118, పెద్దలకు రూ.142లు టిక్కెట్టు ధరలు పెరిగాయి. నాగార్జున సాగర్‌కు విజ్ఞాన, విహార యాత్రలకు వచ్చే విద్యార్థులకు ప్రత్యేకంగా పర్యాటకశాఖ 20శాతం రాయితీ ఇస్తోంది. నాగార్జునకొండకు వెళ్లే విద్యార్థులు రాయితీ ఇవ్వాలని కోరుతూ ప్రిన్సిపాల్ సంతకంతో లెటర్ ఇవ్వాల్సి ఉంటుంది. రెండు ఏసీలాంచీల్లో సమావేశాలు ఏర్పాటు చేసుకోవచ్చు. ఆర్డర్ల మేరకు పర్యాటకశాఖ తరపున భోజనవసతి కల్పిస్తున్నారు.




రాయితీని సద్వినియోగం చేసుకోవాలి...



పర్యాటక శాఖ ఇచ్చే రాయితీని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి. లాంచీల్లో సమావేశాలు, బర్త్ డే, మ్యారేజ్ డే పార్టీలు చేసుకోవచ్చు.

- నందికొండ సత్యం, లాంచీ స్టేషన్ మేనేజర్

ఉపాధిలో భేష్



పర్వేదుల గ్రామం

గ్రామాల్లో వలసలను అరికట్టేందుకు ప్రభుత్వం ప్రారంభించిన ఉపాధి హామీ పథకం పలువురికి చేయూతనందిస్తోంది. తీవ్ర వర్షాభావం, కరువు తాండవిస్తున్న పరిస్థితుల్లో ఉన్న పర్వేదుల గ్రామానికి వరంలా మారింది 2016-17 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రంలోనే అత్యధిక పని దినాలు కల్పించిన, సగటు కూలీ పొందిన గ్రామంగా గుర్తించబడి రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలిచింది. పర్వేదుల గ్రామ పంచాయతీ పరిధిలో పర్వేదుల, సుద్దబావితండా, పాల్తీ తండా, తంగెళ్ల తండా, మర్రిపురి, పాత జయరాం తండా, కొత్త జయరాం తండాలున్నాయి. ఉపాధి హామీ పథకం అమలులో ముందుంటూ తోటి గ్రామాల వారికి ఆదర్శంగా నిలిచింది. ఈ గ్రామంపై ఆంధ్రజ్యోతి కథనం..

- పెద్దవూర

- రాష్ట్రంలోనే పర్వేదుల ముందంజ
- సగటు కూలి ఎక్కువగా పొందుతున్న గ్రామం
- ఉపాధి పనికి వెళ్తున్న డ్వాక్రా గ్రూపు మహిళలు

గ్రామపంచాయతీ వివరాలు...

పంచాయలోని కుటుంబాల సంఖ్య 1322, పనులకు వెళ్లే కుటుంబాలు 892, మెత్తం జనాభా 3835, జాబ్ కార్డులున్నవారు 2807, కూలీలు 1723, గ్రూపులు 122, చెల్లించిన కూలీ డబ్బు రూ.94 లక్షలు 35 వేలు(2016-17)

ఉపాధి హామీలో గ్రామంలో చేపట్టిన పనులు

2016-17 ఆర్థిక సంవత్సరంలో వాన నీటి సంరక్షణ పనులైన పాంపాండ్, డగౌట్‌పాండ్, గుట్టలకు ట్రంచ్ పనులు, పచ్చదనంకింద గట్లపై మొక్కల పెంపకం, పండ్ల తోటల పెంపకం, వ్యవసాయ భూములకు రోడ్డు సౌకర్యం వంటి పనులు చేపట్టారు. 33 మంది రైతులు వ్యవసాయభూముల గట్లపై టేకు మెక్కలు నాటారు. 21 పంటకాలువల పరిధిలో ఉన్న రైతులు 219 ఎకరాలలో నిమ్మ, బత్తాయి, మామిడి, తోటలను సాగు చేశారు. గ్రామంలో 135వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించుకున్నారు. వ్యవసాయ భూములకు వెళ్ల డానికి రెండు చోట్ల రోడ్లు వేశారు. గ్రామంలో గత సంవత్సరం చేసిన కూలీలు కులాల వారిగా.. బీసీలు 183 కుటుంబాలు, ఎస్సీలు 100 కుటుంబాలు, ఎస్టీలు 523 కుటుంబాలు, ముస్లింమైనార్టీలు10కుటుంబాలు, ఇతరులు ఉపాధి హామీ పనుల్లో పాల్గొన్నారు.

శిరార్డు స్థాయిలో..

ఉపాధిహామీ పథకంలో రోజువారి కూలి రూ.190 ఉండగా రాష్ట్రంలో ఎక్కడాలేని విధంగా అత్యధిక సగటు కూలి సగటుకూలి రూ.178.97లు పొందిన గ్రామంగా పర్వేదుల గుర్తింపు పొందింది. 72 కుటుంబాలు 100రోజుల పనిని పూర్తి చేశాయి. 122 కుటుంబాలు 90 నుంచి 100 రోజులలోపు, 280 కుటుంబాలు 75 రోజులు, 406 కుటుంబాలు 55రోజుల పనులను పూర్తి చేశాయి. ఒక్కో కుటుంబం 75 సగటు పనిదినాలు పని చేసింది. గ్రామంలో ప్రతి కుటుంబం ఉపాధిలో పాల్గొంది. గ్రామంలో ఉన్న 122 గ్రూపులు ఉపాధి పనులకు వెళ్లాయి.



ఈ ఏడాదీ అదే స్ఫూర్తితో ..

2017-18 సంవత్సరంలో మూడు నెలల కాలంలో ఇప్పటివరకు 1495 మంది ఈజీఎస్‌లో పనిచేశారు. వీరికి రూ 75.30 లక్షల కూలీ డబ్బులు చెల్లించారు. 790 కుటుంబాలు పనిచేశాయి. వీరిలో ఇప్పటికే 62 కుటుంబాలు 100 రోజులు పనులను పూర్తిచేశారు.

వాన నీటి సంరక్షణ గుట్టల కింద నీటి జాలుకు అడ్డంగా గాతులు (ట్రెంచ్‌లు)తీస్తున్నారు. ఇప్పటికే 15 మంది రైతులు 37 ఎకరాల్లో పండ్ల తోటల పంపకానికి గుంతలు తీశారు. పండ్ల తోటల పెంపమూడో విడత హరితహారం కార్యక్రమంలో ఒకే ప్రాంతంలో 20వేల మొక్కలను నాటారు.

వలసలకు వెళ్లే వాళ్లం...



గ్రామంలో కరువు, తీవ్ర వర్షాభావ పరిస్థితులలో ఆయకట్టు ప్రాంతానికి పనుల కొరకు వలస వెళ్లే వాళ్లం. అక్కడే నెల రోజుల పాటు పనిచేసి ఇంటి ఖర్చులకు కొంత సంపాదించుకుని వచ్చేవాళ్లం. ఈజీఎస్‌తో వలసలు పూర్తిగా తగ్గాయి.

- పులిమాల వెంకటమ్మ, ఉపాధి కూలి, పర్వేదుల

నూరుశాతం మరుగుదొడ్ల నిర్మాణానికి కృషి



స్వచ్ఛభారత్ కింద పర్వేదుల గ్రామ పంచాయతీలో 2017-18 ఆర్థిక సంవత్సరంలో ప్రతి ఇంటికీ మరుగుదొడ్డి నిర్మాణం చేపట్టాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం. ఉపాధిహామీ పథకంలో పనులు కావాలని గ్రామస్థులు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారు. దీంతో వలసలు తగ్గాయి. గ్రామం చుట్టూ గుట్టలు అధికంగా ఉండటంతో వాన నీటి సంరక్షణ పనులు ఎక్కువగా చేపడుతున్నాం.

- కె. గోపాల్ రెడ్డి, ఏపీవో, పెద్దవూర

టంగ్ ట్విస్టర్స్

1. Clean clams crammed in clean cans.
2. There those thousand thinkers were thining how did the other three thieves go through.
3. Singing Sammy sung songs on sinking sand.
4. Picky people pick Peter Pan PeanutButter, 'tis the peanut-butter picky people pick.

సూక్తి

అసత్యంతో సాధించే విజయం కంటే.. సత్యంతో సాధించే పరాజయమే మేలు.

ఔరా!



డాల్ఫిన్లు ప్రతి అరగంటకు ఒకసారి సముద్ర ఉపరితలానికి వచ్చి ఊపిరి పీల్చుకుంటాయి.

అద్దాల మయసభ

అదో అద్దాల దారి. అందులో అడుగుపెట్టామో.. ఎటు వైపు చూసినా ప్రతిబింబాలే కనిపిస్తాయి. ఏ దిక్కుకు వెళ్లాలో అర్థం కాదు. కాలు తీసి కాలు వేద్దామంటే.. అంతా అయోమయం. అద్దాల తళుకులు, మిరుమిట్లుగొలిపే కాంతులు కనులను మాయ చేస్తాయి. మరి అద్దాల దారుల్లో అసలు దారేదో కనుక్కోవడమే దీని ప్రత్యేకత. ఇదో 'దారి కనుక్కోండి' పజిల్ అన్న మాట. సింగపూర్‌లోని 'విజ్ఞాన కేంద్రం'(సైన్స్ సెంటర్)లో ఆకట్టుకుంటున్న ఈ 'మిర్రర్ మేజ్' ఓ ఆధునిక మయసభ అన్నమాట!



'దారి కనుక్కోండి' పజిల్ అంటే చాలామందికి ఎంతో ఇష్టం. చాలా దేశాల్లో రకరకాల 'మేజ్ పజిళ్లు' పర్యాటకులను ఆకట్టుకుంటాయి. మొక్కజొన్న, పొద్దు తిరుగుడు తోటల్లోనూ తికమక పెట్టే దారులు ఏర్పాటు చేస్తుంటారు. అలానే సింగపూర్‌లో సైన్స్ సెంటర్ ఏర్పాటు చేసి 40 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఇటీవలే అందులో ఓ 'మిర్రర్ మేజ్'ను ఏర్పాటు చేశారు. పెద్ద పెద్ద అద్దాలు ఫ్రేములతో దీన్ని తీర్చిదిద్దారు. ఇందులోకి అడుగుపెడితే చాలు.. పైనా, కిందా, ఎటు వైపు చూసినా అద్దాల అందాలే. ఒకటికి పది ప్రతిబింబాలు కనిపిస్తుంటే.. అంతా అయోమయంగా తోస్తుంది. ఎటువైపు వెళ్లాలో తెలియదు. దారి ఉంది కదా అని అటు వైపు వెళ్లామో.. అంతే అది 'డెడ్ ఎండ్'ను సూచిస్తుంది. ప్రతి మలుపులో భ్రమింపచేసే ఎన్నో మాయలు. అసలు దారి ఎటు ఉందో తెలుసుకుంటే ఈ పజిల్ పూర్తి చేసినట్టే. ఈ అద్దాల గందరగోళానికి తోడు, మిరుమిట్లు గొలిపే లైట్ల కాంతులు కళ్లను తప్పుదోవ పట్టిస్తాయి. మొత్తంగా 270 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న ఆ అద్దాల మేజ్ సందర్శకులన ఎంతగానో ఆకట్టుకుంటోంది. ఈ మేజ్ సెప్టెంబర్ వరకు పర్యాటకుల కోసం అందుబాటులో ఉంటుంది. మయసభను తలపిస్తున్న ఈ మాయ అద్దాల దారిలో నడుస్తూ, తెగ సంతోష పడుతు ఆ జ్ఞాపకాల్ని తమ సెల్‌ఫోనుల్లో బంధించుకుంటున్నారు. ఎవరైనా ఉచితంగానే మిర్రర్ మేజ్‌ను సందర్శించవచ్చు.



- **ఆసియాలోని అతి పెద్ద 'మిర్రర్ మేజ్'గా ఇది రికార్డు సృష్టించింది.**
- **కాంతి భౌతిక ధర్మంతో పాటు, రంగులు కలిగించే భ్రమను సందర్శకులకు తెలియజేయడమే ఈ మిర్రర్ మేజ్ లక్ష్యమని నిర్వాహకులు అంటున్నారు.**
- **బ్రిటన్‌కు చెందిన ప్రముఖ మేజ్ డిజైనర్ 'అడ్రియన్ ఫిషర్' ఈ మేజ్‌ను రూపొందించాడు.**

నవ్వుల్ నవ్వుల్

లంబూ : ఏరా! మేధావీ కొత్త కారు కొన్నావట? ఏ కంపెనీది?

మిస్టర్ మేధావి : కంపెనీ పేరు గుర్తుకు రావడం లేదు కానీ 'టీ'తో స్టార్ట్ అవుతుంది.

లంబూ : అవునా! నాది పెట్రోల్ పోస్తే గానీ స్టార్ట్ కాదు.

చెప్పగలరా?


వనంలో ఉన్నా కానీ మనంలో లేను
దివిలో ఉన్నా కానీ భువిలో లేను
నత్తిలో ఉన్నా కానీ సుత్తిలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

మీకు తెలుసా?




పడుకున్నప్పటికంటే టీవీ చూస్తుంటేనే ఎక్కువ క్యాలరీలు ఖర్చు అవుతాయి.


బొమ్మ గీయండి



దారి కనుక్కోండి



రంగులు వేయండి



జంతర్‌మంతర్

1. మెకువల ▶ ....
2. వియోనిగం ▶ ....
3. భాతంసుప్ర ▶ ....
4. చాపంయతి ▶ ....

చుక్కలు కలపండి



జవాబులు

చెప్పగలరా? : వదన
జంతర్‌మంతర్ :
1. మెలకువ
2. వినియోగం
3. సుప్రభాతం
4. పంచాయతి

ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు



చింతపల్లి వీటీనగర్‌లో గణేష్ విగ్రహం వద్ద పూజలు చేస్తున్న ఎమ్మెల్యే

చింతపల్లి : మండలంలోని వీటీనగర్‌లో వాసవీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద ఎమ్మెల్యే రవీంద్రకుమార్ ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ జిల్లా నాయకులు నట్వ గిరిధర్, ఉజ్జిని విద్యాసాగర్ రావు, బోరిగం భూపాల్, బాదేపల్లి పులిరాజు గౌడ్, సీహెచ్ శ్రీనివాసచారి, కొండూరు నర్సింహా, వాసవీ యూత్ నాయకులు ఆర్. కార్తీక్, ఎన్.శివ, మధు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

దేవరకొండ : గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దేవరకొండలో మూడో రోజు గణనాధుడికీ ఘనంగా పూజలు నిర్వహించారు. వాసవీ కన్యాకపరమేశ్వరి దేవాలయంలోని గణనాధుడుకు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. హనుమాన్‌నగర్‌లో దోస్తాన్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మట్టి వినాయకుడుకు డీఎస్పీ రవికుమార్ పూజలు నిర్వహించారు. ఉత్సవ కమిటీ నిర్వాహకులు, బీజేపీ రాష్ట్రకార్యవర్గ సభ్యుడు బెజవాడ శేఖర్ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

చండూరు: వినాయక నవరాత్రి ఉత్సవాలలో బాగంగా మూడో రోజు పుల్లెంలలో నిర్వహించిన పూజా కార్యక్రమంలో ఎఫ్ఎస్‌సీఎస్ చైర్మెన్ బొబ్బిలి శ్రీనివాస్‌రెడ్డి దంపతులు వినాయకుని పూజలో పాల్గొన్నారు. కార్యక్రమంలో మందడి నర్సింహారెడ్డి, సర్పంచ్ పాలకూరి సత్తయ్య, ఎంపీటీసీ వడ్డెగోని అనితా రాఘవేంద్ర, పాలసొసైటీ చైర్మెన్ గోపిడి వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నాంపల్లి: వినాయకచవితి నవరాత్రోత్సవాలను పురస్కరించుకొని మండలంలోని పలు గ్రామాల్లో ప్రతిష్ఠించిన బొజ్జ గణపయ్యకు యువజన సంఘాల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కేంద్రంలోని భక్తమార్కెండేయ దేవాలయం, అంబేద్కర్ చౌరస్తా, బస్టాండ్ సెంటర్‌లో ప్రతిష్ఠించిన విఘ్నేశ్వరుడి వద్ద మహిళలు సామూహిక కుంకుమార్చన, పూజలు నిర్వహించారు. నర్సింహులగూడెం గ్రామంలో ప్రతిష్ఠించిన గణనాథునికి భక్తులు పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల యువజన సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

మునుగోడు రూరల్: మండలంలోని కలువలపల్లి గ్రామంలో వినాయక చవితి ఉత్సవాలను గ్రామస్థులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటుచేసిన విగ్రహానికి టీఆర్ఎస్ నాయకులు సుంకర బోయిన రాము, వంట పాక వెంకన్న, కొండ శంకర్, గుత్త శంకర్, మల్లేష్, కొత్త కిష్టయ్య, వీరమళ్ల ప్రభాకర్, ఆయిలు శ్రీను, వంటపాక సైదులు తదితరులు పాల్గొన్నారు. మండలంలోని రత్తుపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహానికి ఎస్ఐ ఎ.రాములు, సర్పంచ్ మాదగోని రాజేష్‌గౌడ్‌లు పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామస్థులు భిక్షం తదితరులు పాల్గొన్నారు.



దేవరకొండలో పూజలు నిర్వహిస్తున్న డీఎస్పీ



నాంపల్లిలో...



చండూరులో...



మునుగోడులో...

క్రీడల అభివృద్ధికి కృషి : జడ్పీచైర్మన్

దేవరకొండ : క్రీడాకారులకు ప్రోత్సహం అందిస్తూ క్రీడాభివృద్ధికి కృషి చేస్తానని జడ్పీచైర్మన్ నేనావత్ బాలునాయక్ అన్నారు. ఆదివారం దేవరకొండలో జిల్లాస్థాయి షటిల్ బ్యాడ్మింటన్ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యం ఇస్తుందన్నారు. దేవరకొండలో క్రీడాకారులకు స్టేడియం ఏర్పాటుకు కృషిచేస్తానని తెలిపారు. క్రీడాకారులు క్రీడల్లో రాణించి దేవరకొండకు మంచి గుర్తింపుతేవాలన్నారు. కార్యక్రమంలో స్పోర్ట్స్ అసోసియేషన్ సభ్యులు ఎన్‌వీటీ, బాబాసాహెబ్, భాస్కర్, కృష్ణకిషోర్, సీతారాములు, శ్రీధర్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.



క్రీడలను ప్రారంభిస్తున్న బాలునాయక్

కాంగ్రెస్‌ను విమర్శించే అర్హత టీఆర్ఎస్‌కు లేదు

కాంగ్రెస్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు రమావత్ నాగేందర్‌నాయక్

హాలియా: కాంగ్రెస్ నాయకులను విమర్శించే అర్హత టీఆర్ఎస్ నాయకులకు లేదని కాంగ్రెస్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు రమావత్ నాగేందర్‌నాయక్ అన్నా రు. ఆదివారం హాలియాలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని విమర్శించారు. కార్యక్రమంలో బాలాజీ నాయక్, దత్తు, చందునాయక్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి(సాగర్): కాంగ్రెస్ నాయకులను విమర్శించే అర్హత టీఆర్ఎస్ నాయకులకు లేదని యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ప్రచార కార్యదర్శి పెంకీసు పాపిరెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నేరవేర్చలేదని, వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యవర్గాన్ని కూడా నియమించలేదన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రమావత్ సర్దార్‌నాయక్, నాగేంద్రనాయక్, యువజన కాంగ్రెస్ కార్యదర్శి నాంపల్లి శేఖర్, వెంకన్న, శ్రీను, పరుశురాం, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

సేంద్రియ ఎరువులతో అధిక లాభాలు

చండూరు: సేంద్రియ ఎరువులతోనే అధిక లాభాలు వస్తాయని పీఆర్‌డీఐఎస్ మేనేజర్ టి. రామాంజనేయుడు అన్నారు. ఆదివారం మండలంలోని కొండాపురం గ్రామంలో రైతులకు సేంద్రియ ఎరువులపై అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు. రసాయన మందుల వలన భూమిలోని సారం కోల్పోయే ప్రమాద ముందన్నారు. స్వయంగా రైతులు తయారు చేసుకున్న సేంద్రీయ ఎరువుల వలన రైతులకు ఖర్చు తక్కువ కావడమే కాకుండా, దిగుబడి కూడా అధికంగా వస్తుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గాదె పుష్పమ్మ, రైతులు పాల్గొన్నారు

నేడు బంగారుగడ్డలో ధర్మభిక్షం విగ్రహావిష్కరణ

చండూరు: బంగారుగడ్డలో మాజీ ఎంపీ ధర్మబిక్షం విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని గ్రామ యువజన సంఘం అధ్వర్యంలో సోమవారం చేపట్టనున్నారు. అదే విధంగా సీపీఐ సీనియర్ నాయకుడు మాదగోని నర్సింహ వర్ధంతి కావడంతో ఈ రెండు కార్యక్రమాలను చేపట్టేందుకు సీపీఐ, యువజన సంఘం నేతలు సంయుక్తంగా కృషి చేస్తున్నారు. కార్యక్రమాలకు పెద్దఎత్తున అభిమానులు హాజరై జయప్రదం చేయాలని గ్రామ సర్పంచ్ బోయపల్లి జంగయ్య, యువజన సంఘం సభ్యులు సీనియర్ జర్నలిస్టు పల్లె వెంకన్నలు పిలుపు నిచ్చారు.

గణేష్ మండపాలకు మైక్‌సెట్ల అందజేత

మర్రిగూడ : మండల కేంద్రానికి చెందిన సామాజిక సేవా కార్యకర్త నల్ల యాదయ్యగౌడ్ గణేష్ మండప నిర్వాహకులకు ఉచితంగా మైక్‌సెట్‌లను ఆదివారం అందజేశారు. మండపం నిర్వాహకులకు మైక్‌సెట్‌లు ఇచ్చినందుకు అదేవిధంగా మర్రిగూడ హెబునైజర్ ప్రార్థన మందిరంకు మైక్‌సెట్‌లు పంపిణీ చేసినందుకుగాను పాస్టర్ ప్రకాష్ కృతజ్ఞతలు తెలిపారు.

డెంగ్యూ బాధిత యువకుడికి చికిత్స

మునుగోడు రూరల్: మండలంలోని చీకటిమామిడి గ్రామ పంచాయతీ పరిధిలోని రాజీవ్ నగర్‌కు చెందిన పోలగోని రంజిత్ డెంగ్యూ బారిన పడి హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. వారంరోజుల క్రితం తీవ్ర జ్వరం రావడంతో నల్లగొండలోని ఆసుపత్రిలో చికిత్స పొందగా అక్కడ పరిస్థితి విషమించడంతో మూడు రోజుల క్రితం నిమ్స్ ఆసుపత్రికి తరలించారు. గ్రామంలో డెంగ్యూ వ్యాధి రావడానికి అపరిశుభ్ర వాతావరణం, దోమలు ఉండడం కారణమని, ప్రభుత్వ అధికారులు గ్రామంలో పాగింగ్, దోమల నివారణ చర్యలు చేపట్టి వ్యాధుల భారీన పడకుండా కాపాడాల్సిన అవసరం ఉందని బాలుడి తండ్రి పోలగోని ప్రకాష్ కోరారు.

ధ్యానంతో మానసిక ప్రశాంతత

నాగార్జునసాగర్: ధ్యానంతో మానసిక ప్రశాంతత కలుగుతుందని విశాఖ జిల్లా చింతపల్లి మండలం పాకలపాటి గురుదేవుల ఆశ్రమానికి చెందిన దేవి అన్నారు. ఆదివారం సాగర్ హిల్ కాలనీలో శ్రీసత్య పిరమిడ్ ధ్యాన కేంద్రం ఏడో వార్షికోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో రజిత, విజయలక్ష్మీ, అనిల్‌కుమార్, శ్రీనివాస్,రోజా, దయాసాగర్ పాల్గొన్నారు.

ఉత్తమ సేవా అవార్డు గ్రహీతకు సన్మానం

మిర్యాలగూడ అర్బన్: గ్రామ కార్యదర్శిగా ఉత్తమ సేవలందిస్తూ ప్రభుత్వం నుంచి అవార్డు పొందిన కోడిరెక్క రాజేందర్‌ను ఆర్‌సీఎమ్ చర్చి ఆధ్వర్యంలో ఆదివారం సన్మానించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ పెరుమాల్ల సుశీల జోజి, కోడిరెక్క శౌరి, విజయ్‌కుమార్, ముండ్లగిరి కాంతయ్య, తాళ్లపల్లి రవి, చిన్నప్ప, కిరణ్, రాజారత్నం, బాలస్వామి, మట్టయ్య, పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో గణపయ్యకు పూజలు

మిర్యాలగూడ టౌన్ : వినాయక చవితి వేడుకలు పట్టణంలో ఘనంగా నిర్వహిస్తున్నారు పట్టణంలోని పలు కాలనీలలో ఉత్సవ వేడుకలను అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఉత్సవాలు ప్రారంభమై మూడు రోజులు కావడంతో ఆదివారం పలు చోట్ల అన్నదాన కార్యక్రమం నిర్వహించి వినాయక విగ్రహాలను నిమజ్జనానికి తరలించారు.

డాక్టర్స్ కాలనీలో..

ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి వనం దయాకర్ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు తెనాలి సుధాకర్‌రెడ్డి. చెరుపల్లి కరుణాకర్, రవి, మురళి, అంజి, శ్రీనివాసరెడ్డి, నర్సింహరెడ్డి, బంటు వెంకన్న తదితరులు పాల్గొనగా వనం నాగరాజు దంపతులు పూజల్లో పాల్గొన్నారు.

శాంతినగర్‌లో..

గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన పూజలకు వంగాల నిరంజన్‌రెడ్డి, అనిరెడ్డి యోగీశ్వర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో రామకృష్ణారెడ్డి, పష్పలత పాల్గొన్నారు.

8, 28వ వార్డుల్లో..

అన్నదాన కార్యక్రమానికి మునిసిపల్ చైర్‌పర్సన్ తిరునగరు నాగలక్ష్మి భార్గవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ముదిరెడ్డి సందీపానర్సిరెడ్డి, దేవకమ్మ, లింగారెడ్డి, భార్గవ్, భాస్కర్ పాల్గొన్నారు.



మిర్యాలగూడ డాక్టర్స్ కాలనీలో..

కృష్ణమానస కాలనీలో..

వినాయక చవితి వేడుకలు భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. ఆదివారం నిర్వహించిన పూజల్లో సీఐ సాయిఈశ్వర్‌గౌడ్ దంపతులు పాల్గొన్నారు. కార్యక్రమంలో మావిళ్ల శ్రీనివాస్‌రెడ్డి, నంద్యాల కృపాకర్‌రెడ్డి, నాగార్జున, మందుల అశోక్, ఇస్లావత్ లాలు, శ్రీనివాస్, గౌతమి, మణి, మాధవి, హైమావతి తదితరులు పాల్గొన్నారు.

నిడమనూరు: వినాయక చవితి సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల్లో గణేశ్ ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాల వద్ద ఆదివారం ఉత్సవ కమిటీ నిర్వాహకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉత్సవ కమిటీ నిర్వాహకులు కోమటి వెంకన్న, కోడి సైదయ్య, గుర్రం వెంకన్న, కోమటి మధు, పున్నా శంకర్, శ్రీనివాస్, ధనుంజయ, తిరుమల్, భక్తులు పాల్గొన్నారు.

వేములపల్లి: గణేష్ నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా మండలంలోని అన్నపురెడ్డిగూడెంలో ఆదివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గణేష్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ వేడుకల్లో నర్మద గణపతిరెడ్డి, చల్లమల్ల వెంకట్‌రెడ్డి-పుష్పమ్మ దంపతుల సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో కందిమల్ల రాంరెడ్డి, కృష్ణారెడ్డి, మట్టారెడ్డి, మెండె శ్రీనివాస్, ఆంజనేయులు, సత్యనారాయణ, సురేష్, రాజేష్, వెంకటేష్, కోటేష్, మట్టయ్య, మహేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అడవిదేవులపల్లి(దామరచర్ల) : వినాయకచవితి వేడుకల్లో భాగంగా ఆదివారం మండలకేంద్రంలో గ్రామస్థులు అన్నదాన చేశారు. కార్యక్రమంలో పలువురు యువకులు పాల్గొన్నారు.

త్రిపురారం: మండలంలోని బెజ్జికల్ గ్రామంలో గణపతికి సీఎల్పీనేత జానారెడ్డి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఇండ్ల సునీత నాగరాజు, సర్పంచ్ ఇండ్ల శోభ జానకిరాములు, నాయకులు బాల్తి వెంకటేశ్వర్లు, రామకృష్ణ, వెంకట్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, అనుముల శ్రీనివాస్‌రెడ్డి, పడిశల బుచ్చయ్య. కసిరెడ్డి నరేష్, బుసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, సాంబయ్య, బైరం కృష్ణ, చిలుముల శ్రీను, ఆలంపల్లి జానయ్య, సైదులు, నర్సింహ, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



అన్నదాన కార్యక్రమంలో మిర్యాలగూడ చైర్‌పర్సన్



నిడమనూరులో..



బెజ్జికల్ గ్రామంలో కొబ్బరికాయ కొడుతున్న జానా

కాంగ్రెస్‌ను విమర్శించే అర్హత టీఆర్ఎస్‌కు లేదు

కాంగ్రెస్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు రమావత్ నాగేందర్‌నాయక్

హాలియా: కాంగ్రెస్ నాయకులను విమర్శించే అర్హత టీఆర్ఎస్ నాయకులకు లేదని కాంగ్రెస్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు రమావత్ నాగేందర్‌నాయక్ అన్నారు. ఆదివారం హాలియాలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని విమర్శించారు. కార్యక్రమంలో బాలాజీనాయక్, దత్తు, చందునాయక్, ప్రసాద్ పాల్గొన్నారు.

తిరుమలగిరి(సాగర్): కాంగ్రెస్ నాయకులను విమర్శించే అర్హత టీఆర్ఎస్ నాయకులకు లేదని యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ప్రచార కార్యదర్శి పెంకీసు పాపిరెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నేరవేర్చలేదని, వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యవర్గాన్ని కూడా నియమించలేదన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రమావత్ సర్దార్‌నాయక్, నాగేంద్రనాయక్, యువజన కాంగ్రెస్ కార్యదర్శి నాంపల్లి శేఖర్, వెంకన్న, శ్రీను, పరుశురాం, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

అక్కయ్య చారి మృతి సీపీఎంకు తీరని లోటు

మాడ్గులపల్లి : అక్కయ్య చారి మృతి సీపీఎంకు తీరని లోటని మాజీ జడ్పీటీసీ మాలె పురుషోత్తం రెడ్డి అన్నారు. మండల పరిధిలోని చిరుమర్తి గ్రామానికి చెందిన కూరెళ్ళ అక్కయ్య చారి(40) అనారోగ్యంతో ఆదివారం మృతి చెందాడు. మాజీ జడ్పీటీసీ ఆయన మృత దేహానికి పూలమాలలు వేసి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆయన వెంట వేములపల్లి సీపీఎం మండల బాధ్యులు పాదూరు శశిధ ర్ రెడ్డి, మాడ్గులపల్లి మండల బాధ్యులు దేవిరెడ్డి అశోక్ రెడ్డి, సీఐటీయూ మండల కార్యదర్శి రొండి శ్రీనివాస్, సీపీఐ మండల కార్యదర్శి పుల్లెంల శ్రీకర్ తదితరులు ఉన్నారు.

విద్యుదాఘాతంతో ఆవు మృతి

దామరచర్ల : విద్యుదాఘాతంతో ఆవు మృతి చెందిన సంఘటన ఆదివారం మండలకేంద్రంలో జరిగింది. గ్రామానికి చెందిన వెంపటి రాఘవులుకు చెందిన ఆవు మేత కోసం వెళ్లగా ప్రమాదవశాత్తు ట్రాన్స్‌ఫార్మర్ క్రిందకు ఉన్న విద్యుత్ తీగలు తగిలి ఆవు మృతి చెందింది. ఆ వు విలువ సుమారు రూ. 40 వేలు ఉంటుందని బాధితుడు తెలిపాడు.



విద్యుదాఘాతంతో మృతిచెందిన ఆవు

మున్నూరు కాపు సంఘం గ్రామశాఖ అధ్యక్షుడి ఎన్నిక

మాడ్గులపల్లి : మండల పరిధిలోని పాములపాడు గ్రామంలో ఆదివారం మున్నూరు కాపు సంఘాన్ని ఎకగ్రీవంగా ఎన్నుకు న్నారు. గ్రామ శాఖ అధ్యక్షుడిగా గుండపురి లక్ష్మినర్సు, ఉపాధ్యక్షుడిగా వర్కాల రంగయ్య, కోశాధికారిగా యాదగిరి, కార్యదర్శిగా సతీష్ ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరాములు, వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

ధ్యానంతో మానసిక ప్రశాంతత



శాకాహార ర్యాలీలో పాల్గొన్న ప్రజలు

నాగార్జునసాగర్: ధ్యానంతో మానసిక ప్రశాంతత కలుగుతుందని విశాఖ జిల్లా చింతపల్లి మండలం పాకలపాటి గురుదేవుల ఆశ్రమానికి చెందిన దేవి అన్నారు. ఆదివారం సాగర్ హిల్‌కాలనీలో శ్రీ సత్య పిరమిడ్ ధ్యాన కేంద్రం ఏడో వార్షికోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో రజిత, విజయలక్ష్మి, అనిల్‌కుమార్, శ్రీనివాస్,రోజా, దయాసాగర్, రాంబాబు, శ్రీను పాల్గొన్నారు.

ఉత్తమ సేవా అవార్డు గ్రహీతకు సన్మానం



ఉత్తమ సేవా అవార్డు గ్రహీతను సన్మానిస్తున్న దృశ్యం

మిర్యాలగూడ అర్బన్: గ్రామ కార్యదర్శిగా ఉత్తమ సేవలందిస్తూ ప్రభుత్వం నుంచి అవార్డు పొందిన కోడిరెక్క రాజేందర్‌ను ఆర్‌సీఎమ్ చర్చి ఆధ్వర్యంలో ఆదివారం సన్మానించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ పెరుమాల్ల సుశీల జోజి, కోడిరెక్క శౌరి, విజయ్ కుమార్, ముండ్లగిరి కాంతయ్య, తాళ్లపల్లి రవి, చిన్నప్ప, కిరణ్, రాజారత్నం, బాలస్వామి, మట్టయ్య, పాల్గొన్నారు.

ఘనంగా లింగమయ్య బోనాలు



బోనాల ఊరేగింపులో పాల్గొన్న గ్రామస్థులు

డిండి : లింగమయ్య బోనాలను డిండి మండల కేంద్రంలో యాదవులు ఘనంగా నిర్వహించారు. మహిళలు అలంకరించిన బోనాలతో ఊరేగింపుగా వెళ్ళి లింగమయ్యకు నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో తిరుపతయ్య, మల్లయ్య, నర్సింహా, ఆంజనేయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

గీత కార్మికుల సంక్షేమానికి నిధులు కెటాయించాలి



సమావేశంలో మాట్లాడుతున్న వీరస్వామి

దేవరకొండ : గీత కార్మికుల సంక్షేమానికి బడ్జెట్‌లో వెయ్యి కోట్లు కెటాయించాలని గీత పనివారల సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి పబ్బు వీరస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో కుంభం జయరాములు, వెంకటయ్య, సత్తయ్యగౌడ్, లక్ష్మయ్యగౌడ్, వీరయ్య, నారయ్య పాల్గొన్నారు.



ప్రసాద్స్ ఎ/సి - 1.15,4.15,10.45
పివిఆర్ ఎ/సి - 1.35,7.20,10.20
పివిఆర్ బంజారాహిల్స్ 1.50,7.45,11.00
పివిఆర్ - పంజాగుట్ట 1.45,4.30,10.20
పివిఆర్ 10.30,2.20,4.30,7.35,10.45
ఐనాక్స్ ఎ/సి - 2.00,4.35,10.15
ఐనాక్స్ ఎ/సి - కాచిగూడ 1.55,8.10
సినిమాక్స్ అమీర్‌పేట్ - 1.40,7.40
సినిమాక్స్ ఎ/సి - శామీర్‌పేట్ 7.40
సినీపోలిస్ కూకట్‌పల్లి 11.30,5.00,10.20
సినీపోలిస్ ఎ/సి - 10.35,4.50,11.00
సినీపోలిస్ ఎ/సి - 1.30,10.20
సినీప్లానెట్ కొంపల్లి 10.50,7.00,10.20
దిల్‌సుఖ్‌నగర్ - 2.00,8.00
ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్స్ 11.15,6.15
ఏషియన్ ఉప్పల్ 1.20,4.40,10.20
ఏషియన్ - కూకట్‌పల్లి 4.50,7.50
ఏషియన్ - అత్తాపూర్ 1.30,10.20
ఏషియన్ రాధిక - కాప్రా 4.45,10.30
మల్టీప్లెక్స్ ఎల్.బి.నగర్ - 11.00,4.30
ఏషియన్ శ్రీదేవి - హన్మకొండ
గీత ఏషియన్ ఎ/సి - నిజామాబాద్
ప్రతిమ ఎ/సి - కరీంనగర్
ఎస్2 సినిమాస్ ఎ/సి - వరంగల్

దేవి 70 ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.15,5.45,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్ 6.00,9.00
శివపార్వతి - కూకట్‌పల్లి 11.15,2.15,6.15,9.15
వెంకటాద్రి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
లక్ష్మీకళా ఎ/సి - మూసాపేట్ 11.15,6.15,9.15
గంగ - గడ్డిఅన్నారం 2.15,9.15 | షెహన్ షా - హెచ్‌ఎంటి చింతల్ 9.30
టివోలీ మల్టీప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్ 1.45,7.45,10.15
సినీటౌన్ మల్టీప్లెక్స్ ఎ/సి - మియాపూర్ 9.30PM
గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15
మంజు 70 ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
SVR శివశక్తి 70 ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00
సెలక్ట్ ఎ/సి - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00
స్వప్న 70 ఎంఎం ఎ/సి - కాటేదాన్ 2.15,9.00
వెంకటేశ్వర 70 ఎ/సి - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
కృష్ణ సినిమా ఎ/సి - నాగారం 11.00,2.00,6.00,9.00

జెమిని కాంప్లెక్స్ - వరంగల్	కృష్ణప్రియ ఎ/సి - కోదాడ	రంగా 70 ఎ/సి - వనపర్తి	మురళీ డీలక్స్ - జమ్మికుంట
సుందర్ మ్యాక్స్ - ఖమ్మం	సీతారామా - మణుగూరు	భవాని 70 ఎ/సి - పరిగి	దేవి 70 ఎ/సి - జడ్చర్ల
సాయికృష్ణ - కరీంనగర్	విశ్వరూప ఎ/సి - కొత్తగూడెం	కేజెఆర్ ఎ/సి భువనగిరి	మహేశ్వరి - నారాయణ్‌పేట్
శ్రీనివాస - మహబూబ్‌నగర్	అలంకార్ - సూర్యాపేట	విమల్ ఎ/సి - సిరిసిల్ల	కళాంజలి ఎ/సి - ఇల్లందు
శ్రీదేవి ఎ/సి - నిజామాబాద్	వెంకటేశ్వర - నల్గొండ		



అంజలి - సికింద్రాబాద్

పివిఆర్ - కూకట్‌పల్లి | సినీపోలిస్ - కూకట్‌పల్లి
సినిమాక్స్ - అమీర్‌పేట్ | సినీప్లానెట్ - కొంపల్లి
అలంకార్ 70 ఎంఎం ఎ/సి - సూర్యాపేట
లక్ష్మి 70 ఎంఎం ఎ/సి - శంకరంపేట్
తిరుమల 70 ఎంఎం ఎ/సి - గజ్వేల్
శ్రీనివాస 70 ఎంఎం ఎ/సి - ఆమన్‌గల్
విశ్వరూప 70 ఎంఎం ఎ/సి - కొత్తగూడెం
ఏషియన్ శ్రీదేవి మల్టీప్లెక్స్ ఎ/సి - హన్మకొండ
గీత ఏషియన్ గీతా మల్టీప్లెక్స్ ఎ/సి - నిజామాబాద్
వెంకటేశ్వర 70 ఎంఎం ఎ/సి - మర్రిపెడ
వెంకటేశ్వర 70 ఎంఎం ఎ/సి - తిరుమలగిరి

SUPER HIT... నేడే చూడండి



సంధ్య 70 ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00


ప్రసాద్స్ ఎ/సి - 1.00,4.00 తమిళ్: 1.45,7.45	ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 9.15PM
పివిఆర్ మాదాపూర్ 10.30,1.20,7.10,10.50	ఏషియన్ ఎ/సి - ఉప్పల్ 10.40,4.35,10.40
పివిఆర్ ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్ 10.30,7.35	లక్ష్మీకళా - మూసాపేట్ 11.15,6.15
పివిఆర్ ఎ/సి - పంజాగుట్ట 10.25,7.00,10.50	ఏషియన్ - కూకట్‌పల్లి 10.40AM, 10.30PM
పివిఆర్ 10.20,4.40,7.50,11.00 తమిళ్: 2.20PM	ఏషియన్ ఎ/సి - అత్తాపూర్ 10.40AM, 4.40PM
ఐనాక్స్ బంజారాహిల్స్ 11.15,4.35,7.20,10.20	ఏషియన్ రాధికా ఎ/సి - కాప్రా 10.40,4.40
ఐనాక్స్ కాచిగూడ - 12.35,5.10,10.00PM	ఏషియన్ గంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15AM
సినిమాక్స్ ఎ/సి - అమీర్‌పేట్ 10.10,4.20,10.40	సినీటౌన్ - మియాపూర్ 11.30,6.30
సినిమాక్స్ ఎ/సి - శామీర్‌పేట్ 10.50,1.30,7.55	ఏషియన్ షెహన్ షా - చింతల్ 11.30,2.45
సినీపోలిస్ 11.00AM, 11.00PM, తమిళ్: 4.35PM	ఏషియన్ - హన్మకొండ 10.30,4.40,7.05
సినీపోలిస్ 11.00AM, 10.10PM, తమిళ్: 1.30,7.05PM	గీత ఏషియన్ - నిజామాబాద్ 10.40, 4.40PM
సినీపోలిస్ 11.10, 8.00 తమిళ్: 4.50,10.30	ప్రతిమ ఎ/సి - కరీంనగర్
టివోలీ ఎ/సి - సికింద్రాబాద్ 11.00,4.45	ఎస్2 సినిమాస్ - వరంగల్ 12.45,3.30,9.30
సినీప్లానెట్ - కొంపల్లి 10.40,4.20PM	
దిల్‌సుఖ్‌నగర్ 10.30,4.35,10.30	

విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 11.00,7.30
మహాలక్ష్మి 70 ఎ/సి - కొత్తపేట 11.15,2.15
సప్న 70 ఎంఎం ఎ/సి - అబిడ్స్ 11.15,2.15,6.00,9.00
గెలాక్సి 70 ఎ/సి - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00
శ్రీనివాస 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
నర్తకి 70 ఎంఎం ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
ఆరాధన 70 ఎ/సి - తార్నాక 11.00,2.00,6.00,9.00
స్వప్న 70 ఎంఎం ఎ/సి - కాటేదాన్ 11.15,6.00
కళ్యాణి 70 ఎ/సి - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00
శ్రీకృష్ణ ఎ/సి - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00
శారదా 70 ఎంఎం ఎ/సి - కాప్రా 11.00,2.00
మెట్రో 70 ఎంఎం ఎ/సి - బహదూర్‌పుర 11.00,2.00

కిషోర్ ఎ/సి - సూర్యాపేట్	రఘు పిక్చర్ ప్యాలెస్ - చర్ల	పద్మనాభ - రాయచూర్
కిన్నెరసాని - ఖమ్మం	వెంకటేశ్వర - తొర్రూర్	శివే 70 ఎ/సి - గంగావతి
సాయికృష్ణ ఎ/సి - కోదాడ	సినీమ్యాక్స్ - జహీరాబాద్	కూడలిసంఘమేశ్వర - సింధనూర్
శాంతి ఎ/సి - కామారెడ్డి	శ్రీనివాస ఎ/సి - తాండూర్	అపర్ణ 70 ఎ/సి - మాన్వి
రాఘవేంద్ర ఎ/సి - జడ్చర్ల	అశోకా - నిజామాబాద్	శ్రీలక్ష్మి 70 ఎ/సి - డోర్నకల్
శాంతి ఎ/సి - మర్రిపెడ	రామకృష్ణ - నాగర్‌కర్నూల్	సువర్ణ - నారాయణ్‌ఖేడ్
సాయికృష్ణ ఎ/సి - పరిగి	రాజశ్రీ ఎ/సి - రాయకల్	లక్ష్మి - మహబూబాబాద్
వెంకటేశ్వర - తిరుమలగిరి		

"పెళ్ళిచూపులు" ఫేమ్ "విజయ్ దేవరకొండ" నటించిన **YOUTHFUL ENTERTAINER**

SUPER HIT... నేడే చూడండి



శ్రీమయూరి 70 - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15

తారకరామ - కాచిగూడ 10.45,2.15,5.45,9.15
సత్యం - అమీర్‌పేట్ 11.30,2.30,6.30,9.30
వైజయంతి - నాచారం 10.45,2.00,5.45,9.00
భ్రమరాంబ - కూకట్‌పల్లి 11.30,2.45,6.30,9.45
ALANKAR **అలంకార్** - లంగర్‌హౌజ్ 11.00,2.00,6.00,9.00
రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

గణేష్ ఎ/సి - శంషాబాద్ 11.15,2.15,6.00,9.00 Fully Renovated with 2K Projectionతో గొప్ప ప్రారంభ చిత్రం

PRASADS ఎ/సి - 9.15,10.30,12.45,4.00 6.45,10.15 బిగ్‌స్క్రీన్: 9.00,7.30PM
PVR 10.00,10.55,1.25,4.45,7.05,11.00
PVR బంజారాహిల్స్ 10.15,4.00,7.10,11.10
PVR పంజాగుట్ట 10.00,1.10,4.40,7.55,11.00
PVR 10.00,11.00,12.45,3.45,4.15,6.45,7.15,10.20,11.00
INOX 10.25,12.50,3.55,6.10,7.15,10.00
INOX 10.05,1.45,3.35,6.10,9.50

అమీర్‌పేట్ 10.00,1.50,7.20,10.55
శామీర్‌పేట్ 10.05,1.40,4.25,10.50
Cinépolis 10.30,1.30,4.30,7.20,10.30
Cinépolis 10.10,12.20,1.35,4.10,7.00,10.10
Cinépolis 10.10,12.20,1.35,4.10,7.00,10.10
TIVOLI 10.00,1.25,4.10,7.20,10.45
Cine Planet 9.50,1.25,4.05,7.15,10.35
దిల్‌సుఖ్‌నగర్ 10.00,4.00,7.30,11.00

ఇ.సి.ఐ.ఎల్ రోడ్ 10.45,2.00,5.45,9.00
ASIAN 9.50,1.15,4.00,7.05,10.15,10.30
మూసాపేట్ - 2.15,6.00,9.45
ASIAN 9.50,1.15,4.05,7.15,10.45
ASIAN 10.00,1.25,4.10,7.00,10.30
ASIAN RADHIKA 9.50,1.25,4.00,7.00,10.35
ASIAN దిల్‌సుఖ్‌నగర్-10.45,2.15,5.45,9.15

Cinetown మియాపూర్ - 10.45,2.15,5.45,9.15
MULTIPLEX BVK ఎల్.బి.నగర్ - 9.45,1.10,7.00,10.30
ASIAN SHAH SHAHENSHAH చింతల్ - 10.45,5.45,9.30
ASIAN హన్మకొండ 9.50,1.00,4.10,7.00,10.30
GEETHA ASIAN నిజామాబాద్ 9.50,1.15,4.00,7.25,10.45
ప్రతీమ మల్టీప్లెక్స్ - కరీంనగర్
ఎస్2 సినిమాస్ ఎ/సి - వరంగల్

శ్రీలక్ష్మి ఎ/సి - కర్మన్‌ఘాట్ 11.45,3.00,6.45,10.00
శ్రీరాములు 70 ఎంఎం ఎ/సి - మూసాపేట్ 11.30AM
సూపర్ ఎ/సి - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00
శ్రీదేవి/శ్రీలత కాంప్లెక్స్ - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
రాజ్యలక్ష్మి 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
శ్రీరామా - బహుదూర్‌పుర 11.15,2.30,5.45,9.00
స్వప్న కాంప్లెక్స్ - కాటేదాన్ 10.45,2.15,5.45,9.15
BRహైటెక్ - మాదాపూర్ 11.00,2.45,6.00,9.45
విమల్ ఎ/సి - బాలానగర్ 10.45,2.15,5.45,9.15

ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్ 10.45,2.00,5.45,9.00
గెలాక్సి 70 ఎ/సి - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00
సాయిరంగ - మియాపూర్ 11.00,2.15,6.00,9.15
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.006.00,9.00
ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.30,6.00,9.30
శ్రీదేవి ఎ/సి - చిలకలగూడ 11.30,2.30,6.30,9.30
శ్రీలక్ష్మి కళామందిర్ - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00,2.00,9.00
INDIRA CINEMAS **రామకృష్ణ** 70 ఎ/సి - అబిడ్స్ 11.00,2.30

శ్రీసాయిపూజ - సూరారం 11.00,2.00,6.00,9.00
MUKTA A2 **రామకృష్ణ** 35 ఎంఎం ఎ/సి - అబిడ్స్ 6.00,9.15
రుక్మిణి ఎ/సి - పటాన్‌చెరు 11.00,2.15,6.00,9.15
సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
శివరంజని - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00
జ్యోతి ఎ/సి - ఐడిఎబొల్లారం 11.00,2.00,6.00,9.00
రంగా ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
శ్రీప్రేమ ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
ముకుంద్ ఎ/సి - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
సుష్మ ఎ/సి - వనస్థలిపురం 11.00,2.00,6.00,9.00
కళ్యాణి ఎ/సి - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00

దేవి 70 ఎ/సి - వరంగల్
నర్తకి 70 ఎ/సి - ఖమ్మం
నటరాజ్ - ఆదిలాబాద్
రాజా ఎ/సి - కరీంనగర్
గంగినేని ఎ/సి - మెదక్
వెంకటాద్రి - మహబూబ్‌నగర్
రామకృష్ణ - బెల్లంపల్లి
తిరుమల - సిసిసి క్రాస్ రోడ్స్

శ్రీనివాస ఎ/సి - జగిత్యాల
రాజేష్ ఎ/సి - గోదావరిఖని
లక్ష్మీ 70 ఎ/సి - సిరిసిల్లా
హరిహర ఎ/సి - జమ్మికుంట
సాయికృష్ణ ఎ/సి - మెట్‌పల్లి
కిన్నెర 70 ఎ/సి - కోరుట్ల
నటరాజ్ - హుజూరాబాద్

మహేశ్వరి - కొత్తగూడెం
శాంతి ఎ/సి - పాల్వంచ
విజయ్‌భాస్కర్ - భద్రాచలం
బాలాజీ ఎ/సి - సత్తుపల్లి
సీతారామ ఎ/సి - ఇల్లందు
రామకృష్ణ ఎ/సి - తొర్రూర్
సత్యభాస్కర్ - మణుగూరు
వాసవి ఎ/సి - మధిర

సితార ఎ/సి - సంగారెడ్డి
శ్రీనివాస ఎ/సి - నర్సాపూర్
మహేశ్వరి - సదాశివపేట్
యాదగిరి ఎ/సి - గజ్వేల్
బృందావన్ ఎ/సి - వనపర్తి
సాయిబాబా - షాద్‌నగర్
సత్యలక్ష్మి ఎ/సి - అచ్చంపేట్
నవరంగ్ ఎ/సి - గద్వాల్

శ్రీరామ - నాగర్‌కర్నూల్
మనోహర్ - నారాయణ్‌పేట్
శ్రీదేవి ఎ/సి - కొత్తకోట
శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల
వెంకటేశ్వర - కొల్లాపూర్
పార్థసారథి - కల్వకుర్తి
భువనేశ్వరి ఎ/సి - ఐజా

రఘునాథ - దేవరకద్ర
రాఘవేంద్ర - మక్తాల్
వెంకటేశ్వర - నారాయణ్‌ఖేడ్
ముకుంద్ ఎ/సి - మేడ్చల్
శ్రీనివాస ఎ/సి - కోదాడ
నవ్య ఎ/సి - సూర్యాపేట
రామకృష్ణ - నకిరేకల్

సాయిబాబా - హుజూర్‌నగర్
శ్రీనివాస - చౌటుప్పల్
దేవి ఎ/సి - నిజామాబాద్
ప్రియా ఎ/సి - కామారెడ్డి
బృందావన్ - ఆర్మూర్
శైలజా ఎ/సి - వికారాబాద్
శాంతమహల్ - తాండూర్
లక్ష్మి ఎ/సి -శంకర్‌పల్లి

మణికంఠ ఎ/సి - చేవెళ్ళ
స్వర్ణ కళామందిర్ - జనగాం
Fully Renovated with 2K Projection with Luxury seats
భవాని ఎ/సి - ఖాజీపేట్
రాంరాజ్ - నర్సంపేట్
ఆనంద్ - భూపాల్‌పల్లి
వెంకటరామ - మహబూబాబాద్
మహాలక్ష్మి - స్టేషన్‌ఘన్‌పూర్
లక్ష్మి 70 ఎ/సి - మర్రిపెడ

కాకతీయ - పరకాల
సందీప్ ఎ/సి - గంగావతి
బాలాజీ ఎ/సి - సత్తుపల్లి
యాదగిరి ఎ/సి - గజ్వేల్
సంగీత 70 ఎ/సి - పెద్దపల్లి
మహేశ్వరి ఎ/సి - ఆర్మూర్
శ్రీనివాస ఎ/సి - భీంగల్

KFC

యాదాద్రికి పోటెత్తిన భక్తులు



దర్శన క్యూలైన్లలో భక్తులు

- కిక్కిరిసిన క్యూలైన్లు, ఆలయ తిరువీధులు
- స్వామి దర్శనానికి మూడు గంటల సమయం
- ఆదాయం రూ. 16.85 లక్షలు
- ఘనంగా స్వాతి జన్మ నక్షత్ర వేడుకలు

యాదాద్రి టౌన్ : యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి పుణ్యక్షేత్రం ఆదివారం యాత్రాజనులు పోటెత్తారు. వారాంతపు సెలవు రోజు కావడంతో వివిధ ప్రాంతాల నుంచి భక్తజనులు అధిక సంఖ్యలో ఇష్టదేవుడి దర్శనాల కోసం క్షేత్ర సందర్శనకు తరలివచ్చారు. దీంతో ఆలయం, ఆలయ తిరువీధులు, దర్శన క్యూలైన్లు భక్తులతో కిక్కిరిసిపోయాయి. స్వామి ధర్మదర్శనాలలో సుమారు 3 గంటల సమయం పట్టిందని భక్తులు తెలిపారు. భక్తులు సత్యనారాయణ స్వామి వ్రతపూజల్లో సుమారు 217 మంది భక్తులు పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. రద్దీ దృష్ట్యా వాహనాలను కొండపైకి అనుమతించలేదు.

ఘనంగా నిత్య పూజలు...

యాదాద్రీశుడికి ఆదివారం నిత్యపూజలు ఘనంగా జరిగాయి. సుప్రభాతంతో స్వామిని మేల్కొలిపిన అర్చకులు బాలాలయంలోని కవచమూర్తులకు ఆరాధనలు చేశారు. మండపంలో ఉత్సవమూర్తులకు అభిషేకాలు, తులసీ అర్చనలు చేపట్టిన పూజారులు హోమం, నిత్య కల్యాణోత్సవ పర్వాలను ఆగమ శాస్త్రరీతిలో నిర్వహించారు. ఆలయంలో అష్టోత్తరం కొనసాగింది. వ్రత మండపంలో సత్యదేవుడి వ్రతాలు, శివాలయంలో పరమేశ్వరుడికి నిత్యారాధనలు స్మార్త సంప్రదాయ పద్ధతిలో జరిగాయి. స్వామికి హైదరాబాద్‌కు చెందిన నర్సింగరావు అనే భక్తుడు ఆదివారం సుమారు రూ.2లక్షల విలువ చేసే 5 వెండి కలశాలను బాలాలయ మండపంలో ఆలయ అనువంశిక ధర్మకర్త బి నరసింహమూర్తి, ఈవో గీతారెడ్డికి అందజేశారు.

స్వామి సేవలో అడిషనల్ కమిషనర్ జ్యోతి

స్వామిని దేవాదాయశాఖ అడిషనల్ కమిషనర్, ట్రిబ్యునల్ మెంబర్ జ్యోతి దర్శించుకున్నారు. ఆమె బాలాలయంలోని కవచమూర్తుల వద్ద సువర్ణ పుష్పార్చన పూజలు నిర్వహించారు. ఆలయ మండపంలో అర్చకులు ఆమెకు ఆశీర్వచనం చేశారు. అనంతరం ఆమె ఆలయ పునర్నిర్మాణ పనులను పరిశీలించారు. ఆమె వెంట పర్యవేక్షకులు సంద్ర మల్లేశం, ఇంజనీర్ ఊడెపు వెంకటరామారావు, సిబ్బంది వేదాంతం శ్రీకాంత్ ఉన్నారు.

నిత్య ఆదాయం రూ.16.85 లక్షలు

స్వామికి ఆదివారం భక్తుల నుంచి రూ.16,85,688 ఆదాయం సమకూరింది. ప్రధానబుకింగ్ ద్వారా రూ.137,844, ప్రత్యేక దర్శనాల ద్వారా 3,73,000, వ్రతపూజల ద్వారా 1,08,500, కల్యాణకట్ట ద్వారా 50,000, గదుల విచారణశాఖ ద్వారా 1,05,010, ప్రసాదాల విక్రయం ద్వారా 5,65,880, శాశ్వతపూజల ద్వారా రూ.8,232 వచ్చినట్టు తెలిపారు.



స్వామి కల్యాణోత్సవం నిర్వహిస్తున్న అర్చకులు

స్వామిని దర్శించుకున్న ముస్లిం మహిళలు

స్వామిని ఆదివారం హైదరాబాద్ చార్మినార్‌కు చెందిన ముస్లిం మహిళలు ఫర్జానా, నాజీర్, కౌసర్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లక్ష్మీనృసింహుడిని తాము ప్రతి ఏటా దర్శించకుంటామని తెలిపారు.

ఘనంగా స్వాతి జన్మ నక్షత్ర వేడుకలు

లక్ష్మీనృసింహుడి జన్మ నక్షత్రం స్వాతిని పురస్కరించుకొని ఆదివారం విశేష పూజలు కొనసాగాయి. వేకువజామునే ప్రధానాలయంలోని స్వయంభువులను ఆచార్యులు ఆస్థాన పరంగా ఆరాధించారు. బాలాయల కవచమూర్తులకు హారతి నివేదనలు చేశారు. బాలాలయ కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన 108 కలశాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రతిష్ఠా అలంకార మూర్తులను, ఉత్సవమూర్తులను 108 కలశాలతో, వేద మంత్రాలతో అభిషేకించి తులసి దళాలతో సహస్రనామార్చనలు జరిపారు. అదేవిధంగా అనుబంధ పాతగుట్ట ఆలయంలో స్వాతి జన్మ నక్షత్రపూజలు వైభవంగా నిర్వహించారు. స్వయంభువులకు అష్టోత్తర శత కలశాలతో అభిషేకపూజలు నిర్వహించి అర్చించారు.

చెట్ల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత : ప్రభుత్వవిప్ గొంగిడి

చెట్లను సంరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉన్నదని స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్ గొంగిడి సునీతామహేందర్ రెడ్డి అన్నారు. యాదాద్రిలో ఆదివారం ఔషధ, పూల మొక్కల పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. చెట్లను కాపాడుకుంటే పర్యావరణాన్ని పరిరక్షించుకున్నట్లేనని అన్నారు. అంతకుముందు ఆమె బాలాలయంలోని కవచమూర్తులను దర్శించకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆమెకు అర్చకులు ఆయయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఆలయ మండపంలో అర్చకులు ఆమెకు స్వామి ఆశీస్సులు అందజేశారు. దేవస్థాన ఈవో గీత ఆమెకు స్వామి అభిషేకం లడ్డూ మహాప్రసాదాలను అందజేశారు. ఆమె వెంట జడ్పీటీసీ కర్రె కమలమ్మ,సర్పంచ్ బూడిద స్వామి, టీఆర్ఎస్ మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు కర్రె వెంకటయ్య, కాటబత్తిని ఆంజనేయులు, నాయకులు ఉన్నారు.



స్వాతి నక్షత్రం సందర్భంగా కలశాలకు పూజలు నిర్వహిస్తున్న అర్చకులు



వెండి కలశాలను అందజేస్తున్న భక్తుడు నర్సింగరావు



ప్రభుత్వవిప్ గొంగిడి సునీతకు స్వామి ప్రసాదాన్ని అందజేస్తున్న ఈవో గీత

విద్యార్థుల ఆత్మరక్షణకు క్రీడలు అవసరం

- కలెక్టర్ గౌరవ్‌ఉప్పల్

నల్లగొండ స్పోర్ట్స్: విద్యార్థులకు చదువు ఎంత ముఖ్యమో, ఆత్మరక్షణ క్రీడ కూడా అంతే అవసరమని కలెక్టర్ గౌరవ్‌ఉప్పల్ అన్నారు. ఆదివారం స్థానిక ఇండోర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన ఓపెన్ యునైటెడ్ జిల్లా తైక్వాండో ఛాంపియన్‌షిప్ పోటీలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. జిల్లా కేంద్రంలో అక్టోబర్ మాసంలో జాతీయస్థాయి తైక్వాండో పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. విద్యార్థులు ఫిట్‌నెస్‌తో ఉండాలంటే క్రీడలు ఎంతో అవసరమన్నారు. అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గోలి అమరేందర్‌రెడ్డి మాట్లాడుతూ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇప్పటి వరకు ముగ్గురు అంతర్జాతీయ, ఆరుగురు జాతీయ క్రీడాకారులను తయారు చేశామన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ గౌరవ్‌ఉప్పల్

తైక్వాండో క్రీడాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. తైక్వాండో అసోసియేషన్ ఫౌండర్ గుర్రం కృష్ణ మాట్లాడుతూ క్రీడాకారులను అంతర్జాతీయ స్థాయికి తీసుకువెళ్లేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. జూనియర్, సబ్ జూనియర్ క్యాడెట్ విభాగాల్లో పోటీలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ పోటీలకు ఉమ్మడి జిల్లాల నుంచి 150 మంది క్రీడాకారులు పాల్గొనగా వారందరికి వివిధ విభాగాల్లో పోటీలు నిర్వహించారు. విజేతలకు నల్లగొండ సీఐ ఆదిరెడ్డి హాజరై షీల్డులను అందజేశారు. కార్యక్రమంలో టోర్నమెంట్ ఆర్గనైజర్ యాక స్వామి, ఇన్‌చార్జి డీఎస్‌డీవో ధనుంజయ్, అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.నర్సిరెడ్డి, ఎస్జీఎఫ్ కార్యదర్శి నాగిరెడ్డి, అంజిరెడ్డి, కిరణ్ రెడ్డి, పరమేష్, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

పరేడ్ గ్రౌండ్స్‌లో

జిల్లాకేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో ఆదివారం తైక్వాండో క్రీడా పోటీ లు జరిగాయి. కలెక్టర్ గౌరవ్ ఉప్పల్ ఈ పోటీలకు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిభ కలిగిన క్రీడాకారులు ఉన్నారని, ప్రోత్సహిస్తే మంచి పతకాలను సాధిస్తారని అన్నారు. పోటీలకు సుమారు 100 మంది క్రీడాకారులు పాల్గొని తమ ప్రతిభను కనబర్చారు. కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి పి.సుధాకర్, ఎండి యూనస్ కమాల్, పరిశీలకులు కోటేశ్వర్‌రావు, విష్ణు, రమేష్, మల్లేశ్వరి, అజ్మత్‌అలీ, రవి పాల్గొన్నారు.



పోటీలను తిలకిస్తున్న కలెక్టర్



పరేడ్‌గ్రౌండ్‌లో పోటీలు ప్రారంభిస్తున్న దృశ్యం



విజయానందంలో భారత క్రీడాకారులు

కరాటేలో వివేక్‌తేజకు బంగారు పతకం

నల్లగొండస్పోర్ట్స్: మార్షల్ ఆర్ట్స్ నిపుణుడు వివేక్ తేజ ఇంటర్నేషనల్ కరాటే ఛాంపియన్‌షిప్‌లో బంగారు, కాంస్య పతకం సాధించాడు. మలేషియాలో ఈనెల 26, 27 తేదీల్లో సీనియర్ మెన్ ఓపెన్ కుమైట్ కటా కేటగిరిల్లో పోటీలు జరిగాయి. మలేషియా ఫైటర్‌తో పోటీపడిన వివేక్ తేజ కటా విభాగంలో బంగారు, కుమైత్ విభాగంలో కాంస్య పతకం సాధించాడు.



వివేక్‌ను అభినందిస్తున్న దృశ్యం